DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH, HYDERABAD
NEWS PAPER RECORDS
FILE COPY

701376

* 6 పేజీలు 7 నయాపైసలు రిజిస్టర్డు నెం. 203 A

'విశాలాంధ్ర' పత్రిక
చందా వివరాలు

	[illegible]	[illegible]
సంవత్సరం ...	28.00	30.00
ఆరు మాసాలు ...	14.00	15.00
మూడు మాసాలు ...	7.00	7.95
ఒక మాసం ...	2.40	2.60

విశాలాంధ్ర

విజయవాడ] 5-4-1963 • శుక్రవారం [సంపుటి 13 సంచిక 10



అందం, ఆనందం ఇనుమడింపచేయు ఆకర్షణీయమైన వస్త్రములకు
మా జెటి
రామమోహనరావు
వస్త్ర వ్యాపారులు...
చెరుకు బజారు. * విజయవాడ.

‘మనం సాధించిన ఆర్థికాభివృద్ధి ధనికులకే లభించుతోంది’

ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ సోషలిస్టుఫోరం సభలో మాట్లాడుతూ ప్రధాని నెహ్రూ ప్రకటన

సోషలిస్టు దృక్పథాన్ని తగ్గించుకొంటే కాంగ్రెసు బలహీనపడుతుందని హెచ్చరిక

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

మన ప్రణాళికలద్వారా సాధించుతున్న ఆర్థికాభివృద్ధి కొంతవరకు ధనవంతులు మరింత ధనవంతులు కావడానికే ఉపయోగపడుతున్నదనీ, పేదవారి స్థితి మాత్రం యథాతథంగానే వుంటున్నదని ప్రధాని నెహ్రూ నేడిక్కడ అన్నారు.

భారతదేశంలో మనం సోషలిజాన్ని గురించి చాల ఎక్కువగా మాట్లాడుతాం, కాని ఆ సోషలిస్టు లక్ష్యం వైపుకు మనం చాలా నెమ్మదిగా నడుతున్నామని కూడా శ్రీ నెహ్రూ అన్నారు.

కాంగ్రెసు సోషలిస్టు ఫోరమ్ సమావేశంలో శ్రీ నెహ్రూ ప్రసంగిస్తూ, సోషలిజంపట్ల మన దృక్పథాన్ని బలహీనపరచుకొంటే, కాంగ్రెసు సంస్థనే బలహీనపరచుకొన్న వారమవుతామని కాంగ్రెస్ వాదులకు హెచ్చరిక చేశారు. ప్రజలతో కాంగ్రెసుకు గల సంబంధాలు కూడా బలహీనపడిపోతాయన్నారు.

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత సాధించిన ఆర్థికాభివృద్ధిని గురించి ఆయన మాట్లాడుతూ వివిధ పంచవర్ష ప్రణాళికలు దేశాన్ని కొంతవరకు ముందుకు తీసుకొని వెళ్ళినమాట నిజమేనన్నారు. అయితే సామాన్య ప్రజలపై ఆ అభివృద్ధి ప్రభావం మనం ఆశించినంతగా లేదని ఆయన స్పష్టం చేశారు.

దేశం తన ముందుంచుకొన్న లక్ష్యాలను గురించి స్పష్టమైన అవగాహన వుంచుకోవలసిన అవసరాన్ని గురించి ఆయన నొక్కి వక్కాణించుతూ, దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను మామూలు ధోరణిలో కాకుండా నిర్దిష్టమైన పద్ధతిలో అర్థంచేసుకోవాలని కాంగ్రెసువాదులను కోరారు.

సోషలిస్టు కార్యాచరణకు కాంగ్రెసు ఫోరమ్‌వారు ఏర్పాటు చేసిన గోష్ఠిని ఆయన ప్రారంభిస్తూ ఈ ప్రసంగం చేశారు.

దేశంలో దారిద్ర్యంతో అలమటిస్తున్నవారు వున్నారనీ, ప్రణాళికాబద్ధమైన ఆర్థిక విధానం సాధించిన సౌభాగ్యాన్ని వారు పొందలేదని శ్రీ నెహ్రూ అన్నారు. బాగా వసతులున్నవారే ఈ సౌభాగ్యాన్ని పొందగలుగుతున్నారన్నారు. తత్ఫలితంగా కొంత వరకూ ధనవంతులే మరింతగా ధనికులవుతున్నారనీ, పేదలపరిస్థితి యథాతథంగా కొనసాగుతున్నదని వివరించారు.

ఈ రకమైన తారతమ్యం కొంత వరకు తప్పనిసరి అని శ్రీ నెహ్రూ అన్నారు. ఎందువల్లనంటే సమాజంలో బలమైనస్థానంలో వున్నవారు ఈ ఆర్థికాభివృద్ధిని వినియోగించుకో గలుగుతున్నారని చెప్పారు.

“శారీరకంగా బలంగావున్నవారు సహజంగా బలహీనులకంటే ఎక్కువ పని చేయగలుగుతారు. బలహీనులతో వారిని సమానం చేసేందుకని మనం బలవంతుల బలాన్ని తగ్గించడం అర్థంలేని విషయం కాగలదు”

సమాజంలో సమానత్వాన్ని సాధించడం అవసరమే; అయితే అందుకోసం అందరినీ దరిద్రులను చేయడం తగదు కదా అని అన్నారు.

దేశంలో రెండు శక్తివంతమైన ధోరణులు

భారత ప్రజల్లో రెండు శక్తివంతమైన ధోరణులు స్పష్టంగా చూడవచ్చునని శ్రీ నెహ్రూ అన్నారు. ఒకటి: జాతీయత, రెండు: సోషలిస్టు సమాజ స్థాపనకోసం ఆరాటం.

చైనా దాడి సమయంలో ప్రజల్లో జాతీయత శక్తివంతంగా వెల్లివిరిసింది. విపరీతమైన కోపోద్రేకాలు దేశమంతటా ప్రజల్లో కలిగాయి. అదొక అద్భుతమైన దృశ్యం.

సోషలిస్టు సమాజం ఏర్పడాలనేది కూడా జనసామాన్యంలో బలంగా వుంది. వారికి సోషలిజం అంటే అర్థం తెలియకపోవచ్చు. దానికిసంబంధించిన క్లిష్ట సమస్యలనేవి తెలియకపోవచ్చు. కాని అందరికీ సమానమైన అవకాశాలు లభించే సమాజంకోసం వారు ఎదురు చూస్తున్నారు. కాంగ్రెస్ సంస్థ కూడా అస్పష్టంగానైనా అదే ధోరణిలోకి ప్రజలను నెట్టింది. స్వాతంత్ర్యంవచ్చిన తరువాత ఇంక సాధించవలసినలక్ష్యం సోషలిజమేనని అందరనుకొన్నారు.

శ్రీ నెహ్రూ తన ప్రసంగంలో యింకా యిలా అన్నారు:

దేశంలోని మెజారిటీ ప్రజలు సోషలిజం కోసమే నిలబడుతున్నందున ఆ సోషలిస్టు లక్ష్యాన్ని ఖండించే కొద్దిమంది చేయగలిగేది ఏమీలేదు. అయితే, మరొక విషయం వుంది. అదేమంటే; కాంగ్రెసు సోషలిజాన్ని గురించి హెచ్చుగా మాట్లాడుతుండే గాని, దాన్ని సాధించడంకోసం తగు చర్యలను తీసుకోవడం లేదు. ఈ విషయమే ముఖ్యమైనది.

కాంగ్రెసులో వివిధరకాల అభిప్రాయాలుగలవారున్నారు. మన ఆలోచనా విధానంలోనూ, కార్యాచరణలోనూ చాలా లోపాలువున్న విషయాన్ని మనం అంగీకరించాలి. కాంగ్రెస్ సోషలిస్టులక్ష్యాలనుపూర్తిగా మనసు కెక్కించుకోవాలి.

డిటెన్యూలందరినీ విడుదల చేయాలి”

రాష్ట్ర ముఖ్యమంత్రికి శ్రీ కె. యల్. నరసింహారావు విజ్ఞప్తి

హైదరాబాద్, ఏప్రిల్ 4

మనరాష్ట్రంలో యీనాటికింకా నిర్బంధంలో వున్న కమ్యూనిస్టు డిటెన్యూలందర్నీ తక్షణం విడుదల చేయవలసిందిగా కోరుతూ, రాష్ట్ర శాసనసభలో కమ్యూనిస్టు ప్రతిపక్ష ఉపనాయకులు శ్రీ కె. ఎల్. నరసింహారావు నేడొక పత్రికా ప్రకటన చేశారు. ఆ ప్రకటనలో ఆయన యింకా యిలా వివరించారు:

“భారత రక్షణ చట్టం నిబంధనల క్రింద అరెస్టుచేసిన డిటెన్యూలందరినీ విడుదలచేసే విషయంలో రాష్ట్రాలకు సంపూర్ణమైన స్వేచ్ఛ వున్నట్లు యిటీవల లోక్‌సభలో కేంద్ర హోంమంత్రి చేసిన ప్రకటననుబట్టి స్పష్టపడుతున్నది. కేరళ ప్రభుత్వం తమ రాష్ట్రంలోని కమ్యూనిస్టు డిటెన్యూలందరినీ విడుదల చేయడంతో యీ విషయం విస్పష్టంగా రుజువయింది. మైసూరు రాష్ట్రంలోని కమ్యూనిస్టు నిర్బంధితులందరినీ విడుదల చేయాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నిశ్చయించినట్లు వార్తలందుతున్నవి. పశ్చిమ బెంగాల్, అస్సాం ముఖ్యమంత్రులు కమ్యూనిస్టు డిటెన్యూల విడుదలకు సుముఖంగా లేరని కేంద్ర హోంమంత్రి ప్రకటించడాన్ని బట్టి, ఈవిషయంలో విచక్షణాధికారం రాష్ట్ర ముఖ్యమంత్రులకే వదలబడిందని బోధపడుతున్నది.

“ఈ పరిస్థితులన్నింటి దృష్ట్యా ఆంధ్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని కమ్యూనిస్టు డిటెన్యూలందరినీ వెంటనే విడుదలచేసి, రాష్ట్రంలో తిరిగి సాధారణ స్థితిని యేర్పాటు చేయడానికి పూనుకోవాలని కోరుతున్నాను.

“అంతేగాకుండా మన రాష్ట్రంలో వుపయెన్నికలు జరుగుతున్న దృష్ట్యా, ఒక నియోజక వర్గంలో కమ్యూనిస్టు అభ్యర్థి పోటీ చేస్తున్నందువల్ల గూడా యీ చర్య చాలా ముఖ్యమని చెప్పదలచాను. రాష్ట్రంలో అధికారం చెలాయిస్తున్న పాలక పార్టీ విధానాలపట్ల మధ్యంతర దశలో యిలాంటి వుపఎన్నికలలో ప్రజలుతమ అభిప్రాయాలను వ్యక్తీకరించే అవకాశంవుంటుంది గాబట్టికూడా ప్రతిపక్షాలు స్వేచ్ఛగా యీ యెన్నికలలో పాల్గొనే అవకాశం కల్పించాల్సి వుంటుంది.

“అందుకని పాలకపార్టీ విధానా

(మిగతా 6వ పేజీలో)

కలకత్తా కంపెనీతో ఏమీ సంబంధం లేదట

శ్రీ కృష్ణమాచారి ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

కలకత్తాకు చెందిన సిరాజుద్దీన్ కంపెనీతో తన కేమీ సంబంధంలేదని ఆర్థిక - ఉత్పత్తిశాఖల సమన్వయ మంత్రి టి. టి. కృష్ణమాచారి నేడు లోక్‌సభలో చెప్పారు. ఆ కంపెనీలో భాగస్థుడైన సిరాజుద్దీన్‌తో తన కేమీ సంబంధంలేదని ఆయన చెప్పారు. (ఈ కంపెనీ కొంతమంది మంత్రులకు కొంత, డబ్బు ఇచ్చినట్లు ఆరోపణలు వచ్చాయి.)

“ఒరిస్సాలో గని యజమానిగా వున్న కలకత్తా నివాసితో కొన్ని లావాదేవీల విషయం ప్రస్తావనలో నా పేరు కూడా విన్పించినందున” తానీ ప్రకటన చేసినట్లు శ్రీ కృష్ణమాచారి చెప్పారు.



లావోస్ విదేశాంగమంత్రి హత్యకు అమెరికా సామ్రాజ్యవాదులు కారణమని, లావోస్ అభ్యుదయపార్టీ ప్రకటించింది—వార్త.

మధ్యప్రదేశ్ శాసన సభలో హక్కుల తీర్మానం

భోపాల్, ఏప్రిల్ 3

ఒక ప్రత్యేక కమిటీ విచారణ సందర్భంలో స్పీకరుపై తీవ్రారోపణలు చేసిన హిందూమహాసభ సభ్యుడు శ్రీ రామ స్వరూపవర్మ ప్రవర్తనను విచారించడానికి ఈ విషయాన్ని సభా హక్కుల కమిటీకి పంపాలని నేడు మధ్యప్రదేశ్ శాసనసభ నిర్ణయించింది.

బిర్లా కంపెనీల కుంభకోణం

ప్రభుత్వం తొక్కివేసిన నివేదిక వివరాలు
శ్రీ హోమీదాజీచే లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

రెండు బిర్లా కంపెనీల పని తీరుపై ప్రభుత్వం నియమించిన ఆడిటర్లు సమర్పించిన నివేదికనుండి కొన్ని భాగాలను శ్రీ హోమీదాజీ (ఇం) లోక్‌సభలో నేడు చదవగానే సభ్యులు విస్మయం చెందారు.

కీర్తిశేషులైన శ్రీ ఫిరోజ్ గాంధీ లోక్‌సభలో వెల్లడి చేసిన విషయాల మూలంగా, ప్రభుత్వం బిర్లా కంపెనీల పని తీరును పరిశీలించడానికి ఆడిటర్లను నియమించింది. వారు తమ నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.

‘ప్రభుత్వం ఈ నివేదికను తొక్కివేసిందని శ్రీ దాజీ అన్నారు. దానిపై న్యాయశాఖామంత్రి కలుగచేసుకొని, ఈ నివేదికను గురించి సొలిసిటర్ జనరల్‌ను సంప్రతించామనీ, ఈ ఆడిటర్ల నివేదికలో చేసిన ఆరోపణలు నిరాధారమైనవని ఆయన చెప్పారనీ చెప్పారు.

ఆ కంపెనీల పేర్లివి: న్యూ ఏషియాటిక్, రూబీ ఇన్సూరెన్సు కంపెనీలు. వాటిపై ఆడిటర్లు సమర్పించిన నివేదికలోని కొన్ని భాగాలను శ్రీ హోమీదాజీ సభలో చదివి వినిపించారు.

శ్రీ దాజీ ఆ భాగాలనుసభముందుంచి ఈ భాగాన్ని చదివివిన్పించారు: న్యూ ఏషియాటిక్ కంపెనీకి సంవత్సర, సంవత్సరమూ లాభాలు వస్తున్నట్లుగానూ, ప్రజలకూ, షేరుహోల్డర్లకూ కంపెనీని గురించి సదభిప్రాయంఏర్పడేట్లు గానూ, దొంగ లెక్కలను తయారుచేయడంలో ఆ కంపెనీ హెడ్డాఫీసులు, బ్రాంచి ఆఫీసుల ఉన్నతోద్యోగులూ, [illegible] క్రమబద్ధంగా కుట్ర చేసినట్లు లెక్కలను బట్టి కన్పిస్తుంది.

‘ఎగ్జిబిట్ 9’ బట్టి, 1958 సంవత్సరం నష్టాలను తొక్కిపెట్టినట్లుగా యం. యల్. యస్. బిర్లాకు తెలిసి

(మిగతా 5వ పేజీలో)

శాసనసభ్యునిపై పోలీసు అఘాయిత్యం

ఉత్తరప్రదేశ్ శాసనసభలో వాయిదా తీర్మానానికి స్పీకర్ నిరాకరణ; శాసనసభనుండి ప్రతిపక్షాల వాకౌట్

లక్నో, ఏప్రిల్ 3

జనసంఘానికి చెందిన ఒక శాసనసభ్యుని పోలీసులు కొట్టి, అరెస్టుచేసి, సంకెళ్లు వేసిన సంఘటనపై ఉత్తర ప్రదేశ్ శాసనసభలో నేడు ప్రతిపక్ష సభ్యులు ఒక వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదించ కోరారు కాని ఈ తీర్మాన ప్రతిపాదనను డిప్యూటీ స్పీకరు త్రోసివేసిన ఫలితంగా ప్రతిపక్ష సభ్యులందరూ వాకౌట్ చేశారు. కమ్యూనిస్టు సభ్యులుకూడా అందులో పాల్గొన్నారు.

జనసంఘు సభ్యుడు శ్రీ బలదేవసింగ్‌ను గోండాజిల్లా తులసిపూర్ రైల్వేస్టేషనులో అరెస్టు చేశారనీ, సంకెళ్ళు వేశారనీ, కొట్టారనీ, అక్రమ నిర్బంధంలో ఉంచారనీ ఈవాయిదా తీర్మానంలో తెలియజేశారు.

శ్రీ బలదేవ్‌సింగును ఈవిధంగా అవమానించడం సభాహక్కులకు భంగం కలుగజేయడమేనని అందుచేత ఈ సమస్యను సభాహక్కుల కమిటీకి నివేదించాలని కూడా ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించారు.

డిప్యూటీ స్పీకరు మాట్లాడుతూ సభా హక్కుల తీర్మానానికి నోటీసు ఏప్రిల్ 1వ తేదీన అందగా బలదేవ్‌సింగ్ అరెస్టుగురించి జిల్లా మేజస్ట్రేటు తంతి నిన్ననే అందిందని తెలియజేశారు. ఈ సభాహక్కులతీర్మానాన్ని, సభా హక్కుల కమిటీకి పంపామనీ, అట్టి పరిస్థితిలో ఈ సంఘటనపై ఈ సభలో ఇక ఎట్టి చర్చ జరపరాదనీ అందుచేత వాయిదా తీర్మాన ప్రతిపాదనను తాను త్రోసివేస్తున్నానని ప్రకటించారు.

జిల్లా మేజిస్ట్రేట్ పంపిన సమాచారం ప్రకారం శ్రీ బలదేవ్‌సింగ్ టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేస్తున్నాడని, రైల్వే పోలీసులను కొట్టాడనీ అందుచేత ఆయనను పోలీసులు అరెస్టుచేసి, బేడీలు వేసి, ఆ తరువాత జామీనుపై అదే స్టేషన్‌లో విడుదల చేశారనీ స్పీకరు అన్నారు.

శ్రీ బలదేవ్‌సింగ్ పోలీసులపై ఫిర్యాదు చేస్తూ తులసిపూర్ రైల్వే స్టేషన్ సమీపంలో వున్న [illegible] వద్ద తన కలపను రైల్వే పోలీసులు ఎత్తుకొనిపోయారనీ, తనపైఅత్యాచారం జరిపారనీ తెలిపినట్లు మేజస్ట్రేట్ నివేదికలో వుంది.

ఈ సందర్భంలో ఒక సబ్‌ఇన్స్పెక్టరును, ముగ్గురుపోలీసులను సస్పెండుచేసినట్లు డిప్యూటీస్పీకరు తెలియజేశారు.

జనసంఘుసభ్యుడు శ్రీ మాధవ ప్రసాద్ త్రిపాఠీ మాట్లాడుతూ శ్రీ బలదేవ్‌సింగ్ అరెస్టు గురించి తాను పంపిన టెలిగ్రాముకు పోలీసులు [illegible] ఇది చాలా దారుణమనీ అన్నారు. ఇది ఈ సభకు ఘోర అవమానకరమని అన్నారు.

శ్రీ బలదేవసింగ్ తనపై పోలీసులు జరిపిన అత్యాచారం గురించి చెబుతూ తనకు చెందిన కలప రైల్వే ఆవరణలో ఉందనీ ఇద్దరు రైల్వే పోలీసులుకలిసి అందులోంచి కొంత కలప తీసుకొని పోతుండగా తాను అభ్యంతరం చెప్పాననీ కాని ఆవిధంగా తీసుకొనిపోవడానికి తమకు స్వేచ్ఛవున్నట్లు చెప్పారనీ, రైల్వే ప్లాట్‌ఫారంమీద వున్న సబ్‌ఇన్స్పెక్టరుకు చెప్పినప్పటికీ వినిపించుకోలేదనీ అన్నారు. పైపెచ్చు తనను అరెస్టుచేసి 12 మంది పోలీసులచేత, కొట్టించారని అన్నారు. తనకు ప్రథమ చికిత్స కూడా యివ్వలేదని తరువాత బలరామ్‌పూర్‌లో తన్ను డాక్టర్ పరీక్ష చేయగా 8 దెబ్బలు కనపడినాయని అన్నారు.

‘కృష్ణనీటిని సముద్రం పాలు చేయవద్దు’

మైసూరుఅవసరాలకుపోనుమిగిలినవిద్యుచ్ఛక్తిని మహారాష్ట్రకిస్తామని శ్రీ నిజలింగప్ప ప్రకటన

బెంగుళూరు, ఏప్రిల్ 3

తన అవసరాలకు సరిపడినదానికంటె ఎక్కువ విద్యుచ్ఛక్తిని మైసూరు ఉత్పత్తి చేసినట్లయితే దానిని మహారాష్ట్రకు ఇస్తామనీ కనుక కృష్ణనీటిని విద్యుచ్ఛక్తి ఉత్పత్తికిగాను అరేబియా సముద్రంపాలు చెయ్యడానికి పట్టుపట్టవద్దని మైసూరు ముఖ్యమంత్రి నిజలింగప్ప, మహారాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కేంద్ర ఇరిగేషన్ మంత్రి లోక్‌సభలో కృష్ణా - గోదావరి నదీజలాల వివాదాలను గురించి ఇచ్చిన ఉపన్యాసంపై మైసూరు శాసనమండలిలో జరిగిన చర్చను ప్రారంభిస్తూ నిజలింగప్ప పైవిధంగా విజ్ఞప్తి చేశారు.

గత మూడురోజులనుండి జరిగిన చర్చను ఇరిగేషన్ మంత్రి ముగిస్తూ కేంద్రం నుండి కొన్ని వివరాలు అందిన తర్వాతనే రాష్ట్రప్రభుత్వం ఒక నిర్ణయానికి వస్తుందన్నారు. కేంద్ర నిర్ణయంవల్ల మనం ఆశాభంగం పొందామనటంలో తప్పులేదని కూడా అన్నారు.

కేంద్రమంత్రి తన ప్రసంగంలో భీమ, ఎగువ కృష్ణా ప్రాజెక్టులనుగురించే ప్రస్తావించారు కాని, మిగతా వాటిని గురించి చెప్పలేదు. బిజాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు, ఎగువ తుంగభద్ర ప్రాజెక్టులవంటి అనేక మధ్యరకం, చిన్నతరహా ప్రాజెక్టులకు మనం అనుమతికోరాం. వీటన్నిటికి 500 టి. యం. సి. ల నీరు అవసరం అన్నారు.

కడపజిల్లా తంగేడుపల్లి గ్రామంలో పోలీసుకాల్పులు

ఒకరి మరణం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, ఏప్రిల్ 3

కడపజిల్లా, ప్రొద్దుటూరు తాలూకా తంగేడుపల్లిగ్రామంలో నిన్న సాయంత్రం పోలీసులు ఆత్మరక్షణకై జనంపై కాల్పులు సాగించగా, ఒకరు మరణించినట్లు నేడిక్కడకు వార్త అందింది.

నిన్న మధ్యాహ్నం గం 1½ లకు గ్రామంలో రెండు పార్టీలవారు కొట్లాటకు సిద్ధపడి, ఇళ్ళపై ఎక్కి రాళ్ళు విసరుకోవడం ప్రారంభించారు. అంతలో ఒక పక్షంవారివద్ద నాటుతుపాకులున్నాయి. వారిని చెదరగొట్టడానికి పోలీసులు తుపాకులతో పేల్చారు. కాని ఆ జనంలో సాయుధులై వున్న ఒక ముఠావారు పోలీసులపైకి తుపాకి పేల్చారు. కాని అవి పేలలేదు. సాయుధ రిజర్వు పోలీసు హెడ్‌కానిస్టేబులు, పోలీసులకు కాల్పులను సాగించమని ఉత్తర్వుచేశారు. అప్పుడు ఒక పక్షానికి చెందినవారు ఇళ్ళమీదనుండి దిగి పారిపోయారు.

ఆ తరువాత పోలీసులు ఇళ్ళపైకి ఎక్కి వెదకగా, కొన్ని నాటు తుపాకులూ, వీటితోబాటునాటుతూటాలూ దొరికాయి.

ఈ వార్త అందగానే సబ్‌డివిజనల్ మేజిస్ట్రేటు, న్యాయవిచారణ జేయడానికి అప్రదేశానికి వెంటనే వెళ్ళారు.

బీజపూర్‌లో హరిజనులపై అఘాయిత్యం, 4గురిమరణం

పోలీసుల కాల్పులవల్ల మరొకరి మరణం

షోలాపూర్, ఏప్రిల్ 4

మైసూరు రాష్ట్రంలోని బీజాపూర్‌కు 20 మైళ్ళ దూరంలోవున్న [illegible] గ్రామాన్ని నిన్నటినుండి పోలీసులు కాపలా కాస్తున్నారు. ఏడు వందల మంది గ్రామస్థులు హరిజనుల ఇండ్లపై దాడిచేసి, ఇండ్లకు నిప్పంటించడంవలన నలుగురు మరణించారని నేడిక్కడకు అందుతున్న వార్తలనుబట్టి తెలుస్తున్నది. తగులబడుతున్న ఇండ్లలో చిక్కుకొని మరణించిన వారిలో ఒక స్త్రీ కూడా వున్నది. ముగ్గురు వ్యక్తులు హత్య చేయబడ్డారని, కూడా తెలుస్తున్నది.

గ్రామానికి హుటాహుటిగా వెళ్ళిన పోలీసులు జనాన్ని చెల్లాచెదురుచేసే నిమిత్తం కాల్పులు సాగించారు. కాల్పులలో ఒక గ్రామస్థుడు మరణించాడు. ఇద్దరు ప్రమాదకరంగా గాయపడ్డారు. గాయపడ్డవారిని ఆస్పత్రిలో చేర్చారు.

బీజాపూర్ డిప్యూటీ కమిషనర్, జిల్లా పోలీసు సూపరింటెండెంటు, గ్రామానికి వెళ్ళారు. పరిస్థితులు అదుపులోనికివచ్చాయని తెలుస్తున్నది.

మైసూరు పోలీసు ఇనస్పెక్టర్ జనరల్ నేటి ఉదయం బీజాపూర్‌కు బయలుదేరారు.

గ్రామస్థులకు, హరిజనులకు మధ్య దీర్ఘకాలంగా తగాదాలు వున్నట్లుగా తెలుస్తున్నది.

కలకత్తా సంస్థతో మంత్రుల లాలూచీ

శ్రీ నెహ్రూ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

కలకత్తాలో ఒక పారిశ్రామిక సంస్థ కొందరు మంత్రులకు లాలూచీగా డబ్బు ఇచ్చిందన్న ఆరోపణలపై విచారణ జరపమని తాను అటార్నీ జనరల్‌ను కోరలేదని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు లోక్‌సభలో చెప్పారు.

పోలీసులు స్వాధీనం చేసుకొన్న ఆ సంస్థకు సంబంధించిన కొన్ని కాగితాలను పరిశీలించి, ఈ వ్యవహార పరిష్కారానికి తదుపరి తగిన సలహా లివ్వమని మాత్రమే తాను అటార్నీ జనరల్‌ను కోరినట్లు శ్రీ నెహ్రూ చెప్పారు.

కలకత్తా సంస్థతో ఆర్థిక, రక్షణ సమన్వయ శాఖలమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారికిగల సంబంధమేమిటో చెప్పవలసిందిగా స్పీకర్ కోరినమీదట, ప్రధాని ఈ విషయం తెలియజేశారు.

కలకత్తాలో సిక్కిం రాజదంపతులు

కలకత్తా, ఏప్రిల్ 4

సిక్కిం మహారాజకుమార్, అమెరికా దేశస్థురాలైన ఆయన భార్య నేటి ఉదయం న్యూయార్క్ నుండి కలకత్తావచ్చారు. వారు ఇక్కడినుండి సిక్కిం రాజధాని గాంగ్‌టాక్ వెళతారు.

లావోస్‌లో తిరిగి పోరాటం?

వియంటియాన్, ఏప్రిల్ 4

సెంట్రల్‌లావోస్‌లోని దిజార్సు మైదానంలో పథేట్‌లావో దళాలకు, తటస్థ బలగాలకు చెందిన కొంతమందికి మధ్య పోరాటం ప్రారంభమయిందని ఇక్కడి దౌత్యవర్గాల ద్వారా తెలుస్తున్నది.

పోరాటం గత రాత్రి ప్రారంభమై నేటి ఉదయం వరకూ సాగుతున్నదని ఆ వర్గాలు చెబుతున్నాయి.

విశాలాంధ్ర

ప్రభుత్వాధికారుల్లో అవినీతి

పరిపాలనా బాధ్యతలను న్యాయబద్ధంగా నిర్వర్తించడం, చట్టవ్యతిరేకచర్యలను అరికట్టడం ప్రభుత్వోద్యోగుల కర్తవ్యం. కాని ఆచరణలో తద్విరుద్ధంగా జరుగుతోంది. 'కంచెయే చేను మేసిందన్న' చందంగా తమ అధికార హోదాను దుర్వినియోగం చేస్తూ ప్రభుత్వోద్యోగులు అనేకమంది అవినీతికరంగా ప్రవర్తించుతున్నారు.

ఈ విషయాలు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ప్రత్యేక పోలీసుశాఖ నివేదికలను ఒకసారి పరిశీలించితే తేటతెల్లమవుతాయి. 1962 సంవత్సరాంతానికి స్పెషల్ పోలీసుశాఖ అంచనాలను బట్టి 4,167 కేసులు విచారణలో వున్నాయి. వీరిలో 657 మంది గెజిటెడ్ ఉద్యోగులైతే 3,251 మంది నాన్‌గెజిటెడ్ ఉద్యోగులు, 226 మంది సాధారణోద్యోగులు

లంచగొండితనం క్రింది తరగతి వుద్యోగుల్లోనేగాక సెక్రటేరియట్ స్థాయివరకు వున్న ఉన్నతోద్యోగుల్లో కూడ వుందని ప్రభుత్వ నివేదికలే నిరూపించుతున్నాయి. వివిధ మంత్రివర్గ శాఖలకు చెందిన ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, కేంద్ర వాణిజ్య సప్లయిల శాఖల ఉద్యోగులు, ఇన్‌కంటాక్సు ఆఫీసర్లు, కస్టమ్స్‌శాఖ ఆఫీసర్లు, కార్పొరేషన్ల వుద్యోగులు వగైరా ఉన్నత బాధ్యతలు నిర్వర్తించుతున్న వారిపై ఆరోపణలు చేయబడి, కేసులు నడుస్తున్నాయి.

1962 వ సంవత్సరంలో 169 మంది ఉద్యోగులు వివిధ నేరాలకు శిక్షింపబడ్డారు. లంచాలు పుచ్చుకోవడం, కుట్రలు పన్ని అనామక సంస్థలపేర దిగుమతి లైసెన్సులు పొందడం, దొంగ ప్యాస్‌పోర్టు పత్రాలను సృష్టించడం, ఫోర్జరీ చేయడం వగైరా చట్ట వ్యతిరేక చర్యలు రుజువు కావడమే ఈ శిక్షలకు కారణం. 187 కంపెనీలు 237 దొంగ లైసెన్సులు సంపాదించి 43 లక్షలకు పైగా లాభం కాజేశాయని పోలీసు శాఖ నివేదికలే తెలుపుతున్నాయి.

పోలీసులు పట్టుకొన్న కేసులను మాత్రమే ప్రభుత్వనివేదికలుసహజంగా తెలుపుతాయి. అసలు బయటపడకుండా ప్రభుత్వ కళ్ళల్లో దుమ్ముకొట్టి, అవినీతికరమైన చర్యలను సాగించేవారు మరెందరో వుంటారనడంలో ఎలాంటి సందేహంలేదు.

ఇంతేకాదు. ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై మంత్రి పదవులను నిర్వర్తించుతున్న వారిపైన కూడా అనేక ఆరోపణలు వస్తున్నాయి. వాటిని దృష్టిలోవుంచుకొనే పాలకవర్గపార్టీగావున్న కాంగ్రెస్ అధ్యక్షులు, మంత్రులు తమ ఆస్తిపాస్తుల వివరాలను కార్యవర్గానికి నివేదించాలని, లోగడ ప్రకటించారు. కాని తమనిర్ణయంఅమలు జరిగిందో లేదో పాలకవర్గపార్టీ ఇంతవరకు ప్రజలకు ఎన్నడూ నివేదించలేదు ఈ పార్లమెంటు సమావేశంలో కూడా హోంశాఖ పద్దుపై చర్చ సందర్భంలోప్రతిపక్షాలనుంచి మంత్రులపై ఆరోపణలు వచ్చాయి అలాంటి కేసులను న్యాయశాఖ పరిశీలనకు పంపుతామని ప్రభుత్వం తరఫున ప్రధాన మంత్రి హమీఇచ్చారు.

ఈ సందర్భంలోఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి గుర్తు చేయవలసిన సంగతొకటి వుంది. ఉదాహరణకు మార్చి 19 వ తేదీన రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్త మూడేళ్లుగా ప్రభుత్వం ఎలాంటి చర్య తీసుకోని ముఖ్యకేసును పార్లమెంటు దృష్టికి తెచ్చారు;

టాటా కంపెనీలో (టెల్కో) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికున్న 10 వేల షేర్లు నైజాం నవాబుకు బజారు ధరకంటే తక్కువకు అమ్మబడ్డాయి. సుప్రీంకోర్టు ఉత్తరువు ప్రకారం ఈ లెక్కలను తనిఖీచేసిన ఆడిటర్లు ఈ లాలూచీ బేరంవల్ల నైజాం నవాబుకు 1 లక్ష 60 వేల రూపాయలు లాభించాయని 22 10 60 తేదీన నివేదించిన రిపోర్టులో స్పష్టపరచారు. కేంద్రప్రభుత్వం 1961 అక్టోబరు 20 తేదీన యీ లాలూచీ బేరానికి బాధ్యులైన వారిపై కేసు పెట్టవలసిందిగా రాష్ట్రప్రభుత్వాన్ని కోరింది. కాని ఇంతకాలం గడిచిపోయినా కేసు పెట్టలేదు; అంటే నేరస్తులను రక్షించేందుకు అధికారంలో వున్నవారు పూనుకున్నారని, కేసును కోర్టులో విచారణకు పంపకుండా తొక్కిపెట్టారని యెంచవలసి వస్తుంది. ఎంత దారుణం?

ఇలా ఉపేక్ష వహించితే అవినీతి నానాటికి పెరగడంలోఆశ్చర్యమేముంది ?

ప్రభుత్వ కార్యాలయాల్లో పని వుందంటే ముడుపు చెల్లించక తప్పదనేభావం ప్రజల్లో వ్యాపించి వుంది. అలాగే ప్రభుత్వం నెలవారిగా తమకిచ్చే జీతంగాక అదనంగా యింత ముడుతుందని చెప్పుకోవడం ఉద్యోగులకు పరిపాటయింది లంచమివ్వడం, పుచ్చుకోవడంనేరమని, అవినీతిని సిగ్గుపడే ధోరణితగ్గి, మామూలనే అభిప్రాయం పెరుగుతోంది. ఇలాంటి చులకనభావం వ్యాపించడం దేశాభ్యుదయానికి, ప్రజాశ్రేయస్సుకు అత్యంత ప్రమాదకరమైనది. అందుచేత ప్రభుత్వోద్యోగుల్లోని లంచగొండి తనాన్ని అవినీతిని కూకటి వేళ్ళతో పెకలించివేయాలిసిఅవసరముంది.

ఈ బాధ్యత కేంద్రంలోనూ రాష్ట్రాలలోనూ ప్రభుత్వాధికారాన్ని వహించుతున్న కాంగ్రెస్ పార్టీపై ప్రధానంగా వుంది దేశాభివృద్ధిని గురించి, ప్రణాళికలను గురించి ఎన్ని మంచి కబుర్లు చెప్పినా, ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతి ప్రబలినకొలదీ ప్రభుత్వ వాగ్దానాల యెడల ప్రజాసామాన్యానికి విశ్వాసం సన్నగిల్లుతుంది ఈ సత్యాన్ని గమనించి, లంచగొండితన నిర్మూలనానికి కేవలం పోలీసుశాఖపై ఆధారపడటం గాక రాజకీయ బాధ్యతగా ప్రజాస్వామ్య వాదులంతా తీసుకోవలసివుంది.

స్పీకరుపై ఆరోపణలు చేసినందుకు హక్కుల తీర్మానం

బెంగాల్ శాసన సభలో

కలకత్తా, ఏప్రిల్ 3

స్పీకరుకు దురుద్దేశాల్ని ఆపాదిస్తూ నిన్న యిద్దరు ఫార్వర్డ్ బ్లాక్ సభ్యులు మాట్లాడారనీ, వారిని సభనుండి సస్పెండు చేయాలని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ అశోక్‌దత్త ప్రతిపాదించిన సభాహక్కుల తీర్మానంపై స్పీకరు శ్రీ కె. సి. బోసు తన నిర్ణయాన్ని నిలుపుదల చేశారు. చర్చ ముగిసిపోయిన పశ్చిమ బెంగాల్ ఆర్థిక (అమ్మకం పన్ను) బిల్లుపై తిరిగి ఏదోవిధంగా చర్చ లేవదీద్దామని ఈఇద్దరు ఫార్వర్డుబ్లాక్ సభ్యులు ప్రయత్నించినందుకూ అన్నమాటలను ఉపసంహరించుకొని స్పీకరుకుక్షమాపణ చెప్పుకోవాలని ఈ కాంగ్రెస్ సభ్యుడు ప్రతిపాదించారు.

శాసనసభనుండి సోషలిస్టు సభ్యుని గెంటివేత

పాట్నాలో

పాట్నా, ఏప్రిల్ 3

ఒక వాయిదాతీర్మానాన్ని చదువవద్దని స్పీకరు యిచ్చినఆదేశాన్ని తిరస్కరించి సోషలిస్టు గ్రూపు నాయకుడు శ్రీ రామసేవక్ సింగ్ ఆ వాయిదా తీర్మానాన్ని సభలో చదువుతుండగా సభలోని రక్షకభటులు ఆయనను గంటి కావడిపట్టి బైటికి తీసుకొనిపోయారు.

ఈ వాయిదా తీర్మానాన్ని స్పీకరు తానైనా సభలో చదివి వినిపించాలి, లేదా తననైనా చదవనివ్వాలి అని సోషలిస్టు నాయకుడు కోరాగా గాని స్పీకరు నిరాకరించారు అంతట సభ్యుడు తీర్మానాన్ని చదువ మొదలుపెట్టేసరికి స్పీకరు సభలోని రక్షకభటాధికారిని పిలిచి బైటికి గెంటి వేయవలసిందని చెప్పారు.

రాష్ట్రప్రభుత్వాశ్రద్ధవలనలఘు పరిశ్రమలు మూలపడేదుస్థితి

విజయవాడ ఫౌండ్రీ, ఇంజనీరింగ్ కర్మాగారాల సంఘం ప్రకటన: ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి

విజయవాడ, ఏప్రిల్ 4

ముడిసరుకులు, ఇనుము-కోక్‌వంటి అత్యవసర పదార్థాలు రుణ సౌకర్యాలు సరిగ్గా లభింపనందున, విద్యుచ్ఛక్తికి రాష్ట్ర ప్రభుత్వం హెచ్చు రేటు వసూలు చేస్తున్నందున ఆంధ్రలోని లఘు పరిశ్రమలు దాదాపు మూలబడే దుస్థితి యేర్పడ్డదని తెలియజేస్తూ విజయవాడ ఫౌండ్రీ, ఇంజనీరింగు కర్మాగారాల సంఘం వారు నేడొక ప్రకటన చేశారు. ఈ దుస్థితిని తొలగించటానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకోవాలని కూడా వారు కోరారు.

వారు తమ ప్రకటనలో యిలా తెలియజేశారు:

ఆంధ్ర ప్రదేశ్ పారిశ్రామికంగా వెనుకబడి వుండుటచేత రాష్ట్ర ప్రభుత్వం గత పదిసంవత్సరములనుండ పరిశ్రమలు స్థాపించవలసిందిగా ప్రజలను కోరుతున్నది. ప్రభుత్వం పిలుపు అందుకొని ఉత్సాహవంతులైన ప్రజ తమ సర్వస్వం వినియోగించి పరిశ్రమలను స్థాపించారు.

కాని, రాష్ట్ర ప్రభుత్వ ప్రస్తుత విధానంవల్ల అన్ని పరిశ్రమలూ ఈనాడు మూతపడే దుస్థితి ఏర్పడ్డది.

ఏ పరిశ్రమైనా స్వశక్తిమీద నిలబడాలి అంటే అది తయారుచేసే వస్తువుల ఉత్పత్తి విలువ ఇతర రాష్ట్రాలలో తయారు అయ్యేదానితో సమంగానైనా వుండాలి. ఈ పరిస్థితి లేనినాడు పరిశ్రమలుక్షీణించిపోతాయి ఈవిపరీత పరిస్థితే, మన రాష్ట్ర ప్రభుత్వ విధానం ఫలన ఆంధ్రలో ఏర్పడ్డది.

ఈ పరిస్థితికి కారణములు ఈ విధముగా ఉన్నవి.

విద్యుచ్ఛక్తి రేట్లు

ఇతర రాష్ట్రాలలో యూనిట్‌కి 5 మొదలు 10 న. పై. వరకు రేటు వుంటే మన రాష్ట్రంలో ఫిబ్రవరి ఆఖరువరకు 14 న. పై. లు వుంది. మార్చి మొదటి తేదీనుండి మన ప్రభుత్వం 14 న. పై నుంచి 20 న. పై లకు పెంచటమే కాకుండా హార్సుపవరుకు కనీస గ్యారంటీ రు. 2 ల నుండి రు. 5 లకు పెంచారు. ఈ మార్పువల్ల పూర్వం రు. 100 లు కరెంటుచార్జి చెల్లించవలసిన పరిశ్రమ యిప్పుడు అదే కరెంటు వాడకమునకు రు. 250 లు చెల్లించవలసి వచ్చింది. దీనివల్లవస్తువులఉత్పత్తి ఖరీదు విపరీతముగా హెచ్చినది.

రుణ సౌకర్యాలు

చిన్న పరిశ్రమలకు సాధారణంగా ఆర్థిక స్తోమత చాల తక్కువగా వుంటుంది. అందుకై అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సహాయం కలుపుకొని స్వల్ప వడ్డీమీద చిన్న పరిశ్రమలకు ఋణాలు యిస్తున్నవి. బొంబాయి, మద్రాసు బెంగాలు, పంజాబు మొదలైన రాష్ట్రాలలో సంవత్సరానికి 30 నుండి 50 లక్షల రూపాయల వరకూ ఈ ఋణాలు చిన్న పరిశ్రమలకు లభించుచున్నవి. కాని మనరాష్ట్రంలో సంవత్సరమునకు 2 లేక 3 లక్షలరూపాయలకంటే ఎక్కువగా అప్పు యీయబడుటలేదు. అందుచేత యిచ్చటి చిన్న పారిశ్రామికదారులు అత్యధికమైన వడ్డీ భరిస్తూ యితరులవద్ద బాకీ చేసి, రుణసేకరణ చేయవలసిన దుస్థితి ఏర్పడినది. దీనివల్ల మన పరిశ్రమలు తమ శక్తికి తగినంత ఉత్పత్తిని సాధించలేకపోవుటయే కాక తయారుచేసిన వస్తువుల ఉత్పత్తి ధరలు పెరుగుటచే వాటిని మార్కెట్ చెయ్యటానికి కష్టపడుతున్నారు.

ఇతర రాష్ట్రములలో చిన్న పరిశ్రమలను ఆర్థికంగానూ, సాంకేతికంగానూ పోషించే భారీ పరిశ్రమలు రాష్ట్ర వ్యాపితంగా ఏర్పడి వున్నవి. కేంద్ర ప్రభుత్వం చిన్నచూపువల్లనూ, మన రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఉపేక్షవల్లనూ మన రాష్ట్రంలో భారీపరిశ్రమలు తగినన్ని లేని కారణంచేత, మన చిన్న పరిశ్రమలు స్వశక్తిమీదే ఆధారపడవలసి వచ్చింది. ఈ కారణంచేత మన చిన్న పరిశ్రమలు బలహీనత అయిపోయినవి.

ముడిపదార్థాలు

గడచిన ఏడెనిమిది సంవత్సరాల నుండి ఆంధ్రలో చిన్న పరిశ్రమలు విరివిగా స్థాపింపబడుచూ వచ్చినవి. మనకుముడిపదార్థములు 1958 సంవత్సరపు కేటాయింపు ప్రకారం ఇప్పటికి యిచ్చుటచేత పరిశ్రమలు లాభసాటిగా నడవలేకపోతున్నవి. దీనికితోడు ప్రస్తుత అత్యవసర పరిస్థితిబట్టి నూటికి తొంభై అయిదుపాళ్ళు ముడిసరుకుల్లో కోత ఏర్పడినది. దీని మూలంగా మన రాష్ట్రంలో చిన్నపరిశ్రమలు మూతపడే పరిస్థితి వచ్చినది.

లక్షలాదిధనమును వ్యయపరిచి స్థాపింపబడిన పరిశ్రమలు తగినంత ముడిపదార్థములేక నష్టపడుచుండగా, రాష్ట్ర ప్రభుత్వం వీనిని గమనించకుండా, ప్రజలను నూతన పరిశ్రమలను స్థాపించుటకు ప్రోత్సహించింది. చాలీచాలని ఈ ముడిపదార్థములోనుంచి కొంత వాటికి కేటాయించుచుండుటచే, పాత పరిశ్రమలతోపాటు నూతన పరిశ్రమలు కూడ విపరీతంగా నష్టపడిపోతున్నవి.

ఇతర రాష్ట్రములలోని పరిశ్రమలకు మొదటినుంచీ ముడి సరుకుల కేటాయింపు ఎక్కువగా ఉండుటచేతను, రాష్ట్ర ప్రభుత్వం ముడి సరుకు సప్లయికి సరిపడునన్ని పరిశ్రమలనే ప్రోత్సహించుట చేతను, ఈ అత్యవసర పరిస్థితి తగ్గింపువల్ల వారికి ఎక్కువగా యిబ్బంది కలుగలేదు. వారికి రక్షణ సామాగ్రి ఉత్పత్తి కేటాయింపబడుటచే, యిందుకు కావలసిన ముడిసరుకు వారికి సప్లయి కాబడి వారి ఉత్పత్తి విధానము మీదు మిక్కిలి అభివృద్ధి చెందినది.

కాని ఆంధ్రరాష్ట్రానికి రక్షణ సామాగ్రి ఉత్పత్తి కేటాయింపబడకుండుటచే మన చిన్న పరిశ్రమలకు అధికంగా అన్యాయము, నష్టము కలిగినది.

ముడి ఇనుము, కోకు

ఒక సంవత్సరంనుండి మనరాష్ట్రములో ముడి ఇనుము, కోకు సప్లయి కాకపోవుటచే కేవలం వాటి మీద ఆధారపడిన కొన్ని వందల ఫౌండ్రీలు పూర్తిగాదెబ్బతిన్నవి. వీటి మీద ఆధారపడిన ఉత్పత్తి సంస్థలు చాల చిక్కుల పాలైనవి. ఇప్పటికే చాల ఫౌండ్రీలు మూసి వేయబడినవి. కొన్ని వందల మంది కార్మికులు నిరుద్యోగులై జీవనాధారములేక బాధ పడుచున్నారు.

ఇతర రాష్ట్రాలు సకాలంలో ఈ విషయంలో తగిన చర్యలు తీసికొనుటచేత అక్కడ చిన్న పరిశ్రమలు ఇటువంటి ఇబ్బందులకు పాలు కాలేదు.

చిన్న పరిశ్రమలప్రోద్బలంమీద మన రాష్ట్ర ప్రభుత్వం వీటిని స్థాపించినది. ఇవి చిన్న పరిశ్రమలకు సహాయపడుటకే ఏర్పడినవి. కాని వీటిద్వారా సప్లయిచేయు ముడిపదార్థములమీద విపరీతమైన ఓవర్ హెడింగుచార్జీలు వేయుటచే చిన్న పరిశ్రమలకుఉత్పత్తిఖర్చుఅధికమై వ్యాపారములో పోటికి ఆగలేకుండా పోతున్నవి.

సలహా సంఘాలు

సలహాసంఘములు మన రాష్ట్రప్రభుత్వము స్థాపించి అయిదు సంవత్సరములైంది దీనిలో చిన్న పారిశ్రామికులకు ప్రాతినిధ్యంవుంది. కనీసం ప్రతి మూడు నెలలకు సంఘం ఒకసారి సమావేశం కావలసి వుంది. కాని ఈ సంఘం ఇప్పటికి సుమారు సంవత్సరం ఆరుమాసములనుండి కలుసుకొనలేదు. ఇంత కాలమునుండి చిన్న పారిశ్రామికదారులకు వారి సాధక బాధకములను ప్రభుత్వంతో చర్చించుకొనే అవకాశం లేకుండా పోయింది. వ్యక్తిగత రూపంలోనూ, చిన్నపరిశ్రమ సంఘముల ద్వారా ఎన్ని మహజర్లు ప్రభుత్వమునకు పంపుకున్నా ప్రత్యుత్తరంకూడా లేకుండా పోయింది.

ఏ రాష్ట్రమైనా పారిశ్రామికాభివృద్ధి చెందాలంటే అది ఆ రాష్ట్రం యొక్క పారిశ్రామిక శాఖలోని సాంకేతిక నిపుణులమీద ఆధారపడి వుంటుంది. కాని, మన రాష్ట్రంలో యీ శాఖ కీలకమైన స్థానాలలో సాంకేతిక పరిజ్ఞానం లేని ఉద్యోగులు వుండుటచేత మన రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి పూర్తిగా కుంటుబడి పోయింది.

ఈ పై పరిస్థితులు త్వరలో మారనిచో మన రాష్ట్రంలో విషమపరిస్థితి ఏర్పడక తప్పదు.

"విద్యుచ్ఛక్తిఉత్పత్తికి కృష్ణనీరే అక్కర లేదు"

మహారాష్ట్రకు ఇతరత్రా అవకాశాలున్నాయని కేంద్ర ఇరిగేషన్‌మంత్రి అలగేశన్ సూచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

కృష్ణనీటిని పడమటికి మళ్లించకుండానే మహారాష్ట్ర తనకు కావలసిన విద్యుచ్ఛక్తిని ఇతరత్రా ఉత్పత్తి చేసుకోవచ్చునని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ అలగేశన్ నేడు రాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డు అధ్యక్షుల రెండవ మహాసభను ప్రారంభిస్తూ అన్నారు.

మైసూరు, మహారాష్ట్ర, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో సాగుకు నీరు అందించవలసి వున్న దృష్ట్యా కృష్ణ నీటిని పడమటకు మళ్ళించటం వాంఛనీయం కాదని ఆయన అన్నారు.

ఈ విషయాన్ని ఆవేశావేశాలకు తావీయకుండా, నిష్పక్షికంగా ఆలోచించవలసి ఉందని, కృష్ణ నీటిని పడమటకు మళ్ళించ నీయక పోవటం వల్ల, మహారాష్ట్ర విద్యుత్ ఉత్పత్తికి ఇక మార్గాలు లేకుండా పోతాయో లేదో పరిశీలిస్తామని అన్నారు.

కాళింది హైడ్రో ఎలెక్ట్రిక్ పథకం చేపట్టినట్లయితే, పడమటకు ప్రవహించే కాళింది నది 7 లక్షల కిలోవాట్ల విద్యుత్తును ఉత్పత్తి చేస్తుందని, ఈ పథకం నిర్మాణానికి గోవా కూడా కలిసిరావడానికి సిద్ధంగా వున్నదని అన్నారు.

సింగరేణి బొగ్గు దొరికే ప్రాంతం అంతా గోదావరికి ఒకేవైపున ఉన్నదని, ఆ ప్రాంతాన్ని అభివృద్ధి పరిస్తే బెంగాల్‌లోని దామోదరవాలీ కార్పొరేషన్ ప్రాంతంకంటె అభివృద్ధి చేయవచ్చునని అన్నారు.

ఏ రాష్ట్రం కూడా, తనంతట తాను వేరుగా పెద్దఎత్తున విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయలేదని, అందువల్ల ఈ ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తికి ఆంధ్ర - మహారాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తే బాగుంటుందని అన్నారు.

అలాగే కావేరి నదిమీదకూడా ఏదయినా ఒక మంచి ప్రదేశంలోగనుక మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కృషిచేసి ఒక ప్రాజెక్టు నిర్మించితే 10 లక్షల కిలోవాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయవచ్చునని అన్నారు.

నల్గొండలో మరొకరు 51 వేల రక్షణ నిధి

నల్గొండ, ఏప్రిల్ 3

మార్చి 30 వ తేదీన నల్గొండకు వచ్చిన ఆర్థికమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డికి, జాతీయ రక్షణనిధి నిమిత్తం రు 51,232 లు సమర్పించబడ్డాయి. నిధి సమర్పణ సందర్భంగా జరిగిన సభకు శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షత వహించారు.

నల్గొండ జిల్లాలో ఇంతవరకు రు 3 లక్షల 20 వేల వసూలయ్యాయని జిల్లాకలెక్టరు శ్రీ అల్లాయుర ఖాన్ తెలియజేశారు.

నలభయువేల రూపాయల ఖర్చుతో ఇక్కడ నిర్మించనున్న క్షయ ఆస్పత్రికి శ్రీ బ్రహ్మానందరెడ్డి శంకుస్థాపన కావించారు. ఈ ఆస్పత్రిలో 20 పడకలు వుంటాయి.

బరౌనీ కర్మాగార నిర్మాణంలో జాప్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

బరౌనీ నూనెశుద్ధి కర్మాగారం మొదటి దశ 1963 అక్టోబరు - నవంబరు మాసాల్లో ఉత్పత్తి ప్రారంభం కావలసివుందని ఇంధనశాఖామంత్రి శ్రీ కె. డి. మాలవీయా నేడు లోక్‌సభలో చెప్పారు. పనిలో కొంత జాప్యం జరిగిందనీ, నిర్ణయించిన ప్రకారం పని పూర్తిచేయుటానికి సకల ప్రయత్నాలు జరుగుతాయని మంత్రి చెప్పారు.

భారత-రష్యాలమధ్య ఆర్థిక సహకారం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

సోవియట్ యూనియన్, భారత దేశాలమధ్య ఒక కొత్తరకమైన ఒడంబడికను ఏర్పాటుచేసేందుకు ప్రస్తుతం సంప్రదింపులు జరుగుతున్నాయి.

ఈ ఒడంబడిక ప్రకారం సోవియట్ యూనియన్ కొన్ని ప్రత్యేక పరిశ్రమలను నెలకొల్పడానికి భారత్‌కు సహాయపడుతుంది. ఆ పరిశ్రమద్వారా తయారయ్యే వస్తువులను ఒక్క సోవియట్ యూనియన్‌కు మాత్రమే ఎగుమతి చేయవలసి వుంటుంది.

ఈ ప్రతిపాదన గురించి కొద్ది వారాల క్రిందట విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్. కె. నెహ్రూ మాస్కో వెళ్ళినప్పుడు అక్కడ మొట్టమొదటి సారిగా చర్చించ బడింది. నూతన వాణిజ్య ఒడంబడిక కోసం ఉభయ దేశాల ప్రతినిధి వర్గాల మధ్య ఇక్కడ జరిగినసంభాషణలలో మరల ఈసమస్య వచ్చింది.

1964 నుండి 1969 వరకూ సోవియట్ యూనియన్‌లో ఒక కొత్త ఒడంబడిక చేసుకోవటంతోపాటు అంతర్జాతీయ వాణిజ్య శాఖా మంత్రి శ్రీ మనూభాయిషా ఈ కొత్త ప్రతిపాదనను గురించి సోవియట్ అధికారులతో చర్చించి వుంటారని అనుకుంటున్నారు.

జౌళి పరిశ్రమ, చర్మ పరిశ్రమ, పొగాకు పరిశ్రమ వీటికి సోవియట్ యూనియన్ ప్రత్యేక సహాయం చేయవచ్చు. ఈ పరిశ్రమలు పబ్లిక్ రంగంలో వుండాలి. నూటికినూరుపాళ్లు వాటాలు ప్రభుత్వానికే చెందివుండాలి.

ఈ పరిశ్రమలకు సోవియట్ పెట్టుబడి పెట్టదు. ఋణంమాత్రమే ఇస్తుంది ఎగుమతులద్వారా దీర్ఘకాలంలో ఆ ఋణం తీర్చుకొనే సదుపాయం వుంటుంది.

బొంబాయినుండి అరేబియాలోని జెద్దాకు వేయిమంది ముస్లిములు నిన్న బయలుదేరారు.

ఖైదీల విడుదలపై నెహ్రూ ధృవీకరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

భారత ఖైదీలను చైనా విడుదల చేయటాని కంగీకరించిందన్న వార్తను ధృవపరుస్తూ ప్రధాని నెహ్రూ నేడు లోక్ సభలో ఈ క్రింది విషయాలు తెలియజేశారు. (ఈ వార్తతో విభాగం ఇదివరకే ఇచ్చాము - వి. సం.)

చైనావారు తమ ఆధీనంలో వుండగా మరణించిన 11 మంది సైనికాధికారుల శవాలను గానీ, వారి అస్థికలను గాని మన కందజేస్తారని ప్రధాని వివరించారు.

క్యూమోనది దక్షిణ ఒడ్డున ఏప్రిల్ 10 వ తేదీన 144 మంది ఖైదీలను వారు భారతీయ రెడ్ క్రాస్ ప్రతినిధులకు అప్పగించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన వివరించారు.

ఖైదీలలో హెచ్చుమందిని, మొదటిసారి విడుదల చేసే 469 మందిని, 27 మంది క్షతగాత్రులలో సహా చాంగ్ కమురుకు వుత్తర దిశగా విడుదలచేస్తారు.

ఈ కమెంగ్ పరిసర ప్రాంతాలు, తావాంగ్ వెళ్ళే రోడ్డు మార్గమూ, మంచుతో నిండివున్నందున, యీ విడుదల 5-10 రోజులు ఆలస్యం కావచ్చునన్నారు.

ఖైదీలు తమ ఆధీనంలో వుండగా, చైనావారు, వారిని తమకు అనుకూలంగా మార్చుకోవడానికి సిద్ధాంత శిక్షణ యేమైనా యిచ్చారా అని ఆచార్య రంగా, మరో సభ్యుడు అడిగిన ప్రశ్నకు ప్రధానమంత్రి మౌనం వహించారు.

శ్రీ హేంబారువా: చైనావారు భారత ఖైదీలను విడుదలచేసి తాము చాలా ఉదారంగా ప్రవర్తించామని లోకానికి చాటదలిచారా ?

ప్రధాని: ఆ విషయం నేను చెప్పలేను. ప్రతిదేశం తాను బాగాప్రచారం చేసుకోవడానికి కొన్ని చర్యలు తీసుకుంటూ వుంటుంది. వారూ అలాగే చేస్తున్నారు.

శ్రీ ప్రకాశ్‌వీరశాస్త్రి: భారత దేశంలో వున్న చైనా నిర్బంధితుల గురించి యేమైనా చైనా ప్రభుత్వానికి వ్రాశారా ?

భారత ప్రభుత్వం అలాంటి లేఖ ఏదీ పంపకపోయినా, వారు తమ దేశీయులను కొనిపోవడానికి ఒక నౌకను పంపుతామని తెలిపారనీ, స్వదేశం తిరిగి పోగోరే వారిని అడ్డగించబోమని ప్రధాని వివరించారు.

మరో సభ్యుని ప్రశ్నకు సమాధానంగా, చైనావారి ఖైదీల విడుదల నిర్ణయాన్ని ఏకపక్ష చర్యగా భావిస్తే అభ్యంతరం లేదన్నారు.

చైనావారు తమ వద్దవున్న ఖైదీలందరినీ తిప్పి పంపుతామని అంటున్నారు. కాని వారిదగ్గరున్న సంఖ్య మన లెక్కలతో సరిపడటంలేదని ఆయన మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

గృహనిర్మాణపథకాలకు ఏడాదికేడాదికి కోతలు

నందా, మొరార్జీల వద్దకు రాయబారం వెళ్ళడానికి మంత్రి శ్రీ ఖన్నా యోచన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

కేంద్రంలోనూ, రాష్ట్ర ప్రభుత్వాల్లోనూ వున్న నిర్మాణ శాఖలమంత్రులు గృహనిర్మాణ పథకాలకు హెచ్చు కేటాయింపులివ్వాలని, ప్రణాళికా శాఖను, ఆర్థిక శాఖను కోర నిర్ణయించినట్లు కేంద్రం నిర్మాణాలశాఖ మంత్రి శ్రీ మెహర్ చంద్ ఖన్నా తమ శాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, నేడు లోక్ సభలో వెల్లడించారు.

అత్యవసర పరిస్థితి సాకుతో గృహనిర్మాణాలకు కేటాయింపులను కుదించడం తగదని విజ్ఞప్తి చేశారు. గత సంవత్సరం రూ. 6 కోట్లు మాత్రమే తమ శాఖకు ఋణంగా యిచ్చిన జీవితభీమా సంస్థ యీసంవత్సరం 14 కోట్ల రూపాయలివ్వడానికి ఆమోదం తెల్పిందన్నారు. కేంద్ర గృహ నిర్మాణ పథకాలకు కేటాయించిన 10 కోట్ల రూపాయలను తృతీయ ప్రణాళికలోని వివిధ నిర్మాణ పథకాలకు వర్తింపచేయవచ్చునని ఆయన సూచించారు.

ప్రణాళికలలో క్రమంగా గృహనిర్మాణ పథకాలకు కేటాయింపులు తగ్గించబడుతుండటం పట్ల ఆయన తన విచారాన్ని వ్యక్తం చేశారు. మొదటి ప్రణాళికలో 34 శాతంనుండి, రెండవ ప్రణాళికలో 19 శాతానికి, ప్రస్తుత ప్రణాళికలో 15 శాతానికి కేటాయింపులు తగ్గించారని ఆయన అన్నారు. దేశంలో జనాభా పెరుగుతూ, నివాస సౌకర్యాలు అవసరం పెరుగుతుండగా ఇలా జరగటం విచారకరమన్నారు.

వివిధ రాష్ట్రాల్లోనూ యీ శాఖకు కేటాయించిన మొత్తాలను యితరత్రా మళ్ళించివేయడం జరిగిందని చెబుతూ, యీ విషయాన్ని కేంద్రమంత్రులతో చర్చించాలనుకుంటున్నానన్నారు శ్రీ ఖన్నా.

కేంద్ర పబ్లిక్‌వర్క్సు శాఖలో పనివిధానాన్ని సులభతరం చేశామనీ, పనిసౌలభ్యంకోసం యింతవరకూ ఢిల్లీలో కేంద్రీకరించి వుంటున్న చీఫ్ యింజనీర్ల కార్యాలయాల పద్ధతిని మార్చి, బొంబాయి, కలకత్తాలలోనూడా అదనంగా చీఫ్ యింజనీర్ కార్యాలయాలను యేర్పరచామని వివరించారు.

అధికారులలో లంచగొండితనాన్ని నిరోధించే వుద్దేశంతో, "నమ్మదగని"వారనిపించిన వుద్యోగుల, పదవి విరమణ వయస్సును 55 సంవత్సరాలకు పైగా పెంచ నిరాకరిస్తున్నామనీ, లంచగొండితనాన్ని, అనుమానాస్పదమైన ప్రవర్తనను సహించబోయేది లేదన్నారు.

తమ శాఖ ఆధ్వర్యాన వివిధ ప్రభుత్వ కార్యాలయాల భవనాలను నిర్మించ తలపెట్టామని, వీటి విస్తీర్ణం 34-35 లక్షల చదరపుటడుగులమేరకు వుంటుందన్నారు.

ప్రభుత్వోద్యోగుల కోసం నివాస వసతికోసం పెద్దపెట్టున కార్యక్రమం తలపెట్టామన్నారు.

మురికి పేటల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రస్తావించి, యీ కార్యక్రమం 6 పెద్దనగరాల్లో తలపెట్టామనీ, అందులో స్థలాల యజమానుల నుండి అనేక అవరోధాలు ఎదురౌతున్నవన్నారు.

జాతివివక్షా విధానం ఖండన

జెనీవా ఏప్రిల్ 2

ప్రపంచంలోకల జాతి, రంగు వివక్షా విధానాన్ని ఖండిస్తూ ఐక్యరాజ్య సమితి మానవహక్కుల సంఘం ఒక ముసాయిదా తీర్మానాన్ని ఆమోదించింది.

ఐరాస సర్వసభ్య సమావేశం ఈ తీర్మానాన్ని రాబోయే సమావేశంలో చర్చిస్తుంది.

ఈ మానవ హక్కుల సంఘంలో 21 దేశాలున్నాయి. అందులో సోవియట్ యూనియన్, అమెరికా, బ్రిటను, ఫ్రాన్సులున్నాయి.

లోక్‌సభ విశేషాలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

మాంగనీస్ గనులను ప్రభుత్వ రంగానికే కేటాయించాలని 1956 లో చేయబడిన పారిశ్రామిక విధాన తీర్మానంలో ఉందనీ అయితే చెదురుమదురుగావున్న మాంగనీస్‌గనులను ప్రభుత్వ రంగంలో త్రవ్వడానికి వీలులేనిపక్షంలో రాష్ట్రప్రభుత్వాల సిఫారసులకు ఏమీ అభ్యంతరం ఉండదని గనులు ఇంధనాలశాఖా మంత్రి శ్రీ కె.డి.మాళవీయ నేడు లోక్‌సభలో తెలియజేశారు. ఒరిస్సాలో సెరా ఖోడ్డిక్ కంపెనీకి మాంగనీస్‌గని త్రవ్వకం నిమిత్తం లైసెన్సు యిచ్చినట్లు తనకు తెలియదనీ శ్రీ మాళవీయ అన్నారు. ఈ విషయాన్ని తెలుసుకుంటానని అన్నారు.

ఐ. ఎ. ఎస్; ఐ. ఎఫ్. ఎస్. ఉద్యోగులు

భారత పరిపాలనోద్యోగులను, భారత విదేశాంగశాఖ ఉద్యోగులను పరస్పరం మార్చుకొనే పద్ధతిని ప్రయోగికంగా అమలు జరపాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు దేశీయ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ హాజర్‌నవిస్ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఈ పథకం ప్రకారం పంపకం చేయబడిన ఐ. ఎ. ఎస్. ఉద్యోగులను విదేశ రాయబార కార్యాలయాలలో ప్రథమ కార్యదర్శులుగా నియమిస్తారనీ విదేశాంగశాఖ ఉద్యోగులు కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల్లో డిప్యూటీ కార్యదర్శులుగాను, అండర్ సెక్రటరీలుగాను నియమించబడతారనీ, వీరి ఉద్యోగ కాలపరిమితి మూడు సంవత్సరాలుంటుందనీ అన్నారు.

పరిపాలిత ప్రాంతాలన్నింటికి కలిపి ఒకేరకమైన సర్వీసును నెలకొల్పే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని శ్రీ హాజర్‌నవిస్ తెలిపారు.

సరిహద్దు ప్రాంతాల అభివృద్ధి

సరిహద్దు ప్రాంతాల అవసరాలను పరిశీలించి, వాటి అభివృద్ధి కార్యక్రమాలనురూపొందించాలని, కేంద్రసలహా బోర్డు నిర్ణయించిందని కేంద్ర విద్యా మంత్రి కె. యల్. శ్రీమాలి నేడు లోక్‌సభలో చెప్పారు.

శ్రీ పి. సి. బారువా ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, బోర్డుపరిశీలన ముగిసిన తర్వాత ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పడానికి అనువైన ప్రదేశాలను ఎన్నుకుంటుందనీ, ఈ ఉత్పత్తి కేంద్రాలు ఏ వస్తువులను ఉత్పత్తి చేయవలసి వున్నదీ నిర్ణయిస్తుందని చెప్పారు.

మధ్యప్రాచ్యంలో సైనిక బలగాల సమతూకం

కెన్నెడీ ప్రకటన

వాషింగ్టన్, ఏప్రిల్ 3

మధ్యప్రాచ్యంలో, ఇజ్రాయల్ వైపునుండిగాని, లేదా అరబ్ దేశాలనుండిగాని సైనిక చర్యలను నిరుత్సాహపరచడానికి తగినట్లుగా, ప్రస్తుతం అక్కడ సైనిక శక్తుల బలాబలాలు తగినంతగా సమ తూకంగా ఉన్నాయని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ తన అభిప్రాయం తెలియపర్చారు.

పశ్చిమ జర్మని సాంకేతిక నిపుణుల సాయంతో ఐక్య అరబ్ రిపబ్లిక్ నిర్మిస్తున్న మిసైలీలపై ఇజ్రాయల్ వెలిబుచ్చుతున్న ఆందోళనను ప్రస్తావించుకొని వేయబడిన ప్రశ్నకు ఆయన పై విధంగా జవాబిచ్చారు.

రాకెట్ల నిర్మాణంలో ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు తోడ్పడుతున్న సాంకేతిక నిపుణులను నిరుత్సాహపరచవలసిందిగా పశ్చిమ జర్మనీ ప్రభుత్వానికి నచ్చచెప్పమని ఇజ్రాయిల్ అనధికారికంగా అమెరికాను చేసిన విజ్ఞప్తిని ఒక సభ్యుడు గుర్తుకుతెచ్చి, తమ ఆశయాలు సఫలం చేయవలసిందని కోరిన ఇజ్రాయల్‌కు మీరేమి సమాధానం ఇస్తారని ప్రశ్నించారు.

దానికి అధ్యక్షుడు కెన్నెడీ జవాబు చెబుతూ, మధ్యప్రాచ్యంలో పరిస్థితిని తాము అతి జాగ్రత్తగా పరిశీలిస్తున్నామని, తమ దేశపు సాంకేతిక నిపుణులు ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు సాయపడుతున్నందుకు పశ్చిమ జర్మనీ ప్రభుత్వం తన అసంతృప్తిని వ్యక్తం చేసిందని అన్నారు.

చేతిపనులకు ప్రోత్సాహం

శ్రీమతి కమలాదేవి ఉద్బోధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

మనదేశంలో అనుశ్రుతంగా వస్తున్న చేతిపనులను, యితర సాధారణ చేతి వృత్తులను, ప్రోత్సాహించాలని అఖిల భారత చేతిపనులబోర్డు అధ్యక్షురాలు శ్రీమతి కమలాదేవి ఛటోపాధ్యాయ నేడిక్కడ ప్రసంగిస్తూ అన్నారు.

ఇలాంటి కళాఖండాల్ని పర్వకాల సందర్భంలోనూ, బహుమతుల రూపంలో విరివిగా ఉపయోగించవచ్చని, అవి అందంగా వుండటం మాత్రమే గాకుండా, అనేక విధాల మన్నికను, వుపయోగాన్ని కలిగి వుంటున్నవని ఆమె వివరించారు.

రేడియో

శనివారం, ఏప్రిల్ 6
శక 1885, చైత్ర 16

విజయవాడ

357.1 మీ (840 కిలోసై.)

ఉదయం: 6-30 శుభోదయం; 6-35 ప్రసార విశేషాలు; 6-45 భక్తి రంజని; 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 నేటివిశేషం; 7-20 సంగీత శిక్షణ; 7-30 వాద్యబృందం; 8-00 ఆం. వా; 8-15 దేశభక్తి గేయాలు; 8-30 వింజమూరి లక్ష్మి; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు, 1-00 వనితావాణి; 1-30 భారత దేశం - చైనాభూతం (రూపకం); 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 బొమ్మరిల్లు; 3-00 సమాప్తి.

సాయంత్రం: 6-0 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాం. వా; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 దేశరక్షణ-మనకర్తవ్యం (ప్రసంగం); 7-40 విరామసంగీతం; 7-45 అభిజ్ఞుల అభిప్రాయం; 8-00 ఫిల్మ్ సంగీతం, 8-15 ఉభయకుశలోపరి, 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 లలితసంగీతం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్; 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమం; 11-00 ఆం. వా; 11-05 సమాప్తి.

హైదరాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై.)

ఉదయం 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ; 6-45 భక్తిరంజని: 6-55 సూక్తిముక్తావళి; 7-00 తె. వా; 7-15 ప్రస్తుతాంశం. 7-20 సంగీతశిక్షణ; 7-30 లలిత్ సంగీత్; 7-45 దేశభక్తి పాటలు (హిందీ); 8-00 ఆం. వా; 8-15 విజయవాడ కలె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం 12-30 కార్మికులకు; 1-00 వనితావాణి; 1-30 లలిత్ సంగీత్; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 హై. బి. కలె; 2-10 ఉ. వా; 2-20 హై. బి. కలె, 2-30 సమాప్తి.

3-30 బాలానందం; 4-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-20 నవరస్ (ఉర్దూ); 7-00 తె. వా; 7-15 ఖవ్వాలి; 7-25 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ); 7-30 హై. బి. కలె; 7-45 అభిజ్ఞుల అభిప్రాయం; 8-00 ప్రసంగం (ఉర్దూ); 8-15 ఆంగ్లప్రసంగం; 8-30 రేడియో న్యూస్ రీల్; 8-40 విరామ సంగీతం; 8-45 పరిచయ పత్రం; 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా; 9-15 ఉ. వా; 9-30 సరిహద్దు ప్రాంతపు దేశభక్తి పాటలు; 11-00 ఆం. వా; 11-05 సమాప్తి.

హైదరాబాద్ - బి

89.42 మీ (3355 కిలోసై)

ఉదయం: 6-30 హై. ఎ. కలె; 7-45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై.)

8-00 హై. ఎ. కలె, 9-00 సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మధ్యాహ్నం: 12-30 హై. ఎ. కలె; 2-00 వేణువు; 2-30 సమాప్తి.

3-30 హై. ఎ. కలె; 4-00 సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సాయంత్రం: 6-00 హై. ఎ. కలె; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 ప్రసంగం; 7-45 హై. ఎ. కలె; 8-00 లయవిన్యాసం; 9-15 ఇండియా అండ్ ది డ్రాగన్, 9-30 హై. ఎ. కలె; 9-30 హై. ఎ. కలె, 11-05 సమాప్తి.

మద్రాస్ - బి

211.8 మీ (1420 కిలోసై.)
60.98 మీ (4920 కిలోసై.)

ఉదయం 6-45 మంగళగానం; 7-00 తె. వా; 7-15 సుప్రభాతం (సంస్కృతమున); 7-30 తిరుప్పుగళ్; 8-00 ఆం. వా; 8-15 సమాప్తి.

మధ్యాహ్నం: 1-00 కదంబం; 1-30 ఆం. వా; 1-40 గీతమంజరి, 1-50 తె. వా; మధురగీతం; 2-00 సమాప్తి.

3-00 పిల్లలకు; 3-30 పిల్లలకు (తమిళం), 4-30 సమాప్తి.

సాయంత్రం 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 ఆంగ్లమున వార్తలు, 6-05 ప్రాంతీయ శెయిదిగళ్; 6-20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం), 6-30 కార్యక్రమ వివరణ (తమిళం), 6-35 క్లారినెట్; 7-00 తె. వా, 7-15 సంగీతమాల; 7-30 రాజగిరి (సంగీత రూపకం); 8-00 మ ఎ. కలె, 8-15 కామాక్షీ సుబ్రహ్మణ్యం, 8-55 ప్రస్తుతాంశం; 9-00 ఆం. వా, 9-15 ది డ్రాగన్; 9-30 డాక్టర్ ఎ. లక్ష్మణస్వామి మొదలియార్ ఆంగ్లప్రసంగం, 9-40 పాశ్చాత్య సంగీతం, 11-05 జనగణమన, సమాప్తి.

గ్రీన్ వుడ్ లో పోటుగా చేరాలని వెళ్తున్న వందమందిని నీగ్రోలను పోలీసులు అటకాయించి వారిని చెదరగొట్టారు.

ఏప్రిల్ 7 న నెల్లూరులో ప్రదర్శన

కమ్యూనిస్టునాయకుల విడుదలకొరకు ఆందోళన

నెల్లూరు, ఏప్రిల్ 3

దేశ అత్యవసర పరిస్థితుల పేరున 23 మంది ప్రజానాయకులను నిర్బంధించడాన్నీ, అదనపు పన్నులనూ, అధిక ధరలనూ, నిర్బంధ రక్షణనిధి వసూళ్ళనూ వ్యతిరేకిస్తూ ఏప్రిల్ 7 వ తేదీన నెల్లూరులో పెద్ద ప్రదర్శనము, కో-ఆపరేటివ్ బ్యాంకి ఆవరణలో బహిరంగసభ జిల్లా కమ్యూనిస్టు కమిటీ నాయకత్వాన జరుగనున్నాయి.

వానిలో అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా ప్రజలను కోరుతూ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది.

10 న ఖమ్మంలో ప్రదర్శనలు

ఖమ్మం, ఏప్రిల్ 2

డిటెన్యూల విడుదల, అధిక పన్నుల వ్యతిరేక వారోత్సవం సందర్భంలో ఏప్రిల్ 10 వ తేదీన ఖమ్మంలో ప్రదర్శన, బహిరంగసభ ఏర్పాటు చేయబడ్డాయి.

జిల్లా కమ్యూనిస్టుసమితి, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాలు ఒక సంయుక్త ప్రకటనచేస్తూ ఈ ప్రదర్శనను, సభను జయప్రదం చేయవలసిందని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కమ్యూనిస్టుశాఖల తీర్మానాలు

నర్సరావుపేట తాలూకా గన్నవరం గణపవరం గ్రామాలనుండి, కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదల చేయాలని ముఖ్యమంత్రికి అర్జీలు పంపారు.

◆ ◆ ◆

మార్చి 29 న అచంటబ్లాకు కమ్యూనిస్టు కమిటీ సమావేశం అయి ఏప్రిలు 8 నుంచి 10 వరకు డిటెన్యూల విడుదల వారోత్సవం జరపడానికి నిర్ణయించుకొంది.

* * *

సత్తెనపల్లి తాలూకాలోని 8 శాఖల కమ్యూనిస్టు కమిటీల సంయుక్త సమావేశం మార్చి 30 న జరిగింది. ఏప్రిల్ 8 నుండి 10 వరకు డిటెన్యూలవిడుదల, పన్నుల తగ్గింపు కోరుతూ వారోత్సవం జరపడానికి, ఏప్రిల్ నెలాఖరులోపున పార్టీ నిధి వసూళ్ళు ముగించాలనీ నిర్ణయాలు తీసుకొన్నారు.

* * *

రేపల్లె పట్టణ కమ్యూనిస్టు పార్టీ సభ్యుల, సానుభూతి పరుల సమావేశం మార్చి 31 వ తేదీన శ్రీ మాదల సుబ్బారావు అధ్యక్షతన జరిగింది. తాలూకా మహాసభల 10 వ వార్షిక సభలను ఏప్రిల్ 29, మే 1 వ తేదీలలో జరపడానికి నిర్ణయించి, ఆ కార్యక్రమ నిర్వహణకు ఉపసంఘాన్ని ఎన్నుకొన్నారు.

గుంతకల్ విద్యుచ్ఛక్తి వర్కుషాప్ లాకౌట్

ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి పనివారి సంఘ ఖండన

విజయవాడ, ఏప్రిల్ 3

అనంతపురంజిల్లా గుంతకల్ విద్యుచ్ఛక్తి వర్కుషాపులో లాకౌట్ ప్రకటించడం మిక్కిలి శోచనీయమనీ, నేడున్న పరిస్థితులలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తికున్న ప్రాముఖ్యం దృష్ట్యా ఈ లాకౌట్ ను ఉపసంహరించాలని కోరుతూ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారికి, యితర విద్యుచ్ఛక్తి శాఖ అధికార్లకు ఆంధ్రరాష్ట్ర విద్యుచ్ఛక్తి పనివారల సంఘం టెలిగ్రాములిచ్చింది.

చెన్నవరంలో ఎద్దుల పరస

హిందూపురం, ఏప్రిల్ 3

తుంకూరుజిల్లా, మధుగిరి తాలూకా కొడిగేపల్లి మజరా చెన్నవరంలో ఏప్రిల్ 7 వరకు ఎద్దుల పరస జరుగుతుంది. ధర్మవరం, గుత్తి, అనంతపురం, కర్నూలులోని కొన్ని తాలూకాలనుంచి ప్రజలు పశువులకోసం ఈ పరసకు వస్తారు.

ఈ పరస హిందూపురం, మధుగిరి రోడ్డులో, తెరియూరు గ్రామానికి తూర్పుగా రెండు మైళ్ళలో జరుగుతుంది. బస్సు సౌకర్యం వుంది. వేల కొద్ది సంఖ్యలో వివిధ తరహాల పశువులు ఈ సంతకు వస్తాయి.

పేదలపూరిండ్లు పీకివేత

శేగుంటపాడు, ఏప్రిల్ 2

నెల్లూరు జిల్లా కోవూరు తాలూకా శేగుంటపాడు గ్రామ పంచాయతీ బోర్డు అధ్యక్షులు జెట్టి బలరామిరెడ్డి, ఆయన తల్లి రుక్మిణమ్మ, శివారెడ్డి శేషురెడ్డిగారు వగైరా కాంగ్రెస్ వాదులు మార్చి 21 వ నియ పేదల 33 పూరి గుడిసెలను పెరికించివేశారు. అన్నం వుడుకుతుండే మంటే పొయ్యిని ఆర్పి కప్పు పెరికించారు. గుడిసెలు రోడ్డు ట్రాఫిక్ కు యిబ్బందిగా లేవు.

వినుకొండలో నిర్మించబడిన ఆర్. టి. సి. బస్సు డిపోను గుంటూరుజిల్లా కలెక్టరు శ్రీ శ్యామ్ కుమార్ ఏప్రిలు 2 న ప్రారంభోత్సవం జరిపారు.

ఐ. ఎల్. టి. డి. కార్మికుల కోరికల వారోత్సవం

ఏప్రిల్ 5 నుండి 12 వరకు జరపనిర్ణయం

గుంటూరు, ఏప్రిల్ 3

ఐ. ఎల్. టి. డి మేనేజిమెంటువారు అవలంబించబోతూన్న డిపోల మూసివేత, కార్మికులను తగ్గించడం, పని భారం పెంచడం మొదలయిన కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ, ప్రస్తుత పరిస్థితులను కార్మికులకు తెలియజేసి వారి కోర్కెల సాధనకై ఏప్రిల్ 5 వ తేదీ నుంచి 12 వ తేదీ వరకు సభలు, సమావేశాలు జరిపి, తీర్మానాలు చేయవలసిందిగా అన్ని బ్రాంచిలను హెచ్చరిస్తూ, మార్చి నెల 30, 31 తేదీలలో గుంటూరులో జరిగిన, ఆంధ్రప్రదేశ్ ఐ. యల్. టి. డి. వర్కర్సు యూనియన్ విస్తృత కార్యవర్గ సమావేశం పిలుపునిచ్చింది.

ఈ సభకు శ్రీ. యల్. నరసింహం (ఎం. పి.) గారు అధ్యక్షత వహించారు. వివిధ బ్రాంచీల కార్యవర్గ సభ్యులు, అధ్యక్ష, కార్యదర్శులు మొత్తం 50 మంది హాజరయ్యారు.

యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ గారు, సీజన్ ప్రారంభమైనది లగాయతు నేటి వరకు జరిగిన యూనియన్ కార్యకలాపాలను సమీక్షించారు.

తర్వాత, యిటీవల యూనియన్ వారికీ, మేనేజిమెంటుకూ జరిగిన ఒప్పందం అమలు సందర్భంలో, వివిధ బ్రాంచీలు ఎదుర్కొంటూన్న సమస్యలపై జరిగిన చర్చలో 25 మంది సభ్యులు పాల్గొన్నారు.

చర్చానంతరం అధ్యక్షులు ప్రసంగిస్తూ, యీ సమస్యల పరిష్కారం విషయంలో యూనియన్ తీసుకోదగు చర్యలను సూచించారు.

తర్వాత డిటెన్యూల విడుదల, అధిక పన్నుల విరమణలతో పాటు దిగువ తీర్మానాలు కూడా చేయబడినాయి.

యూనియన్ కేంద్ర కార్యాలయానికి గుంటూరులో భవనం కొనాలనీ యూనియన్ 7 వ వార్షిక మహాసభను అనపర్తి బ్రాంచి కార్యవర్గంతో ఆలోచించి, వచ్చే జూన్ నెల మధ్యలో అనపర్తిలో జరపాలనీ నిర్ణయించారు.

గుంటూరు డిపో సమావేశం

ఐ. యల్. టి. డి. గుంటూరు డిపో కార్మికుల సర్వసభ్య సమావేశం ఏప్రిల్ 1 న శ్రీ జోశ్యభట్ల సత్యనారాయణ గారి అధ్యక్షతను జరిగింది. యూనియన్ అధ్యక్షులు శ్రీ శ్రీ. యల్. నరసింహం (ఎం. పి.) పాల్గొన్నారు.

తర్వాత 1934 సీజనులో ఏ ఒక్క డిపో మూయరాదనీ, కార్మికులను తగ్గించరాదనీ, పనిభారం పెంచరాదని మేనేజ్ మెంటును హెచ్చరిస్తూ తీర్మానించారు. (వి. వి.)

విజయవాడ విశేషాలు

శ్రీ శోభనాద్రి స్మారక సభ

రెండవనాటి కార్యక్రమం

విజయవాడ, ఏప్రిల్ 4

శ్రీ వెల్లంకి శోభనాద్రి 10 వ స్మారక దినోత్సవం సందర్భంగా గతరాత్రి యిక్కడ కస్తూరిబాయి పేటలో పట్టణ యువజన సంఘ ప్రధాన కార్యదర్శి, మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ జలసాని వెంకటరత్నం గారిఅధ్యక్షతనబహిరంగ సభ జరిగింది.

మునిసిపల్ కౌన్సిల్ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పి. వి. రాఘవయ్య, పట్టణ కార్మిక నాయకుడు శ్రీ వెల్లంకి సుబ్బారావుగార్లు సభలో ప్రసంగించారు.

తర్వాత శోభనాద్రి ఆర్టు థియేటర్ వారు "కీర్తిశేషులు" అను నాటకాన్ని ప్రదర్శించారు.

కస్తూరిబాయిపేట యువజన సంఘం

కస్తూరిబాయిపేట యువజనసంఘ సర్వసభ్య సమావేశం మొన్న యిక్కడ శ్రీ రెడ్డి శ్రీహరిరెడ్డి అధ్యక్షతన జరిగింది.

శ్రీ వెల్లంకి శ్రీరాములు యువజన సంఘ ఆశయాలను, కార్యక్రమాన్ని వివరించారు. తర్వాత శ్రీ పి. సంగీతరావు అధ్యక్షులుగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

శానిటరీ మేస్త్రీల సంఘ కార్యవర్గం

మునిసిపాలిటీ శానిటరీ మేస్త్రీల సర్వసభ్యసమావేశం శ్రీ తోట దశరథ రామయ్య అధ్యక్షతన జరిగింది.

శ్రీ తోట దశరథ రామయ్య అధ్యక్షులుగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. (వి. వి.)

శ్రీ ఆంధ్ర సంఘం శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతన ఉగాది ఉత్సవాలను జరిపింది. ఆ నాటి సభలో శ్రీ దుగ్గిరాల రాఘవచంద్రయ్య శాస్త్రి రాసిన "శ్రీ రామా పట్టాభిషేకము" నాటకాన్ని శ్రీ గోపాలరెడ్డిగారు ఆవిష్కరించారు.

భూస్వాములకు లొంగిన పోలీసులచే పేదలపై దాడులు

ఉన్నతాధికారులు ఆపుజేయించాలని ఖమ్మంజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ విజ్ఞప్తి

ఖమ్మం, ఏప్రిల్ 2

ఖమ్మం జిల్లాలో కొందరు పోలీసు అధికారులు భూస్వాముల పలుకుబడికి లోనై పేదలైన వ్యవసాయ కార్మికులపై దాడులుచేసి హింసించటాన్ని ఉన్నతాధికారులు ఆపు చేయాలని కోరుతూ ఖమ్మంజిల్లా వ్యవసాయ కార్మిక సంఘ కార్యవర్గ విస్తృత సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశం మొన్న ఖమ్మంలో జరిగింది. 70 మంది దాకా సభ్యులు హాజరయ్యారు. జిల్లా వ్యవసాయ కార్మిక సంఘ అధ్యక్షులు శ్రీ తమ్మారపు గోవిందు అధ్యక్షత వహించారు.

సమావేశానికి ప్రత్యేకాహ్వానితులుగా జిల్లా రైతు నాయకులు శ్రీ బోజెడ్ల వెంకటనారాయణ ప్రభృతులు హాజరయ్యారు.

జిల్లాలో బంజరుసాగుదార్ల పరిస్థితిపైన, పోలీసులు చీటికి మాటికి సంఘ కార్యకర్తలపైన జరిపేదమన విధానంపైన జిల్లా సంఘ కార్యదర్శి శ్రీ మహమ్మద్ రజబ్ అలీగారు నివేదిక నిచ్చారు. అత్యవసర పరిస్థితిని పురస్కరించుకొని ప్రభుత్వ భూముల సాగుదార్లందరిని భూములనుంచి వెళ్ళగొట్టాలనీ, వారిపైన అధిక శిస్తు దామాషా ప్రకారంగా తలకు మించిన పెనాల్టీలను విధించాలని చూస్తున్నందున ఏప్రిల్ 15 నుంచి జరుగబోయే జమాబందీలలో వివిధ ప్రాంతీయ కార్యకర్తలు కదిలి జమాబందీ ఆఫీసర్ల ఎదుట బంజరు సాగుదార్ల హక్కులను నిరూపించి వారిపై అధిక పెనాల్టీలను పడకుండా వారి హక్కులను కాపాడుటకు పూనుకోవాలని ఆయన కోరారు.

పోలీసు దాడులను గురించిన తీర్మానంలో యిలా వుంది:

"ఖమ్మం జిల్లాలో, ముఖ్యంగా మధిర సర్కిల్ యినస్పెక్టరు బిక్కంసింగ్, ఖమ్మం రూరల్ సబిన్ స్పెక్టరు వెంకటేశ్వరరావుగారలు భూస్వాముల పక్షంవహించి గ్రామాలలో యాదృచ్ఛికంగా జరిగే తగాదాలనుపురస్కరించుకొని వ్యవసాయ కార్మిక సంఘ కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి పోలీసు స్టేషన్ లో బంధించి విపరీతమైన చిత్రహింసలు గావిస్తున్నారు.

మధిర సర్కిల్ ఇనస్పెక్టరు బిక్కంసింగ్ బోనకల్లు, చింతకాని వైరా ప్రాంతాలలో వ్యవసాయకార్మిక సంఘ కార్యకర్తలపైన, పేదప్రజలపైన అనేక తప్పుడు కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతున్నారు.

అలాగే ఖమ్మం రూరల్ పోలీసు సబ్ ఇన్ స్పెక్టరు వెంకటేశ్వరరావు ప్రజలపైన విచ్చలవిడిదాడులు మొదలు పెట్టారు. ఈ ప్రాంతంలో బలంగా వున్న వ్యవసాయ కార్మికసంఘ ఉద్యమాన్ని దెబ్బతీయాలని భూస్వాములు పూనుకొన్నారు.

తిర్మలాయపాలెం, ఎం. వెంకటాయపాలెం, కాముంచికల్లు మొదలగు గ్రామాలలో భూస్వాములు జరిపే దౌర్జన్యాలనుగురించి ఎప్పటికప్పుడు తెలుపుకున్నప్పటికీ వారిపైన ఎలాంటి చర్యా తీసుకోకుండా వ్యవసాయ కార్మికసంఘ కార్యకర్తలపైన, పేద ప్రజలపైన అనేక తప్పుడుకేసులు బనాయిస్తున్నారు. ఇటువంటిదే మార్చి నెల 28 న బైరవునిపల్లె గ్రామంలో జరిగిన ఒక తగాదా.

ఈ అధికారులు జరిపే దమన విధానాన్ని ఉన్నత పోలీసు ఉద్యోగులు విచారించాలనీ, తక్షణం వీరిని బదిలీ చేయాలనీ ప్రభుత్వాన్ని కోరారు.

తర్వాత ప్రభుత్వ భూములను పేదలకు పట్టాలివ్వాలనీ, అధిక పన్నులు రద్దుచేయాలనీ కమ్యూనిస్టు డిటెన్యూలను విడుదలచేయాలనీ తీర్మానించారు.

కమ్యూనిస్టు డిటెన్యూల విడుదలను కోరుతూ, అధికపన్నులకు నిరసన తెలుపుతూ ఏప్రిల్ 10 వ తేదీన ఖమ్మంలో జరుగుతున్న ప్రదర్శనలో వేలాది వ్యవసాయ కార్మికులు పాల్గొనాలని మరొక తీర్మానం చేశారు. (వి. వి.)

పన్ను వసూలు హక్కు వేలం పెట్టరాదు

పెద్దాపురం కౌన్సిలులో కమ్యూనిస్టుల ప్రతిపాదన

పెద్దాపురం, ఏప్రిల్ 1

పెద్దాపురం మునిసిపాలిటీలో మార్కెట్టు, బండ్ల స్టాండులలో ఫీజు వసూలు చేసుకునే హక్కులను వేలం పెట్టరాదనీ, మునిసిపాలిటీయే వసూలు చేయాలనీ కౌన్సిలర్లు శ్రీయుతులు బళ్ళ అప్పారావు, మాసెం స్వరాజు, రంగాల సత్యనారాయణ గార్లు పై అధికార్లకు తెలియబరచారు.

1953-54 లలో వున్న రేట్లకన్న నేడు మార్కెట్టులోనూ, కార్టు స్టాండులోనూ రెట్టింపు రేట్లు వసూలు చేస్తున్నారు. కాని 1953-54 లో 25 వేల చిల్లర పాట రాగా ఈ ఏడాది 18700 రూ. లు మాత్రమే పాట వచ్చింది. దీనికి మూలకారణం కొందరు కౌన్సిలర్లకు ఈ పాటలో వాటా వుండడమేననీ, పన్నులవసూలు పాటకు పెట్టకుండా మునిసిపల్ వుద్యోగులద్వారా వసూలు చేయించాలనీ మార్చి 29 న జరిగిన కౌన్సిలు సమావేశంలో కమ్యూనిస్టు సభ్యులు ప్రతిపాదన తెచ్చారు. కాని వీగిపోయింది.

దీనిపై వారు స్థానిక సంస్థల మంత్రికీ, ఇన్ స్పెక్టరు జనరల్ కూ ఈ సమస్య తెలియబరచారు.

దొంగసరుకు దాచినందుకు శిక్ష

తెనాలి, ఏప్రిల్ 1

తెనాలిలో డాక్టరు శ్రీ ఉళ్ళక్కి గారి హాస్పటలులో దొంగిలించబడిన మందులను భద్రపరచినందుకు, వాటిని తమ షాపులో దాచినందుకుగాను చాదరి మెడికల్ మార్టు మేనేజింగు పార్ట్నరు శ్రీ కాడిపత్తి గాంధీకి ఒక్కొక్క కేసుకు రు. 100 లు జరిమానాగాని లేదా 6 వారాలు శిక్ష గాని అనుభవించాలని శ్రీ బి. పాండురంగారావు శిక్ష విధించారు.

తాడేపల్లి గూడెంలో పన్నుల పెంపుదల

పునర్విచారణకు మునిసిపల్ కౌన్సిలు నిర్ణయం

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 1

తాడేపల్లిగూడెం పురపాలక సంఘ సమావేశం మార్చి 30 న జరిగి మునిసిపల్ పన్నుల పెంపుదలను గురించి పునర్విచారించాలని నిశ్చయించింది.

ఈ పురపాలక సంఘం పన్నులను చాల సందర్భాలలో నాలుగైదు రెట్లవరకు పెంచడమూ, దానిని తగ్గించాలని కమ్యూనిస్టుపార్టీ, ప్రజాసంఘాలూ ఆందోళన చేయడమూ పాఠకులకు తెలుసు.

స్థానిక తాలూకాఫీసు ఆవరణలో అగ్నిమాపక దళం షెడ్డు నిర్మాణానికై 11 వేల 6 వందల రూపాయలను మునిసిపల్ కౌన్సిలు కేటాయించింది.

పెండ్లి కానుక

వినుకొండ, ఏప్రిల్ 3

వినుకొండ తాలూకా ముప్పాళ్ళ వాస్తవ్యులు శ్రీ పాలడుగు వెంకట్రాయుడు, శివలక్ష్మమ్మ గార్ల వివాహ సందర్భంలో ఈపూరు బ్లాక్ కమ్యూనిస్టు కమిటీకి రు. 58 లు కానుకగా యిచ్చారు.

సంక్షిప్త వార్తలు

వరంగల్లుజిల్లా జనగామ శ్రీరామనవమి నవరాత్ర్యుత్సవముల సందర్భములో ఏప్రిల్ 4 వడ్లకొండ అభ్యుదయ నాటక మండలిచే 'అంధకారం' నాటిక ప్రదర్శింపబడింది.

* * *

మార్చి 26వ తేదీ ఉగాది నాడు కొరుకలలో విశ్వకర్మ జయంతి జరిగింది. ఆ సందర్భంలో జరిగిన సభలో స్వర్ణకారులకు వెంటనే ప్రత్యామ్నాయ వృత్తులు చూపించాలని తీర్మానించారు.

* * *

నర్సాపురం తాలూకా లక్ష్మీశ్వరంలో మార్చి 27 న బహిరంగసభ జరిగింది. గ్రామ పంచాయతీ ఉపాధ్యక్షులు శ్రీ కవురు సూరన్న సభకు అధ్యక్షత వహించారు. జిల్లా కమ్యూనిస్టు కమిటీ సభ్యులు శ్రీ బి. పి. గోపాలరాజు, అడ్వొకేట్ శ్రీ దంతులూరి జగపతిరాజుగార్లు ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, యువకుల కర్తవ్యం గురించి వుపన్యసించారు.

◆

మార్చి 25వ తేదీన కొత్తగూడెం తాలూకా దమ్మపేటలో అగ్నిప్రమాదం జరిగి ఎనిమిదిండ్లు కాలిపోయాయి.

* * *

మార్చి 27 వ తేదీన కామారెడ్డి యువజనులు, విద్యార్థులు స్థానిక యువజన సంఘాన్ని నిర్మించేటందుకై ఆర్గనైజింగ్ కమిటీని ఎన్నుకొన్నారు.

* * *

రాజమండ్రి హోటలు పనివారి సంఘ కార్యవర్గ సమావేశం మార్చి 28 న శ్రీ కలబరిగి రామారావు అధ్యక్షతను జరిగింది. ప్రతి హోటలు పనివారికి కనీస వేతనాలనిచ్చేలా చూడవలసిందిగా లేబర్ ఆఫీసర్లను ఆదేశించాలని ప్రభుత్వాన్ని కోరారు.

* * *

మార్చి 22 వ తేదీనుండి 24 వ తేదీ వరకు ఉరవకొండ పంచాయతీ సమితి ఆధ్వర్యాన కొనకొండ్ల గ్రామంలో కుటుంబ నియంత్రణా శిక్షణ కేంద్రం నిర్వహింపబడింది.

◆ ◆ ◆

ఏలూరుపట్నం రైల్వే యూనియన్ కార్యకర్తలలో ఒకరు శ్రీ అంబుల మాణిక్యాలరావుగారు ఇటీవల మరణించారు. మార్చి 19 న సానుభూతిగా రైలుపేట అందరూ కొట్లు కట్టివేశారు.

* *

కృష్ణాజిల్లా విజయవాడ తాలూకా చంద్రాల విశాల సహకార పరపతి సంఘానికి శ్రీ గుంటక సుబ్బారెడ్డి అధ్యక్షులుగా డైరెక్టర్లబోర్డు ఎన్నికయింది.

* * *

కృష్ణాజిల్లా పెదముత్తేవిలో మార్చి 29 వ తేదీన టెలిఫోను కార్యాలయమూ, స్థానిక పోస్టాఫీసులో పబ్లిక్ కాల్ ఆఫీసు ప్రారంభించబడినాయి.

* * *

వైరాలో మార్చి 26 న వైరా వర్తక సంఘ సర్వసభ్య సమావేశం జరిగి శ్రీ పోలా రాముగుప్త, దొడ్డా వీరభద్రంగుప్తలు అధ్యక్ష, కార్యదర్శులుగా కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

◆ ◆ ◆

మార్చి 26 ఉగాదినాడు గుంటూరులో ఉగాది సాహిత్య సమ్మేళనం జరిగింది. సాహిత్యపరులు, అభిమానులు పెక్కుమంది పాల్గొన్నారు.

◆ ◆ ◆

టెక్కలి తాలూకా పొగాకు వర్తకులసంఘం పొగాకుపై అదనపు పన్నుల విధింపునకు అసమ్మతి తెలుపుతూ కేంద్ర ఆర్థికమంత్రికి ఇటీవల మెమొరాండం సమర్పించింది.

* * *

శోభకృన్నామ సంవత్సరాదినాడు ఎన్నాకుళంలో ఆంధ్రసంఘం ఉగాది వేడుకలు నిర్వహించింది.

* * *

తిరుపతి - తిరువణ్ణామలైల మధ్య మార్చి 26వ తేదీనుండి ఎక్స్ ప్రెస్ బస్ సర్వీసు ప్రారంభింపబడింది. చిత్తూరు వెల్లూరు మీదుగా ఈ బస్ నడుస్తుంది.

* * *

ఈస్ట్-వెస్ట్ స్కూలు సహాయార్థంగా బెంగుళూరులో మార్చి 30 వ తేదీన కోరాడ నరసింహారావు, శ్రీమతి ఇంద్రాణీ రహమానుల బృందం నృత్య ప్రదర్శనాలిచ్చింది.

◆ ◆ ◆

రాజమండ్రిలో ఆంధ్రప్రదేశ్ ఫారెస్ట్ డిపార్టుమెంటువారు ఈ నెల 21 తేదీ రాత్రి శ్రీ ఛాయానాథ్ రచించిన "సమస్య" అనే సాంఘిక నాటకాన్ని ప్రదర్శించి, తద్వారా రు. 1116 రక్షణ నిధికి సమర్పించారు.

* * *

అద్దంకిలో మార్చి 31 వ తేదీన జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలవార్షికోత్సవం జరిగింది. గత సంవత్సరం స్కూల్ ఫైనల్ పరీక్షలలో స్కూలు కంతకూ ప్రథమునిగా ఉత్తీర్ణుడైన శ్రీ సామా సుబ్బారావుకు ఆనాటి సభలో అనమనమూరు పంచాయతీ అధ్యక్షులు శ్రీ మొక్కపాటి వాసుదేవశర్మ గారు ఒక వెండికప్పును బహూకరించారు. రాత్రి వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి.

* * *

రేపల్లె పురపాలక సంఘ హైస్కూలు వార్షికోత్సవం మార్చి 29 న జరిగింది. ఛైర్మన్ శ్రీ ఎన్. వెంకటరమణ ఆ సందర్భంలో జరిగిన సమావేశానికి అధ్యక్షత వహించారు. స్కూలులో మంచి మార్కులు తెచ్చుకొన్న విద్యార్థులకు బహుమతులు పంచిపెట్టారు.

* * *

తణుకు బాలసరస్వతీ శ్రీ సమాజం 30 వ వార్షికోత్సవం మార్చి 31 న జరిగింది. ఆంధ్రప్రదేశ్ దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిణి శ్రీమతి టి. ఎన్. సదాలక్ష్మి సభను ఆరంభించారు. తణుకు స్కూళ్ళ ఇన్ స్పెక్టరు శ్రీమతి కె. సుబ్బలక్ష్మి అధ్యక్షత వహించారు.

* * *

ఏప్రిల్ 1 వ తేదీన తెనాలి పట్టణ తాపీపనివారి యూనియన్ రెండో వార్షికోత్సవం జరిగింది. శ్రీ కోటగిరి వీరయ్య అధ్యక్షత వహించారు. శ్రీ వీరయ్యగారు అధ్యక్షులుగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

◆ ◆ ◆

అంబాజీపేట రిక్షా కార్మికుల సర్వసభ్య సమావేశం మార్చి 30 వ తేదీన అంబాజీపేటలో జరిగింది. శ్రీ కె. వీరరాఘవులు అధ్యక్షత వహించారు. కార్మిక - కమ్యూనిస్టు నాయకుల విడుదల కోరుతూ తీర్మానం చేశారు.

* * *

విశాఖపట్నం సి. బి. ఎమ్ హైస్కూల్ ఆవరణలో శ్రీ బి. యస్ యస్ షేణాయ్ గారి అధ్యక్షతను కవికోకిల, కవితా విశారద, శారదావల్లభ, కవిలోక విభూషణ శ్రీ జ్ఞానానంద కవి గారికి గొప్పసన్మానం జరిగింది.

లేఖలు

రిక్షా సహకార సంఘాలలో కాంగ్రెసు జేబు సంస్థల సృష్టి

అయ్యా,

రిక్షా కార్మికుల సంఘాలు ఛాలా కాలం నుండి సహకార సంఘాలకొరకు తీవ్రాందోళన చేస్తున్నాయి. విజయవాడ, బందరు, ఏలూరు, నెల్లూరు, వగైరా పట్టణాలలో రిక్షా కార్మికులు సహకార సంఘాలకు సొమ్ము డిపాజిట్ కట్టి రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు పెట్టినారు. బందరులో రిక్షా కార్మికులసొసైటీని డిప్యూటీరిజిస్ట్రారే రిజిస్ట్రరు చేసినారు. సొసైటీ రిజిస్టరయింది. ప్రభుత్వం నుండి అప్పుకూడా తీసుకొన్నారు. ప్రభుత్వం యీ సొసైటీకి యివ్వ నిర్ణయించిన రు. 19000 ల సబ్సిడీ కూడా తీసుకొనేందుకు [illegible]కి వెళ్ళితే అప్పుడే టెలిగ్రాం ఆర్డర్సు వచ్చినాయనీ, యీ సొసైటీకి కేటాయించినసొమ్మును విజయవాడలో శ్రీ జి. యస్. రాజుగారు ఏర్పాటు చేస్తున్న సొసైటీకి బదిలీ చెయ్యమన్నారనీ చెప్పి సబ్సిడీ ఆపు చేశారు. రాజుగారి రిక్షా కార్మికుల సొసైటీ (విజయవాడ) అసలురిక్షా కార్మికులు ఆందోళన చేస్తున్న సొసైటీ కాదు. వారు వేరే ఒక దానిని అప్పటికప్పుడు జేబు సంస్థను నిర్మించారు. బందరులో కార్మికులు ఏర్పాటు చేసుకొన్న సొసైటీ రిజిస్టరు అయి అప్పు తీసుకొని పని ప్రారంభించగా, దానికి నిర్ణయించిన నిధులు అన్నీ ప్రభుత్వం లోగడ తన ఉత్తర్వులనే రద్దుచేస్తూ ఆ నిధులు యావత్తూ విజయవాడలోని రాజుగారి జేబుసంస్థకు బదిలీ చేయుటలో ముఠా రాజకీయాలు ఎట్టి స్థితికి వెళ్ళినాయో స్పష్టపడుతోంది. ప్రభుత్వం యిప్పుడయినా ఈ అపసవ్యధోరణిని మార్చుకొంటుందా?

ఇట్లు,
యం. శ్రీహరిరావు, బందరు.

గౌరవల్లిలో ఆటలమ్మ

అయ్యా,

కరీంనగరంజిల్లా గౌరవల్లిలో ఆటలమ్మ తీవ్రంగా వ్యాపించింది. ఇంతవరకు అయిదుగురు పిల్లలు మరణించారు. చాలమంది రోగపడివున్నారు.

హెల్తు ఇన్ స్పెక్టరు నడిగితే తనవద్ద మందులు ఆ రోగానికి పనికిరావన్నారు. హుస్నాబాద్ సమితి పూనుకొని ఈ రోగనివారణకు కృషి చెయ్యాలని కోరుతున్నాను.

జి. రామయ్య,
(హుస్నాబాద్ బ్లాక్ కమ్యూనిస్టు కమిటీ సభ్యుడు.)

మాచర్ల తిరునాళ్ళు: ఆరోగ్య నిబంధనలు

అయ్యా,

ప్రతిసంవత్సరం శ్రీ లక్ష్మీ చెన్నకేశ్వస్వామివారి ఉత్సవాలు శ్రీ రామనవమి నాటిన రెండు మూడు రోజులకు మొదలుపెట్టి వారం రోజులు మాచర్ల పట్టణంలో జరుగుతూ వుంటాయి. ఈ ఆలయములు పలనాటి వీరుల చరిత్రలో ప్రసిద్ధికెక్కిన బ్రహ్మనాయుడు నిర్మించాడు.

వారం రోజులు జరిగే ఈ ఉత్సవాలలో మొన్నటివరకు ప్రభుత్వ ఆరోగ్య శాఖగాని, యితరశాఖలుగాని, పంచాయతీగాని, బ్లాక్ డెవలప్ మెంటువారుగాని ఏవిధంగానూ పట్టించుకొని గ్రామ ఆరోగ్యమును, ప్రజల సౌకర్యములను చూచుట నామమాత్రం చేయుచుంది. చంద్రవంక నదినికలుషితం గావించడం, అంటురోగాలువచ్చే పద్ధతిలో ప్రజలు ప్రవర్తించడం మొదలైనవి ప్రతీ సంవత్సరం జరుగుతున్నాయి.

కాబట్టి ప్రభుత్వ డిపార్టుమెంటులు, పంచాయతీ, బ్లాక్ డెవలప్ మెంటువారు ఇతర జాతరల సందర్భంలో తీసుకొనే అన్ని జాగ్రత్తలు తీసుకోవలసిందని కోరుచున్నాను.

ఈవిధమైన కృషిని ప్రభుత్వం డిపార్టుమెంటువారు, పంచాయతీ, బ్లాక్ డెవలప్ మెంటువారు వెంటనేసాగించవలసిందని మనవి చేయుచున్నాను.

ఆర్. సాంబశివరావు,
పట్టణ యువజనసంఘ సహాయ కార్యదర్శి

ఉపాధ్యాయుల ఇక్కట్లు

అయ్యా,

పిడుగురాళ్ల బ్లాకులో ఉపాధ్యాయులకు జీతాలు సకాలంలో సక్రమంగా ఇవ్వడంలేదు.

పైగా 1-4-61, 1-11-61 తేదీలలో ప్రకటించిన రివైజ్డు స్కేల్సు నేటివరకు అమలు జరపలేదు. జిల్లా కలెక్టరు ఆమోదం 6 నెలలయివచ్చినా బకాయీలు చెల్లించలేదు. బకాయి జీతాల ఎక్కౌంట్లు వేసేందుకు కూడా గుమాస్తాలు తీరిక లేదంటున్నారు.

ఈ జాప్యాన్ని, హింసనూ గమనించి పై అధికార్లు వెంటనే చర్యతీసుకోవాలని కోరుతున్నాను. ఈ విషయంలో పిడుగురాళ్ళ బి డి ఓ చూపుతున్న అలక్ష్యాన్ని విచారించ గోరుతున్నాను.

[illegible] ఎస్ శర్మ,
బ్లాకు టీచర్సుయూనియన్ కార్యదర్శి.

రేలంగిలో స్వర్ణకారుల ఉపవాస దీక్ష

వేల్పూరు, ఏప్రిల్ 2

పశ్చిమ గోదావరి జిల్లా రేలంగి గ్రామంలోని స్వర్ణకారులయావన్మంది తాటకేశ్వరస్వామి ఆలయంలో మార్చి 31 న ఉపవాసదీక్ష జరిపారు. వృత్తి పోయిన కారణంగా నిరుద్యోగులైన వారందరికి జీవనోపాధి నిమిత్తం వేరే జీవనోపాధి కల్పించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ వారు కడపట ఒక తీర్మానం చేశారు.

వ్యవసాయ వస్తు ధరలు

విజయవాడ, ఏప్రిల్ 4

విజయవాడ రీజనల్ అసిస్టెంట్ మార్కెటింగ్ ఆఫీసర్ నేడు అందజేసిన ఉత్పత్తిదారుల నుండి కొనుగోలుచేయు టోకు ధరలు. (ఒక క్వింటాల్ 100 కిలోగ్రాములు, లేక 220½ పౌనులు.)

ధాన్యం

నంబర్లు	విజయవాడ	రు. 36-50
,,	కాకినాడ	35-85
అక్కుళ్ళు:	విజయవాడ	33-83
,,	తాడేపల్లిగూడెం	33-55
,,	కాకినాడ	36-39
,,	ఆముదాలవలస	32-33
సన్నకృష్ణ కాటుకలు:		
,,	తాడేపల్లిగూడెం	30-92
సన్నాలు:	ఆముదాలవలస	31-00
మొలకొలుకులు:	నెల్లూరు	32-35

మిల్లు బియ్యం

నంబర్లు	విజయవాడ	రు. 58-50
సన్నాలు:	ఆముదాలవలస	52-84
,,	చిత్తూరు	61-91
అక్కుళ్ళు:	విజయవాడ	51-00
,,	కాకినాడ	50-91
,,	తాడేపల్లిగూడెం	49-32
,,	ఆముదాలవలస	50-91
సన్నకృష్ణ కాటుకలు:		
,,	తాడేపల్లిగూడెం	49-32
,,	కాకినాడ	50-00
మొలకొలుకులు:	నెల్లూరు	56-50

వేరుశనగ

కాయలు	విజయవాడ	రు. 56-00
,,	నంద్యాల	56-35
,,	ఆదోని	57-50
,,	విజయనగరం	58-49
పప్పు	విజయవాడ	72-50
,,	నంద్యాల	75-00
,,	ఆదోని	75-00
,,	విజయనగరం	80-00
నూనె	విజయవాడ	151-00
,,	నంద్యాల	148-50
,,	ఆదోని	147-80
,,	విజయనగరం	155-56

అపరాలు

కందులు:	విజయవాడ	రు. 45-00
,,	గుంటూరు	48-00
,,	ఆముదాలవలస	45-16
మినుములు:	విజయవాడ	61-00
,,	గుంటూరు	70-00
,,	ఆముదాలవలస	55-91
పెసలు.	విజయవాడ	40-00
,,	గుంటూరు	44-00
,,	ఆముదాలవలస	45-16
శనగలు:	విజయవాడ	45-10

జొన్నలు

అనంతపురం:	తెల్లవి	36-00
,,	పచ్చవి	37-00
నంద్యాల:	పచ్చవి	35-00

బెల్లం

మొదటిరకం,	అనకాపల్లి	రు. 64-60
మూడవరకం,	అనకాపల్లి	60-30
మొదటిరకం,	చిత్తూరు	79-66
మూడవరకం	,,	59-33

జీడిపప్పు

పోరి

	అమెరికన్ రకం	రు. 454-55
,,	దేశవాళి	418-01
,,	బద్దలు	372-07
,,	ముక్కలు	309-01

మిర్చి

జి. రెండవ రకం	గుంటూరు	325-00
జి. రెండు 2వ రకం	,,	210-00

నెయ్యి

	పల్నాడు	దేశవాళి
గుంటూరులో	490-00	500-00

కొబ్బరికాయలు

వెయ్యింటికి ధరలు

	కొత్తవి:	పాతవి
విజయవాడ.	రు. 150-00	210-00
పాలకొల్లు	145-00	200-00
రాజమండ్రి:	190-00	230-00

పసుపు

దుగ్గిరాలలో:	కొమ్ములు	రు 128-50
,,	[illegible]	140-00
,,	దుంపలు	93-76
కడపలో	కొమ్ములు	రు 124-00
,,	దుంపలు	99-00

జనపనార

విజయనగరం	మొదటిరకం	62-96
	రెండవరకం	51-00
	మూడవరకం	46-66
ఆముదాలవలసలో	మొదటిరకం	—
	రెండవరకం	51-33
	మూడవరకం	46-66

నేటి ప్రపంచం

లావోస్‌లో అమెరికా సామ్రాజ్యవాదులు ఒడిగట్టిన ఘాతుకం

లావోస్ నేడు విషాదముద్రితమై ఉంది. పరాయి సామ్రాజ్యవాదులు, లావోస్ ప్రజల ఉత్తమ పుత్రులలో ఒకరిని దారుణంగా బలిగొన్నారు. లావోస్ విముక్తికోసం, విదేశీ సామ్రాజ్యవాదుల పెత్తనం నుండి సంపూర్ణ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల్లో ఒకరు, విదేశాంగ మంత్రి క్వినిమ్ ఫోల్‌సెనాను, ఒకటవ తేదీ రాత్రి తన ఇంటి గడపలోనే హంతకుడు మరతుపాకితో కాల్చి చంపాడు.

ఈ దారుణం సామ్రాజ్యవాదుల ప్రేరణే అని లావోస్ ఉప ప్రధాని, పాథెట్ లావో నాయకుడూ అయిన సౌఫనౌవాంగ్ అన్నారు. ఆ ఘాతుకానికి ఫోల్‌సెనా పార్టీ అయిన 'అభ్యుదయ' పార్టీ ఉపాధ్యక్షుడు ఖాం పో వో కంతేన ఖాంగ్ తన ప్రకటనలో తెలిపారు. ఈ కిరాతక దుర్యాగ కారకులు అమెరికా సామ్రాజ్యవాదులని ఆయన బయట పెట్టారు.

లావోస్‌లో జాతీయైక్యతను దెబ్బతీసి, విదేశీ జోక్యం లేనటువంటి సర్వస్వతంత్ర తటస్థదేశంగా లావోస్‌ని రూపొందించిన జెనీవా సమావేశ నిర్ణయాలను దెబ్బతీయ జూస్తున్నవారే ఈ హత్యకు కారకులని సౌఫనౌవాంగ్ తన ప్రకటనలో అన్నారు.

"తటస్థ దేశాల శిబిరంలో కల్లోలం రెచ్చగొట్టి వాటిని బలహీనం చేసి, జాతీయ శక్తుల సంఘీభావాన్ని ధ్వంసం చేయడానికి అమెరికా సామ్రాజ్యవాదులు తయారు చేస్తున్న కార్యక్రమంలో భాగమే ఈ హత్య అని చాంపావో కంతేన వాంగ్ తన ప్రకటనలో ఖండితంగా తెలిపారు.

హంతకుడు ప్రాణాలతో చిక్కాడు. అతనిపై విచారణ సందర్భంలో, అమెరికా సామ్రాజ్యవాదుల కుట్రలను గురించి ఇంకా అనేక వివరాలు బయట పడగలవు.

లావోస్‌లో జాతీయైక్యత ఏర్పడడాన్ని, అది సర్వస్వతంత్ర తటస్థ దేశంగా రూపొందడాన్ని చివరివరకూ ప్రతిఘటించినది అమెరికా సామ్రాజ్యవాదులన్న విషయం, ఇటీవలి చరిత్రను ఎరిగిన వారికి తెలుసు. బౌనోమ్‌ని, జనరల్ నోసవాన్‌ని కీలుబొమ్మలుగా ఉపయోగించుకుని లావోస్‌లో అంతర్యుద్ధం రెచ్చగొట్టారు. బౌనోమ్ పక్షం తరఫున తమ సేనల్ని కూడా అక్కడ దించారు. సోవన్నా ఫౌమా పక్షం, సౌఫనౌవాంగ్ నాయకత్వం క్రిందనున్న పాథెట్ లావో విశ్వ ప్రతిఘటన ఫలితంగానూ, శాంతికాముక దేశాల ఒత్తిడి ఫలితంగానూ, చివరకు యుద్ధవిరమణ జరిగింది. దేశంలో స్వతంత్ర ఐక్య జాతీయప్రభుత్వాన్ని ఏర్పరచడం కోసం జెనీవాలో 14 దేశాల సమావేశం జరిగితే, ఆ సమావేశాన్ని భగ్నంచేయడానికి అమెరికా చివరివరకు ప్రయత్నించింది. ఇక్కడ లావోస్‌లో బౌనోమ్‌ముఠాను కవ్వింపు చర్యలకు ప్రేరేపిస్తూ, అక్కడ జెనీవా సమావేశంలో తాటస్థ్య సమస్యమీద విదేశీ సేనల సమస్యమీద ఎప్పటికప్పుడు ఆటంకాలు కల్పిస్తూవచ్చారు. అమెరికా సామ్రాజ్యవాదులు ఈ కుతంత్రాలను ప్రతిఘటించడంలో క్వినిమ్ ఫోల్‌సెనా ప్రముఖపాత్రను నిర్వహించారు.

కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు జాతీయైక్యత, శాంతి, తటస్థ మార్గాన్ని అనుసరించడం సామ్రాజ్యవాదులకు ఏ మాత్రమూ నచ్చదనేది ఆనాడు జెనీవాసమావేశంసందర్భంలో మరొకసారి ప్రస్ఫుటమైంది. ఈ విధానాలనుండి ఆ దేశాలను మళ్ళించి తిరిగి తమ పెత్తనంకిందికి తెచ్చుకోడానికి వారు ఏ ఘాతుకానికయినా వెనుదీయరనే విషయాన్ని క్వినిమ్‌ఫోల్‌సెనా దారుణహత్య మరొకసారి చాటి చెప్పింది. రెండవప్రపంచ యుద్ధానంతరం బర్మాప్రధాని ఆంగ్‌సాన్ హత్య ఇటీవల కాంగోప్రధాని లుముంబా హత్య ఈ విషయాన్నే స్ఫుటం చేశాయి. ఆఫ్రికాలోని ఇటీవలి హత్యలూ, హత్యాప్రయత్నాలు ఇందుకు మరికొన్ని నిదర్శనాలు.

ప్రపంచశాంతికి పట్టుగొమ్మలలో తటస్థదేశాల శిబిరం ఒకటి. ఈ దేశాలలో ఏదో ఒక విధంగా క్షోభ రెచ్చిపెట్టి, తమ తాబేదారులను అధికారంలోకి వచ్చేలా చేసి తమ ఆధిపత్యాన్ని అక్కడ తిరిగి నెలకొల్పేందుకు సామ్రాజ్యవాదులు నిర్విరామంగా కృషిచేస్తూనే ఉన్నారు. ఆవిధంగా చరిత్రగమనాన్ని వెనక్కి తిప్పాలనే వారి కల. ఇందుకు ఫోల్‌సెనా హత్యలాంటి రాజకీయ హత్యలు వారి ప్రియమైన సాధనాలలో ఒకటి.

కాని, జాతీయైక్యతా, పరాయి జోక్యానికి వీలులేని నిజమైన స్వాతంత్ర్యమూ, శాంతి తటస్థ విధానాలూ, కొత్తగా విముక్తి పొందిన దేశాల మనుగడకూ అభివృద్ధికీ ఎంత ఆవశ్యకమో ఈ హత్యలే రుజువు చేస్తున్నాయి. ఇటువంటి కిరాతకత్వానికి కూడా వెనుకాడని వారిని తమ దేశంలో అడుగుపెట్టనివ్వకూడదనే దీక్షను, ఆ చిందిన నెత్తురు ప్రజల హృదయాల్లో ఇనుమడింపజేసింది. దారుణహత్యకు బలిఅయి నేలకొరిగినా, ఫోల్‌సెనావంటి అమరవీరులు తమ మాతృదేశస్వాతంత్ర్య సంరక్షకులుగానే ఉంటారు. సామ్రాజ్య వాదుల దుష్టపన్నాగాలను భగ్నంచేయడంలో వారూ తమ వంతు కర్తవ్యాన్ని నెరవేరుస్తూనే ఉంటారు.

అట్లాంటిక్ కూటమి దేశాల్లో తీవ్రమవుతున్న సంక్షోభం

అష్టైశ్వర్యాలకూ, సర్వసౌఖ్యాలకూ నిలయమని పెట్టుబడిదారీ వర్గాలవారు విధి విరామం లేకుండా ప్రచారం చేసే అమెరికాలో 55 లక్షల మంది నిరుద్యోగులనీ, మూడుకోట్ల ఇరవైలక్షల మంది కటిక దారిద్ర్యంతో కటకటలాడుతున్నారనీ, నిరుద్యోగ సమస్య తీవ్రరూప దాల్చిందనీ అమెరికా అధ్యక్షుడు కెన్నెడీయే ఇటీవల ఆందోళన ప్రకటించారు.

బ్రిటన్‌లో క్రిందటిమాసం నిరుద్యోగుల సంఖ్య, ఒక పదహారేళ్ళుగా ఎన్నడూ లేనంతగా 9,32,939 కి పెరిగింది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేని కన్సర్వేటివ్ ప్రభుత్వం తొలగిపోవాలని డిమాండు చేస్తూ దేశం నలుమూలలనుండి వేలాది ప్రతినిధులు వచ్చి లండన్‌లో నిరసన సభ జరిపారు. మూడువేలమంది పార్లమెంటు భవనం ఎదుట ప్రదర్శన చేశారు. అక్కడ పోలీసులతో తలపడ్డారు. 1930 నాటి తీవ్ర ఆర్థికమాంద్యంరోజుల తరవాత ఇటువంటి పార్లమెంటు భవనంవద్ద ఇటువంటి ఘటనలు జరుగలేదట.

ఫ్రాన్సులో ఇటీవలి కాలంలో ఎన్నడూ ఎరుగనంతగా సమ్మె పోరాటాలు దేశవ్యాప్తంగా సాగుతున్నాయి. బొగ్గు, ఇనుప గనులలోనూ, రైల్వేలలోనూ తదితర పరిశ్రమల్లో లక్షలాది కార్మికులు చాలీచాలని తమ వేతనాలను పెంచాలని డిమాండుచేస్తూ సమ్మె సాగిస్తున్నారు. గని కార్మికులపై ఫ్రెంచి అధ్యక్షుడు డిగోల్ నిర్బంధ సమీకరణ ఉత్తరువునుకూడా జారీచేశారు. కాని సమ్మెదారులు చెక్కుచెదరకుండా దానిని ధిక్కరించారు. ఒక వెల్లువగా సమ్మెలు దేశమంతటా సాగుతూనే ఉన్నాయి.

అట్లాంటిక్ కూటమిలో ప్రధానమైనఈమూడుదేశాలలో నిరుద్యోగమూ, శ్రామికప్రజల దుస్థితీ ఎంత తీవ్రంగా ఉన్నాయో దీనినిబట్టి స్పష్టం కాగలదు. ఇటలీలో నిరుద్యోగం ఏనాడో తీవ్రస్థాయి నందుకుంది. పొట్టచేతబట్టుకొని ఇటలీవారు వేలకొలదిగా ఇతరదేశాలకు తరలిపోవడం ఇటీవలి కాలంలో ఒక మామూలు విషయమయిపోయింది.

అట్లాంటిక్ కూటమి సైనిక రాజకీయ సమస్యలపై తీవ్రమయిన విభేదాలలో ఎలా [illegible] పోతూందో మామూలు ఆర్థికరంగంలో కూడా ఆ దేశాలలో సంక్షోభం ఎలా తీవ్రమవుతూందో ఈ నిదర్శనాలు ప్రస్ఫుటం చేస్తున్నాయి.

ఈ సంక్షోభాన్ని బయటపడే మార్గం ఆయుధపోటీయూ, అణ్వాయుధాల కోసం ఉబలాటమూ కాదు, శాంతియుత సహజీవనమే మార్గమని జీవితానుభవమే ఈ దేశాల పాలకులకు బోధించ గలదనేదుకు బ్రిటిష్ ఉదంతం ఒకటి నిదర్శనం. బ్రిటన్‌లో నూనెగొట్టాలకు పనికివచ్చే ఉక్కుగొట్టాలఫ్యాక్టరీలు తమ సరకులను అమ్ముకోలేక [illegible]న్నాయి. ఈగొట్టాలను కొనడానికి సోవియట్ తన సంసిద్ధతను తెలిపింది. సోవియట్‌కి ఈ ఉక్కుగొట్టాలను అసలు పశ్చిమ జర్మనీ కంపెనీ ఒకటి సరఫరా చేయవలసి ఉంది. అందుకు ఆ కంపెనీ సోవియట్‌తో కాంట్రాక్టు కూడా కుదుర్చుకుంది. కాని అట్లాంటిక్ కూటమి ద్వారా అమెరికా తెచ్చిన ఒత్తిడి ఫలితంగా ఆ కంపెనీ ఆ కాంట్రాక్టు రద్దు చేసుకుంది. ఆ కాంట్రాక్టును తాముసంపాదించడానికి బ్రిటిష్ కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. బ్రిటిష్ ప్రభుత్వం అందుకు వాటికి అనుమతిని కూడా ఇచ్చింది.

ఇదే సమయంలో చైనా ప్రభుత్వంతో కూడా బ్రిటిష్ ప్రభుత్వం వర్తకసంప్రదింపులు ప్రారంభించింది. ఫ్యాక్టరీలకు ఫ్యాక్టరీలనే చైనాకు ఎగుమతి చేయడానికి అవకాశాలు ఈ సంప్రదింపుల ఫలితంగా ఏర్పడనున్నాయని అంటున్నారు.

బ్రిటన్‌లో నిరుద్యోగసమస్య ఒకింత దీనంతటివల్ల కొంత తగ్గగలదని బ్రిటన్‌లో అభిజ్ఞవర్గాలవారు వ్యాఖ్యానిస్తున్నారు.

జపాను కూడా తీవ్ర నిరుద్యోగ సమస్యనెదుర్కొంటూ ఉంది. అక్కడ సమ్మె పోరాటాలు సాగుతున్నాయి. సోషలిస్టు దేశాలతో వర్తక సంబంధాలు పెంచుకోవడమే ఈ సమస్యాపరిష్కారానికి మార్గమని జపాను ప్రభుత్వం కూడా గుర్తించింది. ఆ దేశాలతో వర్తకాన్ని పెంచడానికి కృషిచేయాలనే వాంఛను బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డ్‌హోమ్, జపాను ప్రధాని ఇకెడా హయాటోలు ఇటీవల ఒక సంయుక్త ప్రకటనలో వెలిబుచ్చారు.

ఆయుధ పోటీ విధానాలు ప్రపంచ సమస్యలనేకాదుగదా, ఆ యా దేశాల ఆర్థిక సమస్యలనుకూడా పరిష్కరించజాలవనీ, పెపెచ్చు తీవ్రంచేయగలవనీ, శాంతియుత సహజీవన విధానమే ప్రపంచ సమస్యలతోపాటు ఆర్థిక సమస్యల పరిష్కారానికికూడా మార్గమనీ ఈ విధంగా మరొకసారి రుజువౌతూంది.

—తాపీ మోహనరావు

ఐరాస పై అమెరికా జులుం

ఐరాస ప్రత్యేకనిధి ఉపసంఘం క్యూబాలో ఒక వ్యవసాయ పరిశోధనా సంస్థను ఏర్పాటు చేయాలని అనుకున్నారు. అమెరికా సెనేట్ విదేశాంగ వ్యవహారాల కమిటీకి ఇది సహించరాని ఘోరం అనిపించింది. అమెరికా గడ్డపైన తన ప్రధాన కార్యాలయంగల ఒక సంస్థ, అమెరికా పాలకవర్గానికి పరమ శత్రువులలో ఒకటైన క్యూబాలో ఇలా ఒక సంస్థను ఏర్పాటు చేయ తలపెట్టడమా అని వాపోయారు ఆ కమిటీవారు. ప్రపంచంలో సుమారు వంద దేశాల్లో ఆ ఉపసంఘం ఏర్పాటు చేయదలచిన 289 సంస్థలలో ఇదొకటి. దీనివల్ల క్యూబాకు ప్రత్యక్షంగా కలిగే ప్రయోజనంకూడా బహుస్వల్పం. "దీనివల్ల క్యూబా ప్రజలకు అయిదారు సంవత్సరాలవరకూ ఏమీ ఉపయోగం ఉండడానికి అవకాశం లేదు" అని న్యూయార్క్ టైమ్స్ పత్రిక రాసింది. అయినాకూడా, దీనిని సహించలేకపోయింది అమెరికా సెనేట్ కమిటీ. దర్యాప్తు అన్నది. అమెరికా విదేశాంగ శాఖ అధికారులను దీనిపై సంజాయిషీ అడిగింది. ఆ తరవాత ఆ కమిటీ ఐరాస ప్రత్యేకనిధి మేనేజింగ్ డైరెక్టరయిన అమెరికా దేశస్థుడు పాల్ హాఫ్‌మన్‌ని కూడా సంజాయిషీ అడిగింది.

ఈవిధంగా ఐరాస ప్రధాన కార్యాలయం అమెరికాగడ్డమీద ఉన్నంత మాత్రాన, తమకు ఇష్టం లేనిపని జరిగే పనికి ఆ సంస్థే తమకు జవాబుదారీగా [illegible] అమెరికావారు. ఈ [illegible] ఐరాస ప్రధానకార్యదర్శినీ అతని ముఖ్య సహోద్యోగులనూ కూడా విచారించాలని అమెరికా సెనెట్టు సభ్యుల కోరినా ఆశ్చర్యపడక్కర

ఈ వారం

మార్చి 27—వెనుక అల్జీరియాలో ఉన్న తీవ్రపరిస్థితివంటిది దక్షిణరొడీషియాలో అతిత్వరగా ఏర్పడనున్నదనీ కొద్ది వారాల్లోనే అక్కడ ఐరాస భద్రతా సంఘం జోక్యం కలిగించుకోవలసి ఉంటుందనీ దక్షిణ రొడీషియా ఆఫ్రికన్ నాయకుడు జోషువా ఎన్‌కోమో అన్నారు.

* * *

బ్రిటన్‌లో రైల్వేలు నష్టంమీద నడుస్తున్నాయనీ, అందుచేత దేశంలోని 4,000 రైల్వే స్టేషన్లలోనూ సగానికిసగం మూసివేయాలనీ, బ్రిటిష్ ప్రభుత్వం నిశ్చయించుకుంది. బ్రిటిష్ రైల్వేలలో ఏటా 15 కోట్ల పౌనులు నష్టంవస్తున్నదట.

* * *

గ్రోమికో పథకం ప్రకారం, సోవియట్‌లోని రాకెట్ ప్రయోగ స్థావరాల ప్రత్యక్ష తనిఖీకి అంగీకరిస్తామని సోవియట్ ప్రభుత్వం 17 దేశాల నిరాయుధీకరణ సమావేశానికి తెలిపింది.

* * *

28 — దక్షిణరొడీషియా సమస్యపై వలస విధాన నిర్మూలన పరిశీలన సంఘ సమావేశంలో బ్రిటన్ ఇంచుమించు ఏకాకి అయింది. అమెరికా, కూడా దక్షిణ అమెరికా, కామన్వెల్తు దేశాలు, ఆసియా ఆఫ్రికా దేశాలతో పాటు ఓటు చేసింది.

* * *

క్యూబాని సోవియట్ ఎల్లప్పుడూ బలపరుస్తుందని, దానికి సహాయం చేయడానికి ఎప్పుడూ సిద్ధంగానే ఉన్నదనీ ప్రధాని కృశ్చేవ్ మరొకసారి నొక్కి చెప్పారు.

* * *

క్యూబానౌకలకు రక్షణగా బాంబర్ విమానాలను పంపగలమని క్యూబా ప్రధాని కాస్ట్రో హెచ్చరిక చేశారు.

* * *

నాజర్ అల్జీరియా సందర్శించడానికి అంగీకరించారని కైరో రేడియో తెలిపింది.

* * *

29—బ్రిటన్‌లో రెండు ఎన్నికల్లో లేబరుపార్టీ గెలిచింది. రెండిటిలోనూ ప్రభుత్వ పార్టీ అయిన కన్సర్వేటివ్ పార్టీకి ఇదివరకటి ఓటింగు బాగా తగ్గిపోయింది.

* * *

ఉత్తర, దక్షిణ రొడీషియా — న్యాసాలాండ్ సమాఖ్యనుండి ఉత్తర రొడీషియా విడిపోవడానికి బ్రిటిష్ ప్రభుత్వం అనుమతించింది. ఆ హక్కు ఉత్తర రొడీషియా కున్నదని అంగీకరించినందుకు బ్రిటిష్ ప్రభుత్వం పై సమాఖ్య ప్రధాని రాయ్ వెలెన్‌స్కీ ఆగ్రహం ప్రకటించారు.

* * *

యూరప్ ఉమ్మడి మార్కెట్టు వివిధ దేశాలమధ్య సహజమైన వర్తక సంబంధాలకు నష్టం కలిగిస్తుందని కృశ్చేవ్ విమర్శించారు.

* * *

ఫ్రెంచి వలసదారులు అల్జీరియాలో వదిలిపోయిన ఆస్తును జాతీయంచేస్తూ ప్రధాని బెన్‌బెల్లా శాసనాలు ప్రకటించారు.

* * *

30—పోలారిస్ రాకెట్లు అమర్చిన అమెరికా జలాంతర్గామి ఒకటి మధ్యధరా సముద్రం చేరుకొంది. మరిరెండు కూడా వస్తాయట.

* * *

31 న్యూయార్కులో 114 రోజులుగా సాగిన పత్రికాసమ్మె ముగిసింది.

* * *

అమెరికాను వేదికగా చేసుకొని క్యూబాపై దాడులు జరగకుండా చేయడానికి గట్టి చర్యలను అమలు జరుపుతామని అమెరికా విదేశాంగ శాఖ ప్రకటించింది.

* * *

గౌతమాలలో సైన్యం తిరుగుబాటుచేసి అధికారాన్ని హస్తగతం చేసుకుంది. కమ్యూనిస్టు ప్రభావాన్ని అరికట్టడమే తమ లక్ష్యమని కొత్త ప్రభుత్వ నాయకులన్నారు.

* * *

ఏప్రిల్ 1 — కైరోలో అధికార పత్రిక అల్ అహ్రామ్‌తో సిరియా ప్రధాని బితార్ బాత్ పార్టీ ముఖ్యులను తీవ్రంగా ఖండిస్తూ [illegible] ఒకవ్యాసం వెలువడింది.

* * *

2 —లావోస్ విదేశాంగమంత్రి క్వినిమ్ ఫోల్‌సెనాను ఆయన ఇంటివద్ద కాల్చి హత్య చేశారు.

* * *

భారతీయ యుద్ధఖైదీలను విడుదల చేయడానికి చైనా ప్రభుత్వం నిశ్చయించింది.

* * *

సిరియా రాజధాని డమాస్కస్‌లో

(మిగతా 8 వ కాలంలో)

(4 వ కాలం తరువాయి)

నాజర్ అనుకూల ప్రదర్శకులపై కాల్పులు జరిగాయి.

* * *

అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో ఏర్పడిన అభిప్రాయభేదాలపై చర్చలకు సోవియట్ రావలసిందిగా, సోవియట్ కమ్యూనిస్టు పార్టీ చైనా కమ్యూనిస్టు పార్టీ అధ్యక్షుడు మావో సే తుంగ్‌ని ఆహ్వానించింది. చర్చలకు మే 15వ తేదీని సూచించింది.

— 8 4 63

ఆగ్నేయాసియాగుండెపై కుంపటి కాగల మలేషియా

మలేషియా సమాఖ్య నిర్మాణ పథకానికి ఇండొనీషియా ప్రభుత్వమే కాకుండా ఫిలిప్పైన్స్ ప్రభుత్వంకూడా తీవ్ర వ్యతిరేకతను తెలిపింది. ఈ సమస్యపై మలయా ఇండొనీషియా ఫిలిప్పైన్స్ ప్రభుత్వాధిపతులు శిఖరాగ్రచర్చలుజరపడానికి అంగీకరించారు. ఈ చర్చలు త్వరలోనే జరుగగలవని అనుకొంటున్నారు. ఈ సందర్భంలో మలేషియా సమాఖ్య స్వభావం గురించి తెలుసుకోవడం ఉపయోగకరం కాగలదు.

మలేషియా సమాఖ్య పథకాన్ని బ్రిటిష్ ప్రభుత్వం, మలయా ప్రధాని టుంకు అబ్దుల్ రహ్మాన్‌తో కలిసి రూపొందించింది. ఇందులో మలయాతోపాటు, ఆగ్నేయాసియాలో ప్రధాన బ్రిటిషు సైనిక స్థావరమయిన సింగపూర్, ఉత్తరబోర్నియో ప్రాంతంలోని బ్రిటీషువలస అయిన సారవాక్, బ్రూనై, ఉత్తరబోర్నియో రాజ్యాలు ఉంటాయి.

దీనితో ఉత్తర బోర్నియో రాజ్యాలలోని మూడు దేశాలకూ వలస స్థితి తొలగిపోతుందనీ, అవి ఒక స్వతంత్ర సమాఖ్యలో భాగస్వాములవుతాయనీ అంతే కాకుండా 1946 లో బ్రిటిషువారు మలయానుండి విడదీసిన సింగపూర్ తిరిగి మలయాలో చేరిపోయే సదుపాయం కలుగుతుందనీ ప్రచారం జరుగుతూంది.

ఇటీవల వచ్చిన మార్పులు

అయితే, ఈ రంగంలో ఈమధ్య కాలంలో వచ్చిన మార్పులను విస్మరించరాదు. సింగపూర్‌లో జాతీయ విముక్తి ఉద్యమం ఎంత తీవ్రస్థాయి నందుకున్నదంటే అక్కడ తమ ఆధిపత్యం మునుపటిలాగా ప్రత్యక్షంగా ఇక కొనసాగజాలదని బ్రిటిష్ పాలకులు గుర్తించారు. 1959 లో సింగపూర్‌కి స్వపరిపాలనాధికారం కూడా ఇచ్చారు. ఆ తరవాత ఉత్తర బోర్నియో రాజ్యాలలో ముఖ్యంగా బ్రూనైలో బ్రిటిషు వలస వ్యతిరేక ఉద్యమం నానాటికీ తీవ్ర

మలయాకు 1957 లో బ్రిటన్ స్వాతంత్ర్యం ప్రకటించినప్పటికీ అక్కడ కీలకస్థానాలన్నీ తనచేతిలోనే ఉంచుకుంది. అక్కడి ప్రధాన సంపద తగరం, రబ్బరు బ్రిటిష్ గుత్త పెట్టుబడిదారుల చేతుల్లోనే ఉంది. అక్కడి ఆర్థిక వ్యవహారాలు లండన్ బ్యాంకుల చెప్పుచేతల్లో ఉన్నాయి. పరిపాలనా యంత్రం అంతా వెనుకటి వలస పరిపాలనాధికారులతో నిండి ఉంది. మలయా భూభాగంపై బ్రిటిష్ సైనికులున్నారు. ఇందుకు అవకాశం ఇచ్చే 'రక్షణ పరస్పర సహాయం' ఒప్పందాన్ని బ్రిటన్ మలయాపై రుద్దింది.

మలయా ఆగ్నేయాసియా సైనిక కూటమిలో సభ్యదేశం కాదు. ఇలా వుండడం కూడా బ్రిటన్ నిర్ణయించినదే. ఎందువల్లనంటే ఆగ్నేయాసియా కూటమిలో పెత్తనం అమెరికాది. మలయా గనుక అందులో చేరితే ఆ రంగంనుండి కూడా తమకు ఉద్వాసన చెప్పడానికి అమెరికా మలయాని ఉపయోగించుకుంటుందని బ్రిటిష్ పాలకవర్గం భయం. ఆ కూటమిలో చేరకపోయినా బ్రిటిష్ ఆధిపత్యంకింద ఉంటూ, మలయా ఆగ్నేయాసియా రంగంలో బ్రిటన్‌కి ప్రధానమైన కోటగా తయారయింది.

బ్రిటన్ పథకం

మలేషియా సమాఖ్యలో పరిపాలనాధికారాన్ని ఈ మలయా పాలకుల చేతిలో పెట్టాలనేది బ్రిటిష్ ప్రభుత్వ పథకం. ఆ ఫెడరేషన్ ప్రతినిధుల సభ (శాసనసభ) లో నూటింట రెండు వంతులస్థానాలు మలయాకు ఉంటాయని, మలేషియా పథకం గురించి బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించిన శ్వేతపత్రంలో ఉంది. ఆ సమాఖ్యలో ఉండే తక్కిన దేశాలకు ఎటువంటి ప్రాధాన్యమూ ఉండదనేది దీనినిబట్టి స్పష్టం. అంతేకాదు ఉత్తరబోర్నియో ప్రాంతంలో నూనె ఉన్న బ్రూనైని మినహాయించి, సారవాక్, ఉత్తర బోర్నియో రాజాధిపతులను మలయా, బ్రిటన్‌లు కలిసి నామినేట్ చేస్తాయనికూడా ఈ అధికార ప్రకటనలో ఉంది.

బ్రిటన్, మలయా దేశాల మధ్య ఉన్న రక్షణ, పరస్పర సహాకార ఒడంబడికను మలేషియా సమాఖ్య అంతటికీ వర్తింపజేస్తారు. సింగపూర్‌పై పూర్తి ఆధిపత్యం బ్రిటనుకే ఉంటుంది. అవసరాన్ని తన ఇష్టం వచ్చినట్లు ఉపయోగించుకునే హక్కు దానికి ఉంటుంది.

దక్షిణ ఆసియా గుండా, మాల్దీవుల మీదుగా, అరేబియా దీపకల్పంవరకు విస్తరించి వున్న తన సైనిక స్థావరాల శ్రేణిలో, మలేషియాతోపాటు సింగపూర్‌ని తూర్పు బురుజుగా చేసుకోవాలనేది బ్రిటిష్‌వారి ఉద్దేశం. అటు ఎడమవైపు కొసను బ్రిటిష్ సైనికస్థావరం ఏడెన్ ఉండనేఉంది. ఏడెన్‌నికూడా ఇంత బలమయిన బురుజుగా తయారు చేయడానికి, అక్కడా ఇలాంటి సమాఖ్య నిర్మాణపు పథకాన్నే బ్రిటన్ సాగించింది. బ్రిటన్‌కి విధేయులయిన షేకులు, అమీర్లు పరిపాలిస్తున్న దక్షిణఅరేబియాతో ఏడెన్‌ను కలిపి ఒక సమాఖ్యగా చేసింది.

ప్రతిఘటన

అక్కడ అత్యవసర పరిస్థితుల చట్టాన్ని అనుసరించి దేశభక్తులను జైళ్ళలో పెట్టి బ్రిటన్ తన పథకాన్ని అమలుపర్చింది. కాని మలేషియా సమాఖ్య విషయంలో ఆ ప్రతిపాదన ప్రకటించడమే తడవుగా పరిస్థితులు [illegible] అందుకు సంబంధించిన దేశాలన్నిటిలోను అనేక పార్టీలు, ట్రేడ్ యూనియనులు ఇది నయావలసవిధాన పథకమని తిరస్కరించాయి.

బ్రూనైలో ఈ వ్యతిరేకత సాయుధ విముక్తి పోరాటంగా పరిణమించి అవసరపు సేనల్ని హుటాహుటిగా రప్పించి కాని బ్రిటిష్‌వారు ఆ తిరుగుబాటును అణచలేకపోయారు.

ఇక ఆలస్యంచేస్తే లాభంలేదనుకొని, బ్రిటిష్ పాలకులు తమ పథకాన్ని త్వరగా అమలుజరపాలని నిశ్చయించుకున్నారు. అంతేకాదు, అందుకు సంబంధించిన దేశాల్లో తీవ్రమయిన నిర్బంధాలను సాగించారు. సైనిక బలాల్ని బాగా పెంచారు.

ఇండొనీషియా ఆందోళన

మలేషియా సమాఖ్య పథకం ఇండొనీషియాలో చాలా ఆందోళన కలిగించింది. ఇది సహజమే. ఉత్తర బోర్నియో దేశాలతో ఇండొనీషియాకు ఉమ్మడి సరిహద్దు ఉంది. సింగపూర్‌కి దానికీ మధ్య ఒక సన్నని జలసంధి మాత్రమే ఉంది.

పైగా, మలయా ప్రభుత్వం బ్రిటన్ ప్రేరణతో చాలకాలంగా ఇండొనీషియాపట్ల శత్రువైఖరిని అవలంబిస్తూ ఉంది. సామ్రాజ్య వాదుల మద్దతుతో

డి. వోల్‌స్కీ

1958 లో ఇండొనీషియాలో తిరుగుబాటులు జరిగినప్పుడు మలయా ప్రభుత్వం తిరుగుబాటుదారులను బలపరిచింది. ఓడిపోయి పారిపోయిన తిరుగుబాటు నాయకులకు తన దేశంలో ఆశ్రయమిచ్చింది. ఇండొనీషియా నుండి విడిపోవలసిందిగా సుమిత్రాదీవి వాసులని రెచ్చగొట్టడం జరిగింది కూడా. ఇండొనీషియాతో ఉమ్మడి సరిహద్దు గల ఉత్తరబోర్నియో దేశాలను ఇటువంటి మలయా ఆధిపత్యం కింద ఉంచడానికీ, బ్రిటన్-మలయా సైనిక ఒడంబడికను ఆ ప్రాంతానికి కూడా వర్తింపజేయడానికి ఇప్పుడు ప్రయత్నం జరుగుతూంది. తన సరిహద్దులపై తన స్థానాలను బలపరచుకోవడం కోసం సామ్రాజ్యవాదులు చేస్తున్న ప్రయత్నంగా ఇండొనీషియా దీనిని పరిగణించడం సహజం.

ఇండొనీషియా రక్షణశాఖమంత్రి జనరల్ నాసూషన్ ఫిబ్రవరి 18 న ఇలా అన్నారు:

"ఇండొనీషియా చుట్టూ విదేశీ సైనిక స్థావరాలేర్పడడానికి అవకాశం కలిగిస్తుంది కాబట్టి మలేషియా నిర్మాణం ఒక సైనిక ప్రమాదం.

"సరకుల దొంగరవాణా, అక్రమ వ్యాపారం, దోపిడీల రూపంలో ఇండొనీషియాకు వ్యతిరేకంగా ఆర్థిక విచ్ఛిన్న కార్యకలాపాలకు ఒక వేదికగా ఉంటుంది. కాబట్టి, మలేషియా ఒక ఆర్థిక ప్రమాదంకూడా.'

బ్రిటన్ ప్రేరణతో మలయా ప్రభుత్వంవారు ఇండొనీషియాపై బెదిరింపులు సాగించారు. మలేషియా సమాఖ్య ఏర్పాటును వ్యతిరేకిస్తే, ఈ రంగంలోని పెద్దదేశాలతో కాక ఇతర ప్రాంతాల్లోని పెద్ద దేశాలతో కూడా యుద్ధానికి ఇండొనీషియా సిద్ధపడవలసి వస్తుందని మలయా సమాచారశాఖ మంత్రి మహమ్మద్ సోఫీ అన్నారు.

"బ్రిటనూ, దానితో సంబంధాలు గల ఇతర దేశాలూ మాకు సాయం చేస్తాయి. అందుకు సందేహం లేదు" అని కూడా ఆయన అన్నారు.

అమెరికా పన్నాగం

మలేషియా సమాఖ్య పథకాన్ని అమెరికా బలపరచడమే 'దానితో సంబంధాలుగల ఇతర దేశాలు కూడా సాయం చేస్తాయని' ఆయన అనడానికి కారణం కాని, ఈ సందర్భంలో అమెరికా పాలకవర్గాలకు ఉన్నది బ్రిటన్ ప్రయోజనాల రక్షణ ఎట్లా ఆసక్తికాదు. అమెరికా ప్రభుత్వంతో అత్యంత సన్నిహిత సంబంధాలుగల ఫిలిప్పైన్స్ ప్రభుత్వం బ్రిటిష్ వలస అయిన ఉత్తరబోర్నియో దేశం తనకు చెందినదని డిమాండు చేయడంలోనే ఇది స్పష్టమవుతూంది.

ఉత్తర బోర్నియో యుసుపటి సులు ద్వీపసమూహాల సుల్తాన్ తమకు అమ్మి వేశాడనేది బ్రిటిషు వారివాదన. అలాంటి అమ్మకం ఏదీ జరగలేదని [illegible] దేస్తానని మనీలా వర్తక ప్రముఖుడు నికానోర్ [illegible] కొన్ని సంవత్సరాల క్రితమే అన్నాడు. ఆయన అమెరికా వెళ్ళి అక్కడ కొన్ని అమెరికా [illegible] డబ్బుతో బోర్నియో అభివృద్ధి కంపెనీని ఒకటి [illegible] ఎదురున్నాకో ఆయన [illegible] కూడా. ఆ ప్రాంతాన్ని స్వాధీనంచేసుకుని, అమెరికా అక్కడ రాకెట్ స్థానవరాలను నెలకొల్పాలని ఆయన ఒకసారి [illegible] అన్నారు.

ఫిలిప్పైన్స్ ప్రభుత్వం [illegible] మలేషియా సమాఖ్య నిర్మాణానికి బ్రిటన్ మలయా ప్రభుత్వాలు అంగీకారం కుదుర్చుకున్న తరువాత కొద్ది రోజులకు, 1962 లో ఉత్తర బోర్నియో తనకు చెందినదని అది అధికారికంగా డిమాండు చేసింది. ఇటీవల బ్రిటిషు ప్రభుత్వం జనవరిలో, ఫిలిప్పైన్స్ ప్రభుత్వంతో ఈ విషయమై సంప్రదింపులు జరుపవలసి వచ్చింది. కాని ఫిలిప్పైన్స్ ప్రభుత్వం తన డిమాండును వదులుకోలేదు. సంప్రదింపులు విఫలమయాయి. మలేషియా సమాఖ్యలో బోర్నియోరాజ్యాలను గనుక చేర్చినట్లయితే, తగిన చర్య తీసుకునే స్వేచ్ఛ మాకుంటుందని బ్రిటనుకు స్పష్టం చేశామని ఫిలిప్పైన్స్ అధ్యక్షుడు మాకపాగల్ అన్నాడు. అమెరికా ప్రభుత్వ [illegible]తో, దాని మద్దతుతోనే ఫిలిప్పైన్స్ ఇంత పెద్ద మాట అనగలిగిందనేది స్పష్టం.

బ్రిటన్ అమెరికాల లక్ష్యం ఒక్కటే

ఈ రంగంలో జాతీయ విముక్తి ఉద్యమాలను అరికట్టడానికి మలేషియా సమాఖ్య ఒక ఆయుధం అవుతుందనేదే బ్రిటన్ అంచనా. అమెరికా దృష్టికూడా అదే. ఆగ్నేయాసియాలో తన స్థానాన్ని బలపరచుకోడానికి ఇది అవకాశం కలిగిస్తుందనే ఈ రెండు దేశాలూ [illegible] ఆశిస్తూంది.

ఈ సమాఖ్యలో ఫిలిప్పైన్స్‌ని కూడా చేర్చాలనేది అమెరికా పాలకవర్గం ఉద్దేశంగా కనబడుతూంది. ఫిలిప్పైన్స్ గనుక చేరినట్లయితే, సమాఖ్య సభ్య దేశాలుగా ఉద్దేశించిన వాటన్నిటి జనాభాకన్నా ఎక్కువ జనసంఖ్యగల ఆదేశమే ఆ సమాఖ్యలో ప్రధానపాత్ర వహిస్తుందనేది స్పష్టం. ఫిలిప్పైన్స్ ఆధిపత్యానికి బ్రిటన్ చేత ఒప్పించడంకోసమే బోర్నియో విషయమై డిమాండు పన్నాగం.

ఈ దాడిని మలయా, బ్రిటన్‌లు తీవ్రంగా ప్రతిఘటిస్తున్నాయి. ఆస్ట్రేలియా తాయిలాండ్‌ల సహకారం పొందడంకోసం బ్రిటన్ వరసపెట్టి రాయబారుల్ని పంపుతూంది. ఈ విషయమై రాజకీయ రంగంలో పోరాటం చాలా తీవ్రంగా ఉంది. "దూరప్రాచ్యంలో బ్రిటన్ ముఖ్యంగా నెగ్గుతున్నట్లుంది" అని 'లండన్ అబ్జర్వర్' పత్రిక వ్యాఖ్యానించింది.

ఆసియా ప్రజల జాతీయ విముక్తి ఉద్యమాలను అణచి వారికి నయావలస సంకెళ్ళను తగిలించాలనే సామ్రాజ్యవాదుల ప్రయత్నాలూ, సామ్రాజ్యవాద దేశాల స్వప్రయోజనాల పరస్పర సంఘర్షణా ఆగ్నేయాసియాలోని ఈ కొత్త సంక్షోభానికి మూలకారణమనేది ప్రస్ఫుటం. (న్యూటైమ్స్)

తిరుపతి విశ్వవిద్యాలయానికి ఈఏడు రు. 30 లక్షల లోటు

విద్యార్థినుల హాస్టల్ భవనం, ప్రింటింగ్ ప్రెస్ భవనం నిర్మించుటకు అధికారుల నిర్ణయం

తిరుపతి, ఏప్రిల్, 3

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి 1963-64 సంవత్సరానికి సుమారు రు. 30 లక్షలలోటుతో మార్చి 30 న జరిగిన సెనేట్ సమావేశంలో శ్రీ ఎ. అన్నారావుగారు బడ్జెట్‌నుప్రతిపాదించారు.

శ్రీ సి. అన్నారావుగారు 1962-63 రివైజుడు ఎస్టిమేట్లు, 1963-64 బడ్జెటు ఎస్టిమేట్లు ప్రతిపాదించారు. రివైజుడు ఎస్టిమేట్ల ప్రకారం ఆదాయం రూ 7879463 అవగా ఖర్చులపద్దు రూ 8602833 అవగా చూపారు. అంటే సుమారు 8 లక్షల లోటు. 1963-64 సంవత్సరానికి ఎస్టిమేటు తెలియజేస్తూ ఆదాయం రూ 9392768 అని, ఖర్చులు రూ 12864331 వుంటుందన్నారు. 1963-64 లో విద్యార్థినుల హాస్టలు, ఉపాధ్యాయులకు క్వార్టర్సు, ప్రింటింగ్ ప్రెస్‌కు భవనము వగైరా నిర్మించబడగలవన్నారు. బడ్జెటు ఆమోదించబడినది. అనంతరం 1961-62 ఆడిట్ సమీక్షను గూడ సెనేట్ సభవారు ఆమోదించారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయపు సెనేట్ సమావేశం మార్చి 30 న విశ్వవిద్యాలయపు సెనేట్ హాలులో జరిగినది. శ్రీ యస్. గోవిందరాజులు నాయుడుగారు అధ్యక్షత వహించారు.

అనంతరం సాగిన ప్రశ్నోత్తరాలలోను, చర్చలలోను శ్రీయుత బలరామిరెడ్డి, శ్రీ పి. వంజండయ్య, శ్రీ వి. రాజగోపాల అయ్యంగార్, శ్రీ సింగరాచారి, శ్రీ రామచంద్ర నాయుడు, శ్రీ కె. వి. నరసింహంగార్లు పాల్గొని వివిధ అంశాలపై మాట్లాడారు. శ్రీ బలరామరెడ్డిగారు తమ ప్రసంగంలో విశ్వవిద్యాలయములో సర్వత్రా జరగవలసినంత అభివృద్ధిగాని, విద్యార్థుల ప్యాసు కావలసినంత శాతములో ప్యాసుగావటంగాని జరగటం లేదన్నారు. శ్రీ రాజగోపాల అయ్యంగార్ ఇదే అంశాన్ని ప్రస్తావిస్తూ కేవలం 20-35 శాతం మాత్రం ప్యాసు అవుతున్నప్పుడు 'మేము మనుష్యులను తయారు చేస్తున్నాము' అంటూ విశ్వవిద్యాలయ అధినేతలు చెప్పుకోవటం తగదన్నారు. ఈ ఉత్తీర్ణ సంఖ్య గణనీయంగా పెరగాలని అన్నారు.

శ్రీ పి. వంజండయ్యగారు సాయంత్రం కోర్సులగురించి మాట్లాడుతూ ఎంతోమంది యువకులు అనేకయిబ్బందులవల్ల చదువులు చదవలేక చిన్న ఉద్యోగాలలో చేరుతారని అట్టివారు చదువు కొనసాగించుటకు రాత్రి కాలేజీలు ప్రారంభించవలసి యున్నదని విశ్వవిద్యాలయ అధికారులు దీనిని పరిశీలించాలని అన్నారు.

విద్యార్థులకు [illegible] శ్రీ బుఖారి (మద్రాసు)గారు, అధికంగా ప్యాసు కావాలని చెప్పి విద్యాప్రమాణము [illegible] పాటిగానన్నారు. కొంతకాలంలో ఈ విశ్వవిద్యాలయాన్ని అత్యుత్తమ స్థాయిగా రూపొందింప ఉపాధ్యక్షులు శ్రీ గోవిందరాజులు నాయుడుగారి కృషిని అభినందించారు.

సభ ప్రారంభంలో శ్రీమతి [illegible] వార్షిక నివేదిక ఆమోదించబడింది (పి.టి)

ఖమ్మం తాలూకాలో తక్కావీల కొరకు పశువుల బండ్ల జప్తు

ఖమ్మం, ఏప్రిల్ 2

ఖమ్మం తాలూకాలో తక్కావీ బాకీల వసూలు నిమిత్తం కొద్ది రోజులనుంచి తాలూకా నాయబ్ తహసీలుదారు గ్రామాలలో పర్యటిస్తున్నారు. వీటిలో ఎక్కువభాగం 1958-59 లో రైతులకు బావుల త్రవ్వకం నిమిత్తం, ఇతర వ్యవసాయాభివృద్ధికోసం వాయిదాలపై తీర్చుకునే పద్ధతిపైన ఇచ్చినవి. ఇప్పటివరకు ప్రభుత్వం సరైన కిస్తులు తేల్చకుండా వున్నందున రైతులు ఏ విధమైన నోటీసులు యివ్వకుండా వుండి మొత్తం అప్పును వడ్డీతో సహా ఒకేసారి తీర్చాలని డిమాండు నోటీసులు జారీ చేశారు. వాయిదాలు ముందు పెట్టిన వాయిదాల ప్రకారమైనా రెండువాయిదాల్లో రైతులు తీర్చాల్సి వుంటుంది.

ఈ విషయమై రైతులు అనేకమంది కలెక్టరుకు దరఖాస్తులు పెట్టుకున్నారు. ఈ సంవత్సరమే సర్‌చార్జీ బకాయిలను, అధికపన్ను రక్షణనిధిని కూడా వసూలు చేస్తున్నారు.

ఈ మధ్య కాలంలో రెవెన్యూ మంత్రి బకాయిలను, జప్తు చేసి కాని, నిర్బంధంగా కాని వసూలు చేయవద్దని అధికార్లకు తెలియపరచామని వివరించారు. కాని ఇక్కడ నాయబ్ తాసిల్దారుగారు చింతకాని గ్రామంలో ఇండ్లలో జొరబడి మార్చి 28 వ తేదీన కీలారి భద్రయ్యగారికి చెందిన 1 దున్నపోతును వ్యవసాయానికి ఉపయోగించే ఒక బండిని, ఉండి రాముడు బాయి రాముడు ప్రయ్య, బొయి బొబ్బూరావుగార్ల ఎద్దులు పాతికేదలు, ఆవులను జప్తు చేసి ఎద్దులు ఖమ్మంతాలూకా ఆఫీసుకు తోలుకువచ్చి కట్టివేశారు. మార్చి 31 నాటికి 3-4 రోజులనుండి మేతా, నీరు లేకుండా పడివున్నాయి (వి.వి)

పవర్ మగ్గాలకు చేనేతవారి వ్యతిరేకత

మంగళగిరి, ఏప్రిల్ 2

మంగళగిరి పట్నం చేనేత సభ సమావేశం ఇటీవల శ్రీ గంజి నాగరాజు అధ్యక్షతన జరిగింది.

రాష్ట్రంలో పవర్‌మగ్గాలను ప్రవేశపెడితే 5 లక్షల చేనేత కార్మికులు నిరుద్యోగులయ్యే ప్రమాదం వున్నదని సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. ఆ విధంగా పవర్ మగ్గాలను ప్రవేశపెడదలిస్తే ముందు చేనేత వస్త్రాల విక్రయాల బాధ్యతలను, నూలు, రంగులు మొదలగువాని సరఫరా బాధ్యతను ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకోవాలని సమావేశం సూచించింది.

రాష్ట్ర చేనేత సలహా సంఘంలో చేనేత సంఘానికి ప్రాతినిధ్యం ఇవ్వనందుకు నిరసన తెలిపింది.

ప్రపంచ మనుగడకే శాంతి అవసరం

హైద్రాబాద్ సభలో కృష్ణమీనన్ ఉద్ఘాటన

హైద్రాబాద్, ఏప్రిల్ 8

శాంతి కేవలం ఒక ఆదర్శం మాత్రమే కాదని మానవజాతి మనుగడకే అది అత్యంత అవశ్యకమని కొద్దిమంది చేతులలో ఉత్పత్తిసాధనాలు ప్రోగుపడి ఉండటం దేశక్షేమానికి భంగకరం అని నేడు మాజీ రక్షణశాఖా మంత్రి శ్రీ వి కె కృష్ణమీనన్ ఇక్కడ అన్నారు

ఆసియావ్యవహారాల పరిశీలనాసంస్థ ఆధ్వర్యాన ఏర్పాటయినసభలో ఆయన ప్రసంగిస్తూ నిరాయుధీకరణ జరగనిదే ప్రపంచంలో ఏ దేశానికీ ప్రస్తుత పరిస్థితులలో భద్రతలేదని అన్నారు

ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ ఇలా అన్నారు

"ఈ శతాబ్ది చివరకు ప్రపంచ జనాభా ముఖ్యంగా ఆసియాజనాభా చాలా ఎక్కువగా అభివృద్ధి అవుతుంది. ఆసియా జనాభా సంఖ్య 250 కోట్లకు పెరుగుతుంది. పెరిగిన జనాభాకు శాంతివుంటేనే తిండీ బట్టా లభ్యమవుతుందిగాని లేకపోతే అదిఅసాధ్యం

భారతదేశం ముఖ్యంగా రెండు సమస్యలను పరిష్కరించుకోవాలి. ఒకటి కొద్దిమంది గుత్తపెట్టుబడిదారులచేతులలో ఉన్న [illegible] విచ్ఛిన్నం చేయటం, రెండు [illegible] విద్యావంతులు చేయటం.

కొద్దిమంది చేతులలో ఉత్పత్తి యంత్రాంగమంతా కేంద్రీకరించబడటమే మనం ప్రస్తుతం ఎదుర్కొంటున్న అత్యంత ప్రమాదకరమయిన విషయం. ఆ కొద్దిమందే మార్కెట్టును కంట్రోలు చేస్తున్నారు. మొత్తం ఆర్థిక వ్యవస్థను తమ ఇష్టం వచ్చినట్లు ఆడించడానికి వారికి అవకాశాలున్నాయి. మొత్తంజాతికంతటికి విద్య గరపడమే రెండవ ప్రధాన సమస్య. ఇది కష్టతరమయిన పని అయినా దానిపైనే మన జాతిబలం ఆధారపడి ఉంది."

శ్రీ కె యల్. విజ్ఞప్తి

(1 వ పేజీ తరువాయి)

లను విమర్శిస్తూ, తమ అభిప్రాయాలను వెలడించే అవకాశం ప్రతిపక్షాలకు వుండి తీరాలి. అలా జరగకపోతే ఈ ఎన్నికలు ఏకపక్ష వ్యవహారంగానూ, స్వేచ్ఛారహితంగాను వుండిపోతవి.

"కాంగ్రెసు ప్రతిపక్షపార్టీల అభ్యర్థులకు స్వేచ్ఛగా తమప్రచారం జరుపుకోవడానికి అవకాశం కల్పిస్తూ, కమ్యూనిస్టు నాయకులకు ఆ స్వేచ్ఛ నివ్వకపోవడం భావ్యం కాదు

'రాష్ట్రంలోని డిటెన్యూల విడుదలకు ముఖ్యమంత్రి సముఖంగా వున్నారనీ, ఆయన కేంద్రంనుండి స్పష్టమైన ఆదేశాలకోసం ఎదురుచూస్తున్నారని వింటున్నాం కానీ సభలోనూ, వెలుపల మంత్రులతో సంభాషించినప్పుడు నాకు అభిప్రాయం కల్గింది.

"ఈ విషయాలన్నిటినిబట్టి, రాష్ట్రంలోని పరిస్థితులదృష్ట్యాగానీ, కేంద్రం వైఖరిదృష్ట్యాగానీ, కమ్యూనిస్టు నాయకులనిర్బంధం యింకా కొనసాగించవలసినస్థితి లేదని అభిప్రాయపడుతూ, యిక ఎలాంటి విలంబనా జరగకుండా వారందర్నీ తక్షణం విడుదల చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేస్తున్నాను'

భారత మంత్రులతో అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి భేటీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

అమెరికా విదేశాంగశాఖ విధాన ప్లానింగ్ కౌన్సిల్ ఛైర్మన్ డబ్ల్యూ రోస్టోవ్ నేడు రక్షణమంత్రి శ్రీ వై బి చావన్‌ను కలుసుకొన్నారు. అంతకు ముందు ఆయన విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్ కె నెహ్రూతో సంభాషణలు జరిపారు

బిర్లా కంపెనీల కుంభకోణం

(1 వ పేజీ తరువాయి)

నష్టం కల్పిస్తుంది ఆయన ఆ దేశాల ప్రకారమే రుణాలివ్వడమూ, పెట్టుబడులు పెట్టడమూ జరిగింది గనక రుణాలనూ పెట్టుబడులనూ ఇవ్వడంలో చాలభాగం యం యల్ యస్ బిర్లా ఆదేశాల ప్రకారమే జరిగిందని చెప్పడం అసంబద్ధం కాదు సంవత్సర సంవత్సరమూ కంపెనీ లెక్కలను ఉద్దేశపూర్వకంగానే, మార్చి, 1956 వరకూ తప్పుడు సమాచారంతో వేయడం జరిగింది. అప్పటికి మాకు తెలిసిన తరవాత [illegible] నష్టం రు. 18 15 224 1953-56 సంవత్సరాల లాభనష్టాల పట్టికలో (బాలన్సుషీటు ఉదహరించిన లెక్కలు ఆ కంపెనీ నిజ స్థితులను తెలియచేయవు దొంగ లెక్కలను తయారుచేసి కంపెనీ పెద్దమొత్తాలను తీసుకుంది మాకు తెలిసివున్న తరవాత ఆ విధంగా కంపెనీ తీసుకున్న మొత్తం రు. 11,79,70,5 6-6

ఇన్కమ్‌టాక్సు చట్టం 29 వ సెక్షను తప్పించుకోవడానికి గాను రుణాలను పెట్టుబడులుగా మార్చేటందుకు దొంగ లెక్కలను తయారుచేశారు బిర్లాకు సంబంధించిన కంపెనీల వ్యాపారంపై పడే [illegible], వివిధ పేర్లతో ఖర్చులు చూపి మరో విధంగా ఉపయోగించారు. కంపెనీ బీమా నిధులను ఉద్దేశ్యపూర్వకంగానే తగ్గించింది

131 నుండి 138 ఎగ్జిబిట్లను పరిశీలిస్తే, లాభాల కమీషన్ చెల్లింపుకు ఉపయోగించినట్లు కొన్ని మొత్తాలను చూపిస్తూ బిర్లా సోదరుల వ్యాపారం వివిధ వ్యాపారసంస్థల (ఏజెన్సీ) చేసిన [illegible] చేశారు

బిర్లాకు సంబంధించిన కంపెనీలు తమకు రావాలని కోరిన మొత్తాలను పరిష్కరించడంలో కంపెనీ చాలా ఉదారంగా ప్రవర్తించింది చెల్లించవలసినవి కాని మొత్తాలను వాటికి చెల్లించింది కొన్ని సందర్భాలలో బిర్లా సోదరుల [illegible] కంపెనీకి వచ్చిన కమీషన్ను సరైన కారణం లేకుండా వివిధ పేరుల ఖాతాలకు జమకట్టారు కంపెనీ విదేశమారక నిబంధనలను ఉల్లంఘించింది ఈ కంపెనీ, ముఖ్యమైన అంశాలలో తప్పుడు లెక్కలను, ఇన్కమ్‌టాక్సు కంట్రోలర్లకు సమర్పించింది అవి తప్పుడు లెక్కలని తెలిసేతర్వాత కంపెనీ వాటిని సమర్పించింది

ఈ నివేదిక ఒక [illegible] అని శ్రీ హోమీదాజీ చెప్పారు దానినిబట్టి, సంవత్సర, సంవత్సరానికి అపహరించిన సొమ్ము [illegible] ప్రభుత్వం నియమించిన ఆడిటరు సమర్పించిన నివేదిక ఈ విధంగా వున్నప్పుడు కంపెనీపై ఇక ఏమీ చర్య తీసుకోవద్దని న్యాయ శాఖ ఎలా సలహా చెప్పిందని శ్రీ హోమీదాజీ ప్రశ్నించారు

స్వదేశానికి మాలినవోస్కీ పయనం

జకార్తా, ఏప్రియల్ 4

సోవియట్ యూనియన్ రక్షణ మంత్రి మార్షల్ మాలినవోస్కీ ఇండోనీషియాలో పదిరోజులు పర్యటించి నేడు ఉదయం ఇక్కడనుండి మాస్కోకు బయల్దేరారు. ఆయన ఇండోనీషియా రక్షణ మంత్రి జనరల్ అబ్దుల్ హారిస్ నాసూషన్ ఆహ్వానంపై వచ్చారు

బర్మాలో పంచమాంగదళం ప్రమాదం

నెవిన్ హెచ్చరిక

రంగూన్ ఏప్రిల్ 8

దేశంలో పంచమాంగదళంవారున్నారనీ, వారిపట్ల అప్రమత్తులుగా వుండాలని బర్మా విప్లవ సమితి అధ్యక్షుడు జనరల్ నెవిన్ ప్రజలను హెచ్చరించారు

పోలీసు, రిపాలనాశాఖల ఉన్నతాధికారుల సమావేశంలో నెవిన్ నిన్న ప్రసంగిస్తూ, దేశంలో కొంతమంది నేరాలకు శిక్షింపబడతామనే భయం కారణంగా [illegible] తన ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నారన్నారు

వారికిప్పుడు క్షమాదానం ప్రకటించామని ఆయన చెప్పారు. అయినా వారు విదేశీ శక్తుల సహాయంతో ప్రభుత్వంపై కత్తిగడితే ప్రభుత్వం వారిని అణచివేస్తుందని నెవిన్ హెచ్చరించారు

బర్మాలో విదేశీ శక్తులు పని చేస్తున్నట్లు తమవద్ద సాక్ష్యమున్నదనీ, ఒక [illegible] బర్మా సరిహద్దు ప్రాంతంలో తిరుగుతున్నటు వారం క్రితమే కనుగొన్నామని కనుక, విదేశీశక్తుల పట్ల ప్రజలందరూ జాగరూకతతో మెలగాలని నెవిన్ హెచ్చరించారు.

సోవియట్ అంతరిక్ష నౌక భూమినుండి 135 వేలమైళ్ళలో ఉన్నట్లు టాస్ ప్రకటన

మాస్కో, ఏప్రిల్ 8

నిన్న చంద్రుని పైకి ప్రయోగించిన నాల్గవ అంతరిక్షనౌక భూమికి 183,000 మైళ్ళ దూరాన ఉన్నట్లు సోవియట్ వార్తా సంస్థ టాస్ ప్రకటించింది. ఆ నౌకతో రేడియో సంబంధాలు యథాతథంగా ఉన్నాయనికూడా పేర్కొన్నది

సోవియట్ అంతరిక్షనౌక 3½ రోజులలో చంద్రుని సమీపానికి చేరుతుంది.

సిరియాలో పాఠశాలల మూసివేత

డమాస్కస్ ఏప్రిల్ 8

సిరియా దేశం లోని పాఠశాలలను, విశ్వ విద్యాలయాలను ఈ వేళ మూసివేశారని ఇక్కడ అధికార ప్రకటన వెలువడింది.

డమాస్కస్‌లో నాజర్ అనుకూల ప్రదర్శనంపై నిన్న కాల్పులు జరిగిన విషయం పాఠకులకు తెలిసిందే

"సైనిక శాసనాలను లెక్కచేయకుండా ప్రదర్శనలు జరిపినసందర్భంలో [illegible] అరెస్టు చేశార"ని దేశీయ వ్యవహారాల మంత్రి ప్రకటించారు.

నల్గొండ జిల్లాలో రక్షణ నిధి

లక్ష్యాన్ని మించి వసూలు

హైదరాబాద్ ఏప్రిల్ 8

నిన్న ముఖ్యమంత్రికి అందించిన 924 525 రూపాయల రక్షణ నిధితో నల్గొండజిల్లాలో 12 50లక్షలవసూలు కావాలని ముందుపెట్టుకొన్న లక్ష్యాన్ని మించి వసూలు అయ్యింది.

ఫౌమ్ సెనా హత్యకు అమెరికా బాధ్యత

అభ్యుదయపార్టీ ముఖ్యుని ప్రకటన

వియంతియాన్, ఏప్రిల్ 8

లావోస్ విదేశాంగమంత్రి క్వినిమ్ ఫౌల్‌సెనా హత్యకు అమెరికా సామ్రాజ్యవాదులే కారకులని ఆయన స్థాపించిన "అభ్యుదయ పార్టీ" నేడొక ప్రకటనలో తెలిపింది

సామ్‌నువా (వాయువ్య లావోస్) లోని నియోలావో హక్సత్ పార్టీ కేంద్రం ఈ ప్రకటనను ప్రసారంచేసింది

ఈ పార్టీ ఉపాధ్యక్షుడు సయిన చా సావోవంతిన్ తాంగ్ ఈ ప్రకటన చేశారు

"తటస్థదేశాల శిబిరంలో కల్లోలం తెచ్చిపెట్టి వాటిని బలహీనంచేసి, దేశభక్తియుత శక్తుల సంఘీభావాన్ని ధ్వంసం చేయడానికి అమెరికా సామ్రాజ్యవాదులు తయారుచేసుకొన్న కార్యక్రమంలో భాగమే ఈ హత్య అని ఆయన తనప్రకటనలో తెలిపారు

అమెరికా సామ్రాజ్యవాదులకువ్యతిరేకంగా పోరాడాలనీ పార్టీ ఆదర్శాలైన తటస్థ, శాంతి విధానాల విజయం కోసం కృషి చేయాలని ఆయన తన పార్టీ సభ్యులందరికీ విజ్ఞప్తి చేశారు.

"అప్రమత్తులై ఐక్యంగా ఉండవలసింది"గా, ఆయన లావోస్ ప్రజలందరికీ కూడా విజ్ఞప్తి చేశారు.

ఈ హత్యసందర్భంలో [illegible] తుపాకి గుళ్ళుతగిలి రెండుకాళ్ళూ విరిగిపోయిన ఫౌల్ సెనా భార్య పరిస్థితిలో మార్పు ఏమీ లేదని ఫౌల్ సెనా ఇంటిలోనివారు తెలిపారు.

దుద్దుకూరు పంచాయతీ అధ్యక్షుని పదవి రద్దు

హైదరాబాద్ ఏప్రిల్ 8

దుద్దుకూరు పంచాయతీ అధ్యక్షుడు శ్రీ కంటిపూడి వెంకట్రాజు గారి అధ్యక్ష పదవి రద్దు చేస్తూ కొవ్వూరు రివెన్యూ డివిజనల్ ఆఫీసరు నేడొక ఆర్డరు జారీచేశారు. (వి. వి)

న్యాయమూర్తుల పదవీ విరమణ పరిమితి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, త్వరలో వివిధ హైకోర్టులకు చెందిన న్యాయమూర్తులు పదవీ విరమణ చేయబోతున్నారు, వీరంతా చాలా అనుభవజ్ఞులయినవారు కావడం వల్ల ఇంకా న్యాయస్థానాలలో వీరు కొంత కాలం పని చేసేలాగా వయస్సు నిబంధనలను మార్పు చేయాలని సూచించారని న్యాయశాఖ మంత్రి శ్రీ ఎ కె సేన్ పార్లమెంటరీ కాంగ్రెసు పార్టీ కార్యవర్గానికి నివేదించినటు నేడు తెలియవచ్చింది

న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు పరిమితిని పెంచాలని శ్రీ మహావీర్ త్యాగి చేసిన ప్రతిపాదనను ఆమోదించాలని ప్రభుత్వం నిశ్చయించుకొన్నట్లు ఆయన కార్యవర్గానికి తెలిపారు

కార్యవర్గంవారు యీ సూచనను ఆమోదించారు.

బ్రిటన్ ద్రోహబుద్ధి

మాస్కోలో సోమాలిజాతీయ అసెంబ్లీ అధ్యక్షుని ఖండన

మాస్కో, ఏప్రిల్ 8

న్యాయబద్ధమయిన తమ భూభాగాన్ని కెన్యాకు దఖలు పరుస్తూ ద్రోహబుద్ధితో బ్రిటన్ చేసిన నిర్ణయానికి లొంగిపోయేదానికన్నా సోమాలి ప్రజలు మరణించడమే మేలని భావిస్తారని, సోమాలి జాతీయ అసెంబ్లీ అధ్యక్షుడు జమ అబ్దుల్లా గాలిబ్ నేడిక్కడ అన్నారు

'మా దేశ విముక్తికొరకు మేము చివరి రక్తపుబొట్టు వరకు పోరాడి మరణించడానికైనా సిద్ధంగా వున్నా'మని ఆయన ఇక్కడి సోమాలి రాయబార కార్యాలయంలో వారు ఇచ్చిన విందులో ప్రకటించారు

ఇథియోపియాలోని సోమాలీలను గురించి మాట్లాడుతూ ఆయన ఇలా అన్నారు

"పరిస్థితులు ఆఫ్రికా శాంతికిభంగం కలిగించే స్థితికి దిగజారాయి"

సోమాలి ప్రజలకుగాని, ప్రభుత్వానికి గాని విస్తరణతత్వ వాంఛ లేదు, తమ న్యాయబద్ధమైన భూభాగాన్ని, శాంతియుత సంప్రదింపుల ద్వారా సాధించుకోవడమే తమ అభిలాష అని స్పష్టపరిచారు

శ్రీ మాళవీయాపై పత్రికల ఆరోపణలు

మంత్రి చేఖండన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

కలకత్తాలోని ఒక పారిశ్రామిక సంస్థతో తమ లావాదేవీ పడినట్లు కలకత్తా పత్రికలు కొన్ని ప్రకటించిన వార్తను కేంద్ర గనుల, యింధనాల శాఖల మంత్రి శ్రీ కె డి మాళవీయా నేడు గట్టిగా నిరాకరించారు

కాంగ్రెసు పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంలో ఈ రోజు ప్రసంగిస్తూ తనమీద వచ్చిన ఆరోపణలను మంత్రి ప్రస్తావించినట్లు తెలియవచ్చింది

కలకత్తాలోని కంపెనీకి ఒక కొత్త లైసెన్సును తాను మంజూరు చేయలేదన్నారు

1957 సంవత్సరం సాధారణ ఎన్నికల సందర్భంలో కాంగ్రెసుపార్టీ అభ్యర్థులకు తోడ్పడవలసిందిగా కోరిన మాట నిజమే అనీ, [illegible] ఎన్నికల నిధికిచ్చిన 10 వేల రూపాయల విరాళానికి సక్రమంగా రసీదు ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు

ఈ కంపెనీతో సంబంధాలున్నాయన్న అన్ని ఆరోపణలను శ్రీ మాళవీయ తన ప్రకటనలో ఖచ్చితంగా నిరాకరించినట్టు పార్టీ ప్రతినిధి ఒకరు తెలియచేశారు

శ్రీ మాళవీయతో సహా కొందరు కేంద్ర మంత్రులకు ఈ కంపెనీతో సంబంధాలున్నాయని కలకత్తాలోని కొన్ని వారాపత్రికలలో వచ్చిన విషయాలను కార్యవర్గం చర్చించింది

శ్రీ మాళవీయ తనమీద వచ్చిన ఆరోపణలకు సమాధాన మిచ్చారు. ప్రధాని నెహ్రూ ఆ సమాధానాలకు తన అంగీకారాన్ని తెలిపారు

ప్రధాని నెహ్రూ ఈ సమావేశానికి అధ్యక్షతవహించారు

ఈ సమస్య రాజకీయంగా చర్చింపవలసి ఉండగా, అటర్నీ జనరల్ సలహాకు ఎందుకు పంపవలసి వచ్చిందని కొంతమందిసభ్యులుప్రధానినెహ్రూను ప్రశ్నించారు

ఈ విషయంలో అంతిమ నిర్ణయం మంత్రిమండలిదేనని ఆ పరిశ్రమకు సంబంధించిన విషయాలు [illegible] వుండటంవల్ల తాను అటార్నీ జనరల్‌ను సంప్రదించానని నెహ్రూ అన్నారు

చర్చలో పాల్గొన్న పాటిల్ మాట్లాడుతూ కాంగ్రెసు సంస్థకు విరాళాలు వసూలుచేయటం అవసరమేనని అయితే అది వ్యక్తులచేత జరగటం మంచిదికాదని అన్నారు అందువల్ల కార్యనిర్వాహకవర్గ చర్చించి ఈ విషయంలో ఒక నిర్ణయం చేయటం మంచిదని ఆయన అన్నటు తెలుస్తున్నది.

బంగారం దొంగతనంగా తీసుకొని రావడం తగ్గిపోతున్నదని ఏప్రిల్ 1 వ తేదీన బెంగుళూరులో బంగారు నిబంధనల బోర్డు కార్యదర్శి చెప్పుతున్నారు.

మందుల ధరలు పెరక్కుండా చర్యలు తీసుకొన్నామని లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

ప్రభుత్వం అనేక చర్యలను తీసుకొన్న ఫలితంగా అత్యవసరమైన మందుల ధరలు పెరగకుండా చేయగలిగామని నేడు లోక్‌సభలో ఆరోగ్యశాఖా మంత్రి డాక్టర్ సుశీల నయ్యర్ తెలియజేశారు

గత ఆరు మాసాల్లోనూ ఆరోగ్య మంత్రిత్వశాఖవారు సభలోనూ బయటా కొన్ని ప్రకటనలు చేయడం మినహా మందుల ధరలను తగ్గించడానికి ఏమి చర్యలను తీసుకొన్నారని శ్రీ హెచ్ వి కామత్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా డాక్టర్ సుశీలనయ్యర్ పై విధంగా చెప్పారు

మందుల ధరల లిస్టు దుకాణాల ముందు విధిగా తగిలించాలని రాష్ట్రాలకు ఆదేశించడంవలనా, ఇతర చర్యల వలనా ధరలను పెరగకుండా చేయగలిగామన్నారు

విమానశాఖ ప్రాధాన్యత

ప్రధాని నెహ్రూ ప్రసంగం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4

భారతదేశంలో విమాన పరిశ్రమను బాగా అభివృద్ధిచేసుకోవలసిన అవసరం చాలవున్నదని ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడిక్కడ అన్నారు

భారత విమానిక సొసైటీ నూతన భవనానికి ప్రారంభోత్సవం చేస్తూ, ఇతరులను అనుకరించాలనే మనస్తత్వం వలన పెద్దగా సాధించేది ఏమీవుండదని ప్రధాన మంత్రి అన్నారు

ప్రపంచ భవిష్యత్తులో వైమానిక శాఖకు చాల ముఖ్యమయిన పాత్ర వున్నదన్న దానిలో అనుమానమేలేదని శ్రీ నెహ్రూ అన్నారు

స్వతంత్రంగా ఆలోచించడం చేసుకోవడ ద్వారానే ప్రపంచంలో జరుగుతున్న అభివృద్ధిని అవగాహన చేసుకొని ముందుకు పోగలుగుతామని ఆయన స్పష్టపరిచారు

భారత దేశంలో విమానాలలోనూ, ఎడ్లబండ్లలోనూ ప్రయాణం చేస్తూనే వున్నారన్నది వింత విషయమేనని శ్రీ నెహ్రూ అన్నారు

"భారతదేశంలో జీవితం కొన్ని విషయాలలో 100 సంవత్సరాలు వెనకబడివున్నా, భవిష్యత్తులోకి [illegible] ఆసక్తికూడా వున్నది సమస్య [illegible] చేసుకోవడానికి కావలసినంతశక్తి భారతదేశానికి వున్నది పాత కోరలను కలుపుకొని పోవాలని మనం చూస్తున్నాం ఇందులో కూడా కొంత మేలు వున్నది కాని ఇదే కొనసాగించాలని అనుకోకూడదు

వైమానిక అభివృద్ధిని గురించి మాట్లాడుతూ తన జీవితకాలంలో మొదటినుండి ఇంతవరకు జరిగిన అభివృద్ధి తాను చూశానని శ్రీ నెహ్రూ అన్నారు

భారత వైమానిక రంగంలో పెద్ద అభివృద్ధి సాధించవలసివున్నదని ప్రధాని ప్రసంగానికి ముందు మాట్లాడుతూ, ఎయిర్ మార్షల్ ఎ యం ఇంజనీర్ అన్నారు

సైన్యాన్ని రెండింతలు చేయడానికి నిర్ణయం

రక్షణమంత్రి శ్రీ చావన్ వెల్లడి

న్యూఢిల్లీ ఏప్రిల్ 8

భారతీయ సైన్యాన్ని రెట్టింపుచేయడానికి మిగతా రెండు విభాగాలలోను అదేరకమయిన అభివృద్ధిని తీసుకురావడానికి నిర్ణయించినట్లు రక్షణమంత్రి వై బి చావన్ నేడు రక్షణశాఖ పార్లమెంటరీ స్థాయీ సంఘంలో చెప్పినట్లు తెలుస్తున్నది

రక్షణశక్తిని పటిష్టం చేయడానికి తీసుకొన్న వివిధ చర్యలను వివరించడంతోపాటు, మన సైనికావసరాలకు కావలసిన చిన్న చిన్న ఆయుధాలను దేశంలోనే తయారు చేసుకోవడానికి ఇంకా అనేక ఆయుధోత్పత్తి ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి కూడా నిశ్చయించినట్లు ఆయన చెప్పారట!

సైన్యాన్ని రెట్టింపు చేయడంతోపాటు, విమానదళాన్ని పటిష్టం చేయడానికి, ఇంకా పెంచడానికి కృషి జరుగుతున్నటు తెలియచేశారు

రక్షణ బడ్జెట్టు అనవసరమయిన అదనపు వనరులన్నీ, దేశం లోపల [illegible] ఇందువల్ల ఎటువంటి పరిస్థితులలోనైనా మన అవసరాలకు తగినట్లుగా సమాయత్తం కావడానికి ఈ అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు

కొండలలో మన సైనికావసరాలకు అనుగుణంగా [illegible] రోడ్లను బాగా అభివృద్ధి చేయడానికి కూడా చర్యలు తీసుకోబడినట్లు ఆయన కమిటీకి తెలియచేశారు.

నావికా బలాన్ని అభివృద్ధి చేయడానికి కూడా చర్యలు తీసుకున్నామనీ మొత్తంమీద సైనికావసరాలకు సరిపడినట్లుగా బడ్జెట్ కేటాయింపు జరిగిందని చావన్ చెప్పారు.

[illegible] బలాన్ని అధికం చేయడానికి, వాటిని దేశంలో తయారు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని రక్షణ మంత్రి చెప్పారు

మునిసిపల్ చట్టానికి వ్యతిరేకంగా కమిషనర్ చర్య

విజయవాడ మునిసిపల్ కౌన్సిల్‌లో ప్రతిపక్ష నాయకుల ఆక్షేపణ

విజయవాడ, ఏప్రిల్ 8

మద్రాసు మునిసిపల్ చట్టాన్ని అతిక్రమించి మునిసిపల్ కమీషనర్, ప్రభుత్వంతో ఎకాఎకి ఉత్తరప్రత్యుత్తరాలు జరిపినందుకు కౌన్సిల్ లోని ప్రతిపక్షనాయకులు డాక్టర్ జంధ్యాల దక్షిణామూర్తి, పి.వి. రాఘవయ్య గార్లు నేటి సాయంత్రం జరిగిన కౌన్సిల్ సమావేశంలో తీవ్ర ఆక్షేపణ తెలియచేశారు.

సమావేశానికి అధ్యక్షులు శ్రీ ఎస్ ఎం ఎ ఖుద్దూస్ అధ్యక్షతవహించారు

మద్రాసు మునిసిపల్ చట్టం 18 (బి) ప్రకారం కమిషనర్, మునిసిపల్ అధ్యక్షునికి తెలియకుండా ప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరపకూడదని నిబంధన ఉన్నదనీ, కానీ ఈ నిబంధనను ఉల్లంఘించి కమిషనర్ ఇంజనీరింగుశాఖలో సూపర్ వైజరుగానున్న శ్రీ వి పున్నారావును విజయవాడ మునిసిపాలిటీనుండిబదిలీచేయాలనిప్రభుత్వానికి వ్రాశారనీ, ఇది నిబంధనలను ఉల్లంఘించడమేనని శ్రీ రాఘవయ్య తమ ఆక్షేపణలో తెలియజేశారు 78 ఎ) నిబంధనప్రకారం మునిసిపల్ ఉద్యోగిని బదిలీ చేయవలసివచ్చినప్పుడు సాధ్యమైనంతవరకు ఆ జిల్లాలోనే మార్చాలని [illegible] కానీ యీ నిబంధనను కూడా [illegible], శ్రీ పున్నారావును బొబ్బిలి మార్చడమును కూడా ఆక్షేపణ తెలియచేశారు

చర్చ తరువాత శ్రీ పున్నారావును విజయవాడ మునిసిపాలిటీనుండి మార్చరాదని ప్రభుత్వాన్ని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు

మునిసిపాలిటీకి కావాల్సిన వస్తువులను కొనేప్పుడు అధ్యక్షునితో సంప్రదించకుండా కమిషనర్ తానుగా కొంటున్నాడనీ, ఇది పరిపాటి సాంప్రదాయం కాదనీ డాక్టర్ దక్షిణామూర్తి తమ ఆక్షేపణ తెలియచేశారు.

అంతకు ముందు ప్రశ్నోత్తరాల సమయంలో తమ తమ వార్డులలో మంచినీటి సరఫరా సరిగా లేదనీ, వెంటనే తగిన చర్యలు తీసుకోకపోతే రానున్న వేసవిలో ప్రజలు చాలా యిబ్బంది పడవలసి వస్తుందనీ హెచ్చరిస్తూ అనేకమంది సభ్యులు మాట్లాడారు.

గృహ నిర్మాణ పథకంక్రింద విజయవాడ మునిసిపాలిటీకి 20 లక్షల రూపాయలు అప్పుగా యివ్వాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం కూడా కౌన్సిల్ ఆమోదించింది ఈ పథకంలో తక్కువ ఆదాయం వచ్చే వారికి 48 యిండ్లు (రు లక్షలు 3 94) మునిసిపల్ కార్మికులకు 98 ఇండ్లు (రు 4 75 లక్షలు) మునిసిపల్ అధికారులకు రు 1 50 లక్షలు, మధ్యరకం ఆదాయం వచ్చేవారికి 20 ఇండ్లు (రూ 4 లక్షలు), మునిసిపల్ ఉద్యోగులకు 20 ఇండ్లు (రూ 1 60 లక్షలు), భూమి సేకరణకు అభివృద్ధికి నాలుగు లక్షల రూపాయలు ఖర్చుపెట్టి, నిర్మింపదలపెట్టారు.

మునిసిపాలిటీకి కావాల్సిన కిరసనాయిలు, 3800 బస్తాల సున్నం కొనుగోలు జమాయిషీ చేయటానికి కౌన్సిల్‌లో 4 గురు [illegible]తో ఒక కమిటీని నియమించారు.

సీతారాం పురంలో ప్రాథమిక పాఠశాల ఏర్పాటు చేయాలనికోరుతూ 350 సంతకాలతో నేతాజీ యువజన సంఘం తరఫున ఒక విజ్ఞప్తి పత్రాన్ని అధ్యక్షునికి సమర్పించారు.

(వి వి.)

అర్జెంటైనా ప్రభుత్వ బలాల విజయం

బ్యూనోస్ ఎయిర్స్, ఏప్రిల్ 8

అర్జెంటైనా తిరుగుబాటుదారులపై ప్రభుత్వ దళాలు విజయం సాధించినట్లు నేడు ఇక్కడ ప్రకటింపబడింది

ఈ సాయంకాలం ఇక్కడ జరిగిన సైనిక సంఘ సమావేశం తరువాత ఈ ప్రకటన వెలువరించబడింది. ప్రభుత్వం నేడు సాధించిన ఈ విజయాల తరువాత తిరుగుబాటుదారుల కార్యక్రమాలు పూర్తిగా ఆగిపోయాయి

భారతపాక్‌లకు బ్రిటన్ అప్పు

లండన్, ఏప్రిల్ 8

భారతదేశానికి 35 లక్షల పౌనులు పాకిస్తాన్‌కు 20 లక్షల పౌనులు బ్రిటన్ అప్పు ఇవ్వనున్నదని బ్రిటిష్ ఆర్థిక మంత్రి రిగినాల్డ్ మాడ్లింగ్ నేడిక్కడ ప్రకటించారు

భారతదేశంలో ఉక్కు పరిశ్రమను అభివృద్ధి చేయడానికి ఈ సొమ్ము ఇవ్వడానికి ఇంతకుముందే అంగీకరించడం జరిగిందని ఆయన వెల్లడించారు.

జనపనార పరిశ్రమ యంత్రాలు కొనుక్కొనేందుకు పాకిస్తాన్‌కు అప్పు ఇవ్వబడుతున్నది.

మందులకల్తీ నేరానికి రెండేళ్ల కఠినశిక్ష

బొంబాయి వర్తకునికి

లూధియానా, ఏప్రిల్ 8

దగ్గుమందును కల్తీచేసిన నేరానికి బొంబాయికి చెందిన ఒక మందుల కంపెనీ యజమాని బృందావన్‌దాస్ త్రిభువన్ దాస్‌కు ఇక్కడ మేజస్ట్రేట్ రెండేళ్ళు కఠినశిక్ష విధించారు

ఈ దగ్గు మందును ఈ విధంగా కల్తీ చేసి మన స్థానిక బ్రౌన్ [illegible] ఆస్పత్రిలో గత సంవత్సరం ఇద్దరు మరణించారని తీర్పులో పేర్కొన్నారు

బృందావన్ దాస్ త్రిభువన్ దాస్ ఈ ఆస్పత్రికి దగ్గుమందు తయారు చేయడానికి అమ్మోనియం క్లోరైడ్ పంపడానికి బదులు ఆ పేరుతో [illegible] విషంపోసి పంపాడు. ఈ విషంపోసి దగ్గుమందు తయారుచేసి యివ్వగా యిద్దరు వెంటనే చనిపోయారు

త్రిభువన్‌దాస్‌కు రెండేళ్ళ కఠినశిక్షతోపాటు 2 వేలు జరిమానా, లేనిచో మరో 6 నెలలు కఠినశిక్ష కూడా విధించారు జామీను కూడా నిరాకరించారు. ఈ ఆస్పత్రి నిర్వాహకుడైన ఆస్ట్రేలియా జాతీయుడు డా రాబర్ట్స్‌ను నిర్దోషి అని చెప్పి విడుదల చేశారు.

చైనా నిర్ణయంపట్ల భారత ప్రభుత్వం హర్షం

భారత ఖైదీల విడుదల విషయమై

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

చైనా ఆధీనంలో ఉన్న భారతీయ ఖైదీలనందరిని విడుదల చేయడానికి చైనా ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయానికి భారతీయ విదేశాంగశాఖ ప్రతినిధి హర్షం వెలిబుచ్చారు

ఆ [illegible] త్వరలో స్వదేశానికి తిరిగివచ్చే సైనికులను హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నామని ఆయన పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు

ఏప్రిల్ 10 వ తేదీన యుద్ధఖైదీలను విడుదలచేసే ప్రాంతం కమెంగ్ డివిజన్‌లోని బొమ్డిలా దగ్గరగా ఉంటుందని, మరోప్రాంతం తూర్పు ప్రాంతంలోని చైనాస్థావరమయిన రిమాకు దగ్గరగా ఉంటుందని ఆయన వివరించారు. ఈ రెండు ప్రాంతాలు అంతర్జాతీయ సరిహద్దుకు ఉత్తరంగానే ఉన్నవన్నారు

చైనాప్రభుత్వ యుద్ధఖైదీల లెఖ్ఖలకు, భారతప్రభుత్వ లెఖ్ఖలకు మధ్య తేడా 20 30 వరకు ఉంటున్నదని ఆయన చెప్పారు.

యుద్ధఖైదీలను చైనా విడుదల చేయటంవల్ల పరిస్థితులలో యేమైనా మార్పు ఉంటుందా అని అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ కొలంబో ప్రతిపాదనల విషయంలో భారత ప్రభుత్వ వైఖరిలో మార్పు రాదని అన్నారు

కొలంబో ప్రతిపాదనలను చైనా పూర్తిగా ఆమోదించినట్లయితే అధికార ప్రతినిధివర్గాల స్థాయిలో సంభాషణలు ప్రారంభం అవుతాయని, లేదా ప్రధాని నెహ్రూ సూచించినట్లు ఈ వివాదాన్ని అంతర్జాతీయ న్యాయస్థానానికి పంపడానికి భారత ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం ఉండదని అన్నారు

భారతదేశంలో నిర్బంధించిన చైనా జాతీయులను గురించి అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ మన దేశంలో ఉన్న 19000 మంది చైనా జాతీయులు [illegible] 10 మంది మాత్రమే డియోలీలో నిర్బంధించామని ఇందులో మొదట 900 మంది తరువాత మరో 600 మంది చైనాకు పంపించి వేయబడతారని అన్నారు

అభివృద్ధి
మనదేశ రక్షణకు
ఆయువుపట్టు

నాగార్జునసాగర్ పైచర్చలకు బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ పయనం

హైదరాబాద్ ఏప్రిల్ 8

మన రాష్ట్రానికి నాగార్జున సాగర్ నిర్మాణం నిమిత్తం కేంద్ర ప్రభుత్వం యిచ్చిన అప్పు తాలూకు వడ్డీ వసూలును వాయిదా వేయవలసిందిగా కోరడానికి నేడు ఆర్థిక మంత్రి బ్రహ్మానందరెడ్డి ఢిల్లీ వెళుతున్నారు

ఈ ప్రాజెక్టు క్రింద నీటిని వాడుకొనవలసేవరకయినా ఆగమని ఆయన కేంద్రాన్ని కోరతారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టునిర్మాణం నిమిత్తం ఇప్పటికి ఖర్చయిన 60 కోట్ల రూపాయలలో కేంద్రప్రభుత్వం 54 కోట్లు అప్పుగా యిచ్చింది

ఈ అప్పుపై ఇప్పటికి 7 కోట్లు వడ్డీ కాగా రెండు కోట్లు ఆంధ్ర ప్రభుత్వం ఇప్పటికి చెల్లించింది 1961 సంవత్సరానికి ఇంకా రెండుకోట్లు చెల్లించాలి ఇది ప్రతి సంవత్సరము ఇంకా పెరుగుతుంది

ఈ ప్రాజెక్టు మొదటివిడత పూర్తికావడానికి 90 కోట్లు ఖర్చవుతుందనుకుంటే వడ్డీ [illegible] అది 180 కోట్లకు పెరుగుతుంది.

ఈ సందర్భంలో బ్రహ్మానందరెడ్డి పత్రికలవారితో మాట్లాడుతూ తాను కేంద్ర ఆర్థికమంత్రి మొరార్జీ దేశాయిని కలుసుకుంటానని చెప్పారు.

భారీ తరహా ప్రాజెక్టుల నిర్మాణంకొరకు [illegible] వడ్డీ వసూలు చేయటం లేదని బ్రహ్మానందరెడ్డి అన్నారు. నాగార్జున సాగర్ మొదటివిడత పనులు పూర్తికావడానికి గాని [illegible] బడి వడ్డీ వసూలు చేయటం బాగుండదని అన్నారు. అందువల్ల [illegible] ప్రమాదం ఉన్నదని చెప్పారు.

నాగార్జున సాగర్ నిర్మాణానికి కేంద్రప్రభుత్వం యిచ్చిన ఋణంలో 28 కోట్లు అంతర్జాతీయ సహాయనిధి నుండి కేంద్ర ప్రభుత్వం తీసుకొన్నదని అందులో 3/4 వంతు కేంద్రప్రభుత్వం [illegible] ప్రభుత్వం వద్ద 4½ శాతం వడ్డీ చేయుటం న్యాయం కాదని అన్నారు. అందువల్ల కేంద్ర ప్రభుత్వం వడ్డీ వసూలును వాయిదా వేయటంతోపాటు [illegible] కూడా తగ్గించమని కోరతానని ఆయన చెప్పారు.

పోచంపాడు ప్రాజెక్టు స్వరూపం మార్పు

నదీజలాల సమస్యపై కేంద్రప్రభుత్వ నిర్ణయం దృష్ట్యా

హైదరాబాద్, ఏప్రిల్ 4

నదీజలాల వివాదంపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయంలోని సూచన ననుసరించి ఆంధ్ర ప్రభుత్వం పోచంపాడు ప్రాజెక్టు స్వరూపాన్ని మార్చడానికి ఇప్పుడే ఆలోచనను ప్రారంభించింది.

ఇంతకుముందు అనుకున్నట్లు నీటి మళ్ళింపుపథకంగా గాక రిజర్వాయరుగా నిర్మించాలనే నిర్ణయానికి ప్రదేశ్ ప్రభుత్వం వచ్చింది.

ప్రభుత్వ ప్రతినిధి ఒకరు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ, సవరించబడిన ప్రాజెక్టు అంచనాలను బట్టి 66 శతకోటి ఘనపుటడుగు నీరు వినియోగానికి పథకాన్ని ఒక నెల రోజుల్లోనే తయారు చేసి, కేంద్ర జలవిద్యుత్ కమిషన్‌కు పంపించగలమని తెలియజేశారు.

కృష్ణానదిపై నిర్మించదలచిన శ్రీశైలం జలవిద్యుత్ ప్రాజెక్టును పునః పరిశీలించవలసిందిగా ప్రదేశ్ ప్రభుత్వాన్ని కేంద్రం కోరినట్లు కూడా ఆయన చెప్పారు. అయితే ఆ ప్రాజెక్టు నివేదిక కేంద్రం వద్దనే వున్నదనీ, దానిని నాగార్జునసాగర్ మొదటిదశకు సరిపోయేట్లు మూడు లక్షల 80 వేల కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి పథకం తయారు చేయతగునని ఆ ప్రతినిధి చెప్పారు.

పార్లమెంటు సభ్యుడు కేంద్ర జలవిద్యుత్ కమిషన్ మాజీ సభ్యుడైన డాక్టర్ కె. ఎల్. రావు గుల్హాటీ కమిషన్ నివేదికను దానిపై కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఇక్కడ జరిగిన కొన్ని సమావేశాలలో మాట్లాడుతూ వివరించారు. ఒకసభకు ప్రతి పక్షాల నాయకులతో సహా శాసనసభ్యులు, ఇంజనీర్లు హాజరయ్యారు. కొన్ని సమావేశాలకు ఇరిగేషన్ విద్యుత్ శాఖామంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, వ్యవసాయమంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డిగారుకూడా హాజరయ్యారు.

1951 ఒడంబడిక ప్రకారం ఆ ప్రకారం నీరు కావలసినంత ఎలా వచ్చేదో డాక్టర్ కె. యల్. రావు వివరించారు. అలాగే మహారాష్ట్ర మైసూరుల కోర్కెలు ఎలా తప్పో కూడా రుజువు చేశారు. అయితే, కేంద్రప్రభుత్వం చేసిన నిర్ణయం సూత్రప్రాయంగా సరిగానే వున్నదన్నారు. చాలా కాలంగా అమలు జరగకుండా వున్న మన ముఖ్యమైన ప్రాజెక్టులు అమలు జరిగేందుకు కేంద్ర తీర్పును వొప్పుకోవలసి వచ్చినదన్నారు.

గోదావరినిగురించి పెద్ద కష్టమేమీ లేదని, వున్న సమస్యంతా కృష్ణానదీ జలాలనుగురించేనన్నారు.

ఏజెంట్లు కావలెను

మా వెన్నీ గడియారములకు ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. గడియారం 18 రు 20/ లు కమీషను ఇవ్వబడును. ఉచిత కేటలాగు కొరకు మరియు ఏజెన్సీషరతులకొరకు వ్రాయుడి.

VENICE WATCH SERVICE,
P B No 3623 Girgauh Bombay 4

ప్రకటన

గుంటూరుజిల్లా, గుంటూరుతాలూకా నూతక్కి గ్రామవాస్తవ్యులైన మా తండ్రిగారు శ్రీ యెలిశెట్టి భూమయ్యగారు 25 8 62 వ తేదీన మనస్సు స్థిమితము లేనందున యిల్లువిడిచి వెళ్ళిపోయినారు. రక్తపుపోటువల్ల బాధపడుచుంటారు. ఎవ్వరికైన ఆయన తెలిసిన యెడల యీ దిగువ అడ్రసుకు తెలియపరచిన, తగిన బహుమతి యివ్వగలవారము.

వివరములు: వయస్సు సుమారు 60 సంవత్సరములు, ఎత్తు 5 అ 4 అం. లావుగా, పొడుగా, ఎర్రనిఛాయ, జుట్టు ముడి కలిగివుంటారు.

ఇట్లు,
ఎలిశెట్టి శ్రీరామమూర్తి
Book Lovers (P) Ltd
Arundalpet Guntur
Phone No 950



క్యూబాపై దొంగ చాటు దాడి

కెన్నెడీ వ్యతిరేకత

వాషింగ్టన్, ఏప్రిల్ 3

క్యూబా, సోవియట్ రష్యాల నౌకలపై దొంగచాటుగా దెబ్బకొట్టి దాడులుచేసే క్యూబా వ్యతిరేక శక్తుల దాడుల ద్వారా క్యూబాను 'విముక్తి' చేయలేమని తాను భావిస్తున్నానని, అందుచేత అట్టి దాడులను నిరుత్సాహపరచడానికి ప్రయత్నిస్తున్నామని అమెరికా అధ్యక్షుడు కెన్నెడీ నేడిక్కడ వెల్లడించారు.

నేడిక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ గత శీతాకాలం క్యూబాపై క్షోభసమయంలో క్యూబాలోవున్న దాదాపు 22 వేల మంది సైనికులలో 9 వేల మందిని సోవియట్ రష్యా ఉపసంహరించుకొన్నదని, అయితే రష్యా తన సైనికులను ఇంకా ఉపసంహరించుకోవలసి వున్నదని, పరిస్థితిని తాము అతి జాగ్రత్తగా పరీక్షిస్తున్నామని ఆయన చెప్పారు.

దక్షిణ కొరియాలో, ప్రస్తుతం జరుగుతున్న సమాలోచనల ఫలితంగా స్థిరమైన ప్రజాతంత్ర పరిపాలన ఏర్పడగలదని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు.

దక్షిణకొరియా రాజధాని సియోల్లో సైనిక నియంతృత్వ పరిపాలకవర్గానికి పౌర ప్రతినిధులకు మధ్య జరుగుతున్న ఈ సమాలోచనలు ఇంకా పూర్తి కాలేదని, దక్షిణకొరియా ప్రభుత్వమే ఈ విషయంలో అంతిమ నిర్ణయం చేసుకోవలసి వున్నదని ప్రెసిడెంట్ కెన్నెడీ చెప్పారు.

జాతి జాగరూకత అవసరమని హోం మంత్రి ఉద్బోధ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

"నిరంతర జాగరూకతే, స్వేచ్ఛకు శ్రీరామరక్ష" అంటూ కేంద్ర హోం మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి యీరోజు ఆల్ యిండియా రేడియో ద్వారా దేశ ప్రజలను హెచ్చరించారు. ఆయన ఇలా అన్నారు:

"మన దేశం యింకా కష్టాలను గడిచి గట్టెక్కిందని భావించడానికి ఆస్కారం లేదు. భవిష్యత్తు ఎలా వుంటుందో మనం స్పష్టంగా చూడలేకుండా వున్నాం.

"మనదేశం పెద్దదాడి నెదుర్కొన్న దశలో వ్యక్తమైన ఉత్తేజం నానాటికి తగ్గిపోతున్నట్లు కన్పిస్తున్నది. సరిగా సంక్షోభ విషమకాలాన పడ్డప్పుడు పడ్డప్పుడు మాత్రమే మేల్కొని ఆదుర్దాపడటం సరైన పద్ధతి కాదు. మనం అనుక్షణం చాల జాగరూకతతో వుండాలి.

"చైనా వారు ఒక్కరే మనలను రెచ్చగొడతారనుకో నవసరంలేదు. వారలాంటిదేమైనా చేయవచ్చు చేయకనూ పోవచ్చు. అందుకని మనం ప్రమత్తులంగా వుండటం ఎంత న్యాయం కాదుగదా?

"ఇలాంటి స్థితిలో కొన్ని నిర్బంధాలను ప్రవేశపెట్టవలసి వచ్చింది. అయినా, అందుకు ప్రజల విస్తృత సహకారం సద్భావం ప్రభుత్వానికి లభించింది, అందువల్ల ప్రభుత్వం తన బాధ్యతల్ని సులువుగా నెరవేర్చ గలిగింది.

"అత్యవసర స్థితిలోనూ మన పౌర స్వేచ్ఛకు భంగంకలగలేదు. స్వేచ్ఛగా నిర్వహింపబడుతున్న మన పత్రికలూ, జాగరూకతతో వ్యవహరించే మనపార్లమెంటు ఇందుకు తోడ్పడ్డాయి. సాధారణంగా మన పత్రికలపై సెన్సారు విధించలేదు. అసాధారణ పరిస్థితుల్లో తప్పనిసరిగా వాయిదా వేసిన పార్లమెంటు, శాసనసభల ఎన్నికలు త్వరలో జరుపుకోనున్నాం" అని శ్రీ శాస్త్రి అన్నారు.

భారత-సోవియట్ దేశాలమధ్య వ్యాపారాభివృద్ధి

రష్యా రాయబారి బెనిడిక్టోవ్ వివరణ

దుర్గాపూర్ ఏప్రిల్ 3

భారత సోవియట్ దేశాలమధ్య అనతికాలంలో జరిగే ఒప్పందంతో ఉభయదేశాలమధ్య జరిగే వ్యాపారం ఇదివరకటికంటె చాల ఎక్కువ అవుతుందని రష్యా రాయబారి బెనిడిక్టోవ్ గతరాత్రి పత్రికలవారితో మాటాడుతూ అన్నారు.

ఈ విషయమై ప్రాథమిక భాషణలు జరుగుతున్నాయని ఈ ఒప్పంద సంతకాలు చేయడానికి కేంద్ర వాణిజ్యమంత్రి మనూభాయి షా ఈ నెలలో రష్యా వెళతారని ఆయన చెప్పారు.

ఈ ఒప్పంద ప్రకారం భారతదేశం నుండి జనపనార, అనపనార వస్తువులు, నూలు, ఉన్ని వస్తువులు, పాదరక్షలు, తేయాకు సోవియట్ దిగుమతి చేసుకుంటుంది.

గత సంవత్సర ఉభయ దేశాలమధ్య వ్యాపారం రు 65 కోట్లుకాగా 1968 నాటికి రు 200 కోట్లకు పెరుగుతుందన్నారు. ఈ సంవత్సరం ఉభయ దేశాలమధ్య రు 100 కోట్ల వ్యాపారం జరిగిందని అన్నారు. భారత పారిశ్రామిక వస్తువులను ఎక్కువగా దిగుమతి చేసుకోవడంలో సోవియట్ అనతి కాలంలో ప్రథమస్థానం ఆక్రమించుకుంటుందని కూడా అన్నారు.

మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో 32 భారతీయ పథకాలకు సోవియట్ సహాయం లభించినది. ఈ పథకాలన్నీ అనుకున్న కాలంకంటే ముందుగానే పూర్తవుతాయని అన్నారు.

ప్రదేశ్ వైద్య మహాసభ

ఏప్రిల్ 20 నుండి హైదరాబాద్‌లో

హైదరాబాద్ ఏప్రిల్ 3

ఆంధ్రప్రదేశ్ 5వ వైద్య మహాసభ ఏప్రిల్ 20, 21, 22 తేదీలలో హైదరాబాద్‌లో జరుగుతుంది. ఈ మహాసభను రాష్ట్ర గవర్నర్ శ్రీ యస్. యమ్. శ్రీనగేష్ ప్రారంభిస్తారు. ఈ సభలో ఏర్పాటయ్యే మందుల ప్రదర్శనను ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ ప్రారంభిస్తారు.

బర్మాలో గుర్రపు పందెం ఆటను విప్లవ ప్రభుత్వం నిషేధించినప్పటికి ఇప్పుడు పందెంలు పూర్తిగా నిలిపివేయబడినవి.

"చంద్రలోక యాత్రకు మార్గం సుగమం అయింది"

గగారిన్ వ్యాఖ్య

మాస్కో, ఏప్రిల్ 3

నిన్న సోవియట్ యూనియన్ ప్రయోగించిన నాల్గవ అంతరిక్షనౌక మానవుని చంద్రలోకయాత్రకు మార్గం సుగమం చేసిందని, ప్రథమ సోవియట్ అంతరిక్ష యాత్రికుడు యూరీ గగారిన్ అన్నారని టాస్ ప్రకటించింది.

నాల్గవ అంతరిక్షనౌక ప్రయోగంపై గగారిన్ వ్యాఖ్యానిస్తూ 'ఇక మానవుడు ఎక్కువకాలం వేచివుండనక్కర లేదు' అన్నారు.

మనుష్యునితో చంద్రునివైపు ఇటువంటి నౌకలను పంపడానికి ముందు జంతువులతో ఇంకా కొన్ని నౌకలను, పంపించవలసివుంటుందని తాను భావిస్తున్నానని ఆయన అన్నారు.

నాల్గవఅంతరిక్షనౌక ప్రయోగవార్త విన్న మిగతా అంతరిక్షయాత్రికులు "అనతి కాలంలోనే తిరిగి అవకాశం" అని అన్నారు.

భారతదేశానికి బి. కె. నెహ్రూ ప్రయాణం

న్యూయార్క్ ఏప్రిల్ 3

వాషింగ్టన్‌లోని భారత రాయబారి శ్రీ బి. కె. నెహ్రూ నేటి రాత్రి లండన్ మీదుగా భారతదేశానికి ప్రయాణమయ్యారు. వ్యక్తిగత పని మీద ఆయన మూడువారాలు భారతదేశంలో గడుపుతారు.

వెలువడింది!

కేంద్రప్రభుత్వ పన్నులు

రచన: వై. వి. కృష్ణారావు
వెల 10 న. పై.
పోస్టేజి 8 న. పై. అదనం
విశాలాంధ్ర ప్రచురణాలయం
మాచవరం(P O) విజయవాడ 4

2వ వారం
అలనాటి వైభవము కనులకు కట్టినట్లుగా
ఆనాటి ఆనంద పారవశ్య మీనాటికీ శాశ్వతమైనట్లు
ప్రజలందరూ, భక్తిపరులందరూ చూచి
శిరసావహించిన చిత్రము!
లలితా శివజ్యోతి ఫిలిమ్స్ వారి
శివకన్య
సంపూర్ణ కలర్ చిత్రం
నిర్మాత. ఎ. శంకర రెడ్డి M.A., B.L.
దర్శకత్వం. సి. పుల్లయ్య & సి. యస్. రావు
సర్వహక్కులు.. చిత్రియా టాకీ డిస్ట్రిబ్యూటర్సు మద్రాసు.. విజయవాడ.. గుంటకల్ సికింద్రాబాద్

సంపాదకవర్గం: కాట్రగడ్డ రాజగోపాలరావు (అధ్యక్షులు), ఏటుకూరు బలరామమూర్తి, తుమ్మల వెంకట్రామయ్య. విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ప్రింటర్సు, విజయవాడ 4.